


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 158 వెల : 4 శుక్రవారం 23 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## పాకిస్థాన్‌ను మోకాళ్లపై
# కూర్చోబెట్టాం

☛ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాం ☛సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్‌తో జవాబిచ్చాం ☛ఉగ్రవాదులను ఉసిగొల్పితే ఇక అంతే సంగతలు ☛మరోమారు పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ ☛రాజస్థాన్ బికనీర్ వేదికగా పలు స్టేషన్లకు వర్చువల్‌గా ప్రారంభం

**జయపుర, మే 22:** మన మహిళల సిందూరాన్ని తుడిచిన వాళ్లను మట్టిలో కలిపేశామని ప్రధాని మోడీ అన్నారు. మన భద్రతా బలగాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడికి 22 నిమిషాల్లో బదులిచ్చాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ను ఉద్దేశించి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్రవా దుల ఏరివేతకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చా మని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో దేశ ప్రజలంతా గర్విస్తున్నారని అన్నారు. రాజస్థాన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా బికనీర్‌లో ఏర్పాటు చేసిన సభలో పహల్గామ్ గురించి మాట్లాడుతూ.. ఉద్వేగపూరితంగా ప్రపంగం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. కేంద్రం త్రివిధ దళాలకు పూర్తి స్వచ్ఛ ఇచ్చిందని గుర్తుచేశారు. మన దళాలు చక్ర వ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయని తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడికి జవాబుగా 22 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు చెప్పారు. భారత్‌లో రక్తపుటేర్లు పారించిన వాళ్లను ముక్కలు.. ముక్కలు చేసినట్లు మోడీ పేర్కొన్నారు. మే 7న చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా

వివరాలు 2లో

## నేను ఎలాంటి తప్పు చేయలేదు:
# సిఎం రేవంత్‌రెడ్డి



**/హైదరాబాద్,మే22:** ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ తనపై పోలీసులు చేసిన ఆరోపణలు అవాస్తవాలని, తానేం తప్పు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టుకు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘించారని గతంలో నమోదైన కేసులో గురువారం రేవంత్ రెడ్డి నాంపల్లి మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల కోడ్ బ్రేక్ చేశారని మెదక్, బేగంబజార్, నల్గొండ, మెదక్ పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా గురువారం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి తాను ఎలాంటి తప్పు చేయలేదని పోలీసులు చెబుతున్నవి అవాస్తవాలని ఆయన చెప్పారు.పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ తప్పుడు కేసులు పనమోదు చేసినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. రేవంత్ రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న కోర్టు జూన్ 12న తీర్పు ప్రకటిస్తామని పేర్కొంది. కాగా, ముఖ్యమంత్రి హెూదాలో కోర్టుకు హాజరు కావడం రేవంత్ రెడ్డికి ఇది రెండోసారి.మూడు కేసుల్లో వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో కోర్టు ఆదేశించడంతో ఫిబ్రవరి 20వ తేదీన సిఎం హెూదాలో మొదటిసారి కోర్టుకు సిఎం హాజరయ్యారు.

---

## ప్రభుత్వ పథకాలకు
# చేయూతనివ్వండి

☛రాజీవ్ యువ వికాసానికి రుణాలు అందించాలి
☛యువతను స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించాలి
☛బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**/హైదరాబాద్,మే22:** రాజీవ్ యువ వికాసం పథకం కింద జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధిం చేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని, పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన

వివరాలు 2లో



వివరాలు 2లో

## కృష్ణా నుంచి ఏపి, తెలంగాణ
# అవసరాలకు నీరు

- ఆదేశాలు ఇచ్చిన కృష్ణాయాజమాన్య బోర్డు

## పాలకుర్తి ఎంఎల్ఏ యశస్విని రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ



వివరాలు 2లో

## బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు
# కనబడుతోంది

☛కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి ఇందుకు నిదర్శనం
☛అమృత్ భారత్ పథకం కింద స్టేషన్ ఆధునీకరణ
☛ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్



**/కరీంగనర్,మే22:** గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దులుపుకున్నారని, కానీ అలా కాకుండా తాము అభివృద్ధికి కట్టుబడి పనిచేశామని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్న తరవాత కూడా ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధమైందని చెప్పారు.

వివరాలు 2లో

---



## కాళేశ్వరంను బాంబులు పెట్టి
# పేల్చారేమో..?

● కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టారేమో ● కెసిఆర్ పేరు లేకుండా చేసేందుకే కుట్రలు ● వరంగల్ సభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామాలు ● అందాల పోటీలతో దుబారా ఖార్చులు ● సిఎం రేవంత్, భట్టి మధ్యనా ఈ అందాల పోటీలు ● పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,మే22:** కాళే శ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని, ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోమారు మండిపడ్డారు.ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలమూరు లాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలు పెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత

వివరాలు 2లో




## తెలంగాణలో వేగంగా
# అభివృద్ధి పనులు

☛ప్రభుత్వం సహకరిస్తే.. మరింత త్వరగా పూర్తి ☛కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి ☛బేగంపేట అంతర్జాతీయ విమానాశ్రయంగా ఉందన్న కోమటిరెడ్డి

**/హైదరాబాద్,మే22:** తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# కృష్ణా నుంచి ఎపి, తెలంగాణ అవసరాలకు నీరు

### - ఆదేశాలు ఇచ్చిన కృష్ణాయాజమాన్య బోర్డు

/హైదరాబాద్,మే22: వేసవి నీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి ఏపీకి 4 టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీలు విడుదల చేయనున్నారు. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలంలో 800 అడుగులు, సాగర్‌లో 505 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవచ్చని పేర్కొంది. ఏపీ అవసరాల కోసం సాగర్ కుడి కాల్వ నుంచి రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. శ్రీశైలంలో జులై నెలాఖరు వరకు 800 అడుగుల కనీస మట్టం కొనసాగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# పాలకుర్తి ఎంఎల్ఎ యశస్విని రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ



హైదరాబాద్,మే22:పాలకుర్తి కాంగ్రెస్ ఎంఎల్ఎ యశస్విని రెడ్డి, అత్త ఝాన్సీ రెడ్డికి హైకోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఝాన్సీ రెడ్డితో పాటు ఆమె భర్త రాజేందర్ రెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. ఝాన్సీ రెడ్డి 2017లో తొర్రూరు మండలం గుర్తూరు గ్రామం లో 75 ఎకరాల భూమిని కొన్నారు. ఫెమా నిబంధనలను ఉల్లంఘించి భూమి కొనుగోలు చేసిందని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి పాస్ బుక్ మంజూరు చేశారని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సిసిఎల్ఎ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్లకు సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. భూమి విషయంలో విచారణ పూర్తి చేసి నివేదికను అందించాలని ఇడి జాయింట్ డైరెక్టర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఝాన్సీ రెడ్డి అత్త. ప్రస్తుతం ఆమె పాలకుర్తి కాంగ్రెస్ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి పోటీ చేయాలని ఝాన్సీ రెడ్డి భావించారు. అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడించేందుకు కాంగ్రెస్ పక్కా ఝాన్సీ రెడ్డిని రంగంలోకి దించేందుకు ఫ్లాన్ చేసింది. అయితే చివరి నిమి షంలో ఝాన్సీ భారత పౌరసత్వంపై వివాదం చెలరేగింది. ఆమె ఎన్ఆర్ఐ పౌరసత్వం కారణంగా సమస్యలు వస్తాయని భావించి కోడలు యశస్వినీ రెడ్డిని బరిలోకి దింపారు. ఎర్రబెల్లిపై ఆమె విజయం సాధించారు. ఇక చాలా ఏళ్ల క్రితమే అమెరికా వెళ్లిన ఝాన్సీ రెడ్డి అక్కడ ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఫౌండర్, ఫౌండర్ ప్రెసిడెంట్, అడ్వయిజరీ చైర్‌గా వ్యవహ రించారు. ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో పాటు పలు బిజినెస్‌లు చేశారు. అనంతరం తెలంగాణ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నికలకు చాలా కాలం క్రితమే స్వస్థలం పాలకుర్తికి వచ్చిన ఆమె.. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

# కాళేశ్వరం కమిషన్ వ్యవహారం

### - మరోమారు కెసిఆర్‌తో హరీష్ మంతనాలు

గజ్వేల్,మే22:కాళేశ్వరం కమిషన్ నోటీసులపై మామ-అల్లుడు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. కెసిఆర్‌తో ఫామ్‌హౌజ్‌లో భేటీ అయిన హరీష్ రావు సుదీర్ఘ చర్చలు జరిపారు. నోటీసులకు ఎలా స్పందించాలన్న అంశంపై ఇరువురు మంతనాలు జరిపారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, కమిషన్ ముందు కేసీఆర్, హరీష్‌రావులు విచారణకు హాజరవుతారా? లేదా ఆరోగ్యం సరిగా లేదు.. రాలేమని తప్పించుకుంటారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కమిషన్ ముందు హాజరు కావాలని, నిజాయితీ నిరూపించుకోవాలని మంత్రులు , కాంగ్రెస్ నేతలు డిమాండ చేస్తున్నారు. జూన్ 5న కెసిఆర్ హాజరు కావాల్సి ఉంది. కాళేశ్వరం నిర్మాణం వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 5వ తేది లోపు కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫాం హౌస్‌లో హరీష్‌రావు భేటీ అయ్యారని అంటున్నారు.



# పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టాం

(మొదటి పేజీ తరువాయి)

జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా మరియు హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద గ్రూపులతో అనుబంధంగా ఉన్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారతదేశం ఐక్యంగా ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి 140 కోట్ల మంది భారతీయులను కదిలించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల గుండెపై దాడి చేశామన్నారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ నివ్వడంతోనే ఇదంతా జరిగిందని మోడీ చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. అమాయకులను లక్ష్యంగా చేసుకున్నారని.. మతం ఆధారంగా వేరు చేసి.. మహిళల నుదిటిపై ఉన్న సిందూరాన్ని తుడిచేశారని.. దానికి ప్రతీకారంగానే మన దళాలు వాళ్లను మట్టిలో పాతిపెట్టేశారన్నారు. 140 కోట్ల మంది భారతీయుల హృదయాలను గాయపరిచారు.. అందుకే వాళ్లను ముక్కలు.. ముక్కలు చేశామని వెల్లడించారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల శిబిరాలు నాశనం అయినట్లు చెప్పారు. త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. ఇక అణు బాంబుల భయానికి భారతదేశం వెనుకాడదని మరోసారి మోడీ స్పష్టం చేశారు.'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు' అని గట్టి హెచ్చరికలు చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం. భారత రైలు నెట్‌వర్క్ ఆధునీకరిస్తున్నాం. వేగం, పురోగతికి వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రతీకలు అంటూ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునర్నిర్మించిన దేశ్‌నోక్ స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే బికనేర్-ముంబయి ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే దేశ్‌నోక్‌లోని కర్ణిమాత ఆలయంలో పూజలు చేశారు. ఇక అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా మోడీ ప్రారంభించారు. కొత్త స్టేషన్లను జాతికి అంకితమిచ్చారు. ఇందులో తెలంగాణలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఏపీలోని సూళ్లూరుపేట అమృత్ భారత్ స్టేషన్‌ను కూడా ప్రారంభించారు.యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పాల్గొన్నారు. అంతకుముందు బికనీర్‌లోని కర్ణిమాత ఆలయాన్ని ఆయన సందర్శించారు. అమ్మవారికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పూజారులు.. ప్రధాని మోదీకి అందజేశారు. అనంతరం బికనీర్ ఎయిర్ బేస్‌ను మోదీ సందర్శించారు. మరోవైపు బికనీర్ సమీపంలో పాలనా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారిగా ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకు ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం గమనార్హం.

# ప్రభుత్వ పథకాలకు చేయూతనివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొ న్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుం దని తెలిపారు. అదివి బిడ్డల జీవన ప్రమాణా లను మెరుగుపరచేందుకు ఇన్‌దిరా సౌర గిరి జల వికాస పథకం రూపకల్పన చేసి, రూ.12,600 కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 70 వేల ఎకరాలలో సౌర విద్యుత్తును సాగులో ఉపయోగి ంచాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివి ధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు.

# బిజెపి చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనబడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడ లేదని, ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఎసీ/నాన్ఎసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ఎ÷-లాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హసన్‌పర్తి-కరీంనగర్ నూతన రైల్వే మార్గానికి సంబంధించిన అన్ని చర్యలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.

# తెలంగాణలో వేగంగా అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.'తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రూ.80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్రణాళికలు చేస్తున్నాం. దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తాం. ఎంఎంటీఎస్ రెండో ఫేజ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. యాదగిరిగుట్టకు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తాం' అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేస్తే, మాజీ సిఎం కెసిఆర్ కనీసం రాలేదని విమర్శించారు. విప్లవాత్మకమైన అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను ప్రారంభించుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రోచ్ రోడ్ కు భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంత వేగంగా సహకరిస్తే, అంతకంటే వేగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అమృత్ భారత్' పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్ ? యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎం తో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు.

# కాళేశ్వరంను బాంబులు పెట్టి పేల్చారేమో..?

(మొదటి పేజీ తరువాయి)

కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదంటూ ఎద్దేవా చేశారు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని కేటీఆర్ అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'రాష్ట్రంలో కమిషన్ల పాలన కొనసాగుతున్నది. కమిషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమిషన్ లేనిదే ఫైళ్లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమిషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కాళేశ్వరం కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. రెండు లక్షల రుణమాఫీ ఎంతమందికి చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. ప్లలెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ది జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదామని కేటీఆర్ అన్నారు.

# పుష్కరాలకు వెళుతుండగా ప్రమాదం

### ● కారు ఆటో ఢీకొని ఇద్దరు మృతి




కాళేశ్వరం,22: జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వెళ్తుండగా కాటారం టోల్‌గేట్ వద్ద జాతీయ రహదారిపై కారు, ఆటో ఢీకొన్నాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఆరుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం

# ఈ-డ్రైవ్ పథకం కింద 11వేల బస్సుల పంపిణీ



/న్యూఢిల్లీ,మే22: ప్రధాన మంత్రి ఈ-డ్రైవ్ పథకంకింద ఆయా రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సులు కేటాయింపు జరుగనుంది. వివిధ రాష్ట్రాలకు 11వేల బస్సులను కేంద్రం అందచేయనుంది. ఈ మేరకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కేంద్రమంత్రి కుమారస్వామి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. రాష్ట్రాలకు పీఎం ఈ-డ్రైవ్ కింద 11వేల ఈ- బస్సులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. సుమారు 11వేల ఈ-బస్సులను 5 నగరాలకు కేటాయిస్తామన్నారు. వీటిలో బెంగళూరుకు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు

# మిర్యాలగూడలో ఉమెన్స్ ఫర్ ట్రీ కార్యక్రమం పై అవగాహన

## పట్టణ మున్సిపల్ కమిషనర్ యండి.యూసఫ్ అవగాహన కార్యక్రమం




**మిర్యాలగూడ 22 మే ( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన అమృత్ 2.0 అనే కార్యక్రమంలో భాగంగా గురువారం చైతన్య నగర్ లోనున్న చెరువు దగ్గర ఉమెన్స్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం ద్వారా అనేక మొక్కలను నాటడం జరిగినది.ఇందులో భాగంగా మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ కమిషనర్ యండి.యూసఫ్ మాట్లాడుతూ చెరువు కింద ఉన్న సంఘ సభ్యులచే మొక్కలు నాటడం మరియు వాటి సంరక్షణ ఆవశ్యత విధానం గురించి వారికి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యండి.యూసుఫ్ ,డిఈ వెంకన్న ఎస్ఐ. వెంకటరమణ,మెప్మా డీఎంసీ. శివాజీ ,టిఎంసి బక్కయ్య,సిఓ లు,ఆర్పీలు మరియు ఇతర సంఘంసభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.

## కుందూరు శ్రీనివాస్ రెడ్డి, లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు

**22మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరి న్యూస్** గడిచిన 12సంవత్సరాలుగా రామగుండం ఏరియా లారీ యజమానుల సంక్షేమ సంఘంలోని లారీలకు బసంత్ నగర్లోని టోల్ గేట్ నిర్వాహకులు అసంబద్ధంగా రూ.759/- రూపాయలు వసూలు చేస్తున్న విషయాన్ని సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లగా, వారి సూచన మేరకు గడిచిన అయిదు రోజుల క్రితం టోల్ గేట్ వద్ద లారీ యజమానులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించగా %ఎఖ=% యాజమాన్యం దిగి వచ్చి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారితో చర్చలు జరుపగా, బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద రిటర్న్ లారీలకు రూ.152/- మాత్రమే వసూలు చేయాలని ఒప్పందం జరిగిన నేపథ్యంలో,లారీ యజమానుల సంక్షేమానికి కృషి చేసినందుకు లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు



కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేసి, వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బొంతల రాజేష్, మహంకాళి స్వామి మాట్లాడుతూ,రామగుండం ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ గెలిచిన మొదలు నేటి వరకు లారీ యజమానుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అందులో భాగంగా-2 పరిధిలోని ఫెజ్-2 నుండి లైన్ లారీలకు బొగ్గు లోడింగు ఇప్పించడంతో పాటు,పెద్దపల్లి జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల్లోని వడ్లను కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుల వరకు రవాణా చేసే టెండరును రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘంనకు ఇప్పించేలా కృషి చేయడంతో పాటు నేడు బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద రిటర్న్ లారీలకు దాదాపుగా 600రూపాయలు ఆదా అయ్యేలా కృషి చేసిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ కే సాధ్యమయిందని,వారికి కృతజ్ఞతగా పాలాభిషేకం చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంటే మా సంఘం ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్, ఎండీ. ముస్తఫా, తిరుపతి,కళ్యాణి సింహాచలం, ధూళికట్ట సతీష్, వంశీ, లారీ యజమానులు పాండు రంగా రావు, అమ్ము, ప్రభాకర్ రెడ్డి, రెడ్డి, శివరాత్రి శ్రీనివాస్, లతో పాటు అధిక సంఖ్యలో సంఘం సభ్యులు, యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు గారు



**గ్రేటర్ వరంగల్** మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారాం ప్రాంతానికి చెందిన సంగాల ప్రణీత్ కుమార్ -నిషిత ల వివాహ మహోత్సవం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...ఎమ్మెల్యే గారి వెంట వరంగల్ జిల్లా అర్బన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్ గారు, రాష్ట్ర యూత్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు తూర్పాటి సులోచన- సారయ్య, జన్ను శీభరాణి - అనిల్ కుమార్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతు కుటుంబానికి రక్షణ కరువు


**గ్రామ ప్రజల రహదారిని ఆక్రమించి తన వ్యక్తిగత నిర్మాణం అక్రమ నిర్మాణాన్ని తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత ప్రభుత్వ ఉన్నాతాధికారులు ట్రాక్టర్ ఇతర వాహనాలు మరియు గ్రామ ప్రజలు నడవకుండా అడ్డుపడడం, అడుగుతే ఆయుధాలతో బెదిరించడం సిసి రోడ్డు కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారని స్థానిక ప్రజల ఆరోపణ.**

**వేములపల్లి 22 మే ( న్యూస్ : 9 )** అసలే అతి చిన్న బజారు ఆ బజారులో 10 మీటర్ల సిసి రోడ్డును నిర్మించిన గత ప్రభుత్వాలు,ఆ రోడ్డుపై నాలుగు మీటర్లలో అక్రమంగా గోడ మరియ మెట్లతో కబ్జా చేసిన సంఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని ఓ కాలనీలో వెలుగులోకి వచ్చింది.తాజా అధికార పార్టీకి చెందిన మాజీ వార్డ్ నెంబర్ నివాసం ఇదే బజార్లో ఉండడం ఏకంగా అతని వాహనానికే ఇబ్బందులకు గురి చేయడం మరో విశేషంగా చెప్పవచ్చు.స్థానికంగా నివాసం ఉంటున్న బజారులో 10 ఫీట్ల సీసీ రోడ్డు ప్రభుత్వం నిర్మిస్తే అదే బజారుకు చెందిన వ్యక్తి నాలుగు ఫీట్ల వరకు సీసీ రోడ్డుపై అక్రమంగా ప్రహరి గోడ,మెట్లు నిర్మించి కాలనీ వాసుల వాహనాలు వెళ్లకుండా అనేక ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గత



నెల 28వ,తేదీన బాధిత వ్యక్తి మెరుగు జానీ అనే రైతు మేట్లు కట్టి తన ట్రాక్టర్ వెళ్లకుండా అడ్డుపడుతున్నారని దానికి సంబంధించిన అంశాలు సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియజేస్తూ సమస్యను పరిష్కరించి మా గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందచేశారు.అధికారులు సంబంధిత సిబ్బందితో కలిసి రావడం సిసి రోడ్ కబ్జా చేసిన వ్యక్తులకు నోటీసులు జారీ చేసి అనేక వారాలు గడుస్తున్నా సమస్య నేటికీ పరిష్కారం కావడం లేదని బాధితుడుతో పాటుగా స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమస్యను పరిష్కారం చేయండని సంబంధిత గ్రామ కార్యదర్శికి సమస్యను వివరించగా పై అధికారులకు తెలియజేయుండని చెప్పడంతో సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదిస్తే ఇది మా పరిధి కాదు.. మేం ఏమి చేయలేమని ఎంపీడీవో అధికారి చేతులెత్తేయడం చాలా ఆశ్చర్యకరంగా మారిందని సంబంధిత గ్రామ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతూ గ్రామ కార్యదర్శి నుండి జిల్లా అధికారుల వరకు ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ రైతు కుటుంబం వ్యవసాయ పనులు చేసుకోకుండా ట్రాక్టర్ ను ఇంటి నుండి బయటకు వెళ్లకుండా అడ్డుపడి మరణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేస్తున్న కబ్జాదారులపై ఇకనైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వారిపై తగు చట్ట పరమైన చర్యలు తీసుకొని రోడ్డుపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను వేంటనే తొలగించి రైతు కుటుంబానికి,గ్రామ ప్రజల బాటసారులకు తగిన న్యాయం చేయగలరని సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులకు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పిల్లలకు ప్లాస్టిక్ సీసాతో పాలు పడుతున్నారా..? వెంటనే ఆపకపోతే తీవ్ర సమస్యలు తప్పవని నిపుణుల హెచ్చరిక..!



సాధారణంగా ఇంట్లో పిల్లలకు పాలు తాగించేందుకు ప్లాస్టిక్ బాటిల్స్‌ను వాడుతుంటారు. వాటితో నష్టాలుంటాయని తెలిసినా.. చాలామంది ప్లాస్టిక్ బాటిల్స్‌ని వాడుతున్నారు. మహిళలు బాటిల్స్ వేడి నీటితో కడుతూ మళ్లీ మళ్లీ వాడుతూ వస్తుంటారు. అయితే, ఇలా ప్లాస్టిక్ బాటిల్స్‌ని వాడడం వల్ల చిన్నారులకు హాని కలుగుతుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం పిల్లల ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చాలాకాలంగా చెబుతూ వస్తున్నారు. అయినా చాలామంది ఈ సూచనను పెడచెవిన పెడుతున్నారు. ఈ సీసాల వాడకంతో శరీరంలో మైక్రోప్లాస్టిక్ పరిమాణం పెరగడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఆరోగ్య నిపుణులు పిల్లల్లో ఐక్యూ స్థాయిని ప్రభావితం చేస్తున్నట్లుగా గుర్తించారు. బాటిల్‌ను క్రమం తప్పకుండా.. సరిగా శుభ్రం చేయకపోతే ఆరోగ్యాన్ని సైతం ప్రభావిస్తుం చేస్తుందని..ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేయడానికి వేడి నీటిలో ఉంచినా లేదంటే ఎండలో పెడితే.. ఉష్ణోగ్రతల కారణంగా ప్లాస్టిక్‌లో ఉన్న రసాయనాలు లోపల ఉన్న పాలను మరింత కలుషితం చేస్తాయని చెప్పారు. ప్లాస్టిక్ బాటిల్ వేడి అయిన సందర్భంలో.. రసాయనాలు వేగంగా కరిగి కలిసిపోతాయి. పాలైనా.. మరే పానియాల ద్వారా మైక్రోప్లాస్టిక్స్, ప్రమాదకరమైన రసాయనాలు పిల్లల శరీరంలోకి వెళ్లడం హానికరమన్నారు.ఇదిలా ఉండగా.. ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీలో 100 మంది శిశువులపై ఇటీవల నిర్వహించిన పరిశోధనలో.. ప్లాస్టిక్ బాటిల్స్‌తో పాలు తాగే పిల్లలు భవిష్యత్తులో ఐక్యూ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. వైద్య కళాశాల పీడియాట్రిక్స్ విభాగం అధిపతి, పిల్లలో ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం ఉందని.. అలాగే పలు రకాలుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని తెలిపారు.స్వీడన్‌లోని కార్ల్‌స్టాడ్ విశ్వవిద్యాలయంలోని పబ్లిక్ హెల్త్ సెన్సెస్ ప్రొఫెసర్ గుస్టాఫ్ బోర్న్‌హాగ్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసేందుకు ఉపయోగించే బిస్ఫెనాల్ ఎఫ్ అనే రసాయనం శరీరంలో అనేక మార్పులు కారణమవుతుందన్నారు. పిల్లల్లో మానసిక సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని చెప్పారు. ఈ రసాయనాలు నాడీ సంబంధిత అభివృద్ధికి ముఖ్యమైన జన్యువులలో మార్పులకు కారణమవుతాయని అధ్యయనాలు గుర్తించాయి. పిండం దశలో రసాయనం బారినపడడం వల్ల ఏడు సంవత్సరాల వయసులోనే పిల్లల ఐక్యూ స్థాయి తగ్గుతుందని తేలింది. ప్రొఫెసర్ కార్ల్ గుస్టాఫ్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేయడానికి వేడి నీటిలో ఉంచినా లేదంటే ఎండలో పెడితే.. ఉష్ణోగ్రతల కారణంగా ప్లాస్టిక్‌లో ఉన్న రసాయనాలు లోపల ఉన్న పాలను మరింత కలుషితం చేస్తాయని చెప్పారు. ప్లాస్టిక్ బాటిల్ వేడి అయిన సందర్భంలో.. రసాయనాలు వేగంగా కరిగి కలిసిపోతాయి. పాలైనా.. మరే పానియాల ద్వారా మైక్రోప్లాస్టిక్స్, ప్రమాదకరమైన రసాయనాలు పిల్లల శరీరంలోకి వెళ్లడం హానికరమన్నారు.ఇదిలా ఉండగా.. ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీలో 100 మంది శిశువులపై ఇటీవల నిర్వహించిన పరిశోధనలో.. ప్లాస్టిక్ బాటిల్స్‌తో పాలు తాగే పిల్లలు భవిష్యత్తులో ఐక్యూ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. వైద్య కళాశాల పీడియాట్రిక్స్ విభాగం అధిపతి, పరిశోధనా బృందం గైడ్ డాక్టర్ ఓంశంకర్ చౌరాసియా మాట్లాడుతూ తల్లిపాలు ఇచ్చే వారితో పోలిస్తే సీసాలు, పాలు తాగే పిల్లలలో ఐక్యూ స్థాయి ఎనిమిది నుంచి పది పాయింట్లు తక్కువగా ఉందన్నారు. అలాంటి పిల్లల్లో ఊభకాయం వచ్చే ప్రమాదం సైతం ఉందని హెచ్చరించారు. భవిష్యత్‌లో అనేక రకాల వ్యాధులు పెరిగే ప్రమాదం ఉంటుందన్నారు. పిల్లలలో కడుపులో ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. పాల సీసాలను శుభ్రం చేయకపోవడం వల్ల పాల సీసాలో బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దాంతో క్లీన్ చేయకుండా అలాగే పాలు తాగిస్తే పిల్లల కడుపులోకి వెళ్లి వ్యాధులు కలిగించే అవకాశం ఉంటుంది. దాంతో పిల్లలు ఈకొలి, సాల్మొనెల్లా, స్టెప్ కోకస్ తదితర బ్యాక్టీరియాలో బారినపడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పిల్లలకు సీసాకు బదులుగా చెంచాతో పాలు తాగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని మేయర్,కమిషనర్ గారితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే నాగరాజు గారు

**హన్మకొండ జిల్లా**..వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా కాలనీలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్న ఎమ్మెల్యే నాగరాజు గారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56 వ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ నాలా పోచమ్మ గుడి ప్రాంతం గోపాల్ పూర్ చెరువు తో పాటు 55 వ డివిజన్ పరిధిలోని నక్షత్ర కాలనీ ప్రాంతాల్లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయిలో నాలా ల్లో చేపట్టనున్న పూడికతీత ప్రక్రియను పరిశీలించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని నాలాలలో పూడిక తొలగింపు ప్రక్రియ చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలని జవహర్ నగర్ పోచమ్మ గుడి ప్రాంతంలో గల నాలాపై భాగం లో ఫుట్ ఓవర్ బ్రిడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు.గోపాల్ పూర్ చెరువు ప్రాంతం లో పర్యటించిన క్రమం లో ఆ ప్రాంతం లో జంగిల్ క్లియరెన్స్ చేసి





చెట్లు నాటాలన్నారు. హైడ్రా తరహాలో నగరం లో వాడ్రా రానుందని తదుపరి ఎఫ్ టి ఎల్ జోన్ లోని ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ తరపున డిసిల్టింగ్ చేపట్టి శానిటేషన్ వారిచే శుభ్రం చేయించడం జరుగుతుందని స్థానికుల కోరిక మేరకు అనంతరం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు... 55 వ డివిజన్ నక్షత్ర కాలనీ లో పర్యటించే క్రమం లో స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ ల దృష్టికి తీసుకురాగా స్పందించిన ఇరువురు కాలనీ వాదులు ఐక్యం గా ఉండాలని వీరి కోరిక మేరకు ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తిస్తారని కార్పొరేషన్ నిధులతో డ్రైనేజీ ఏర్పాటు కు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు....

# నాలుగు జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆరెంజ్ అలెర్ట్ జారీ..!



**హైదరాబాద్** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 27వ తేదీ నాటికి పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని చెప్పింది. రాబోయే రెండురోజుల్లో కేరళను నైరుతి రుతుపవనాలు తాకుతాయని.. ప్రస్తుతం కేరళ, తమిళనాడు, కర్నాటకలో నైరుతి రుతుపవనాలు ముందుకు సాగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ఈ క్రమంలో గురువారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ఉరుములు, మెరుపులు, గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ని జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని చెప్పింది. రైతులకు, ప్రజలకు హెచ్చరించారు. పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని వెల్లడించారు. శుక్రవారం పార్వతీపురం, అల్లూరి , ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో మోస్తరు వర్షాలు పడుతాయని తెలిపారు కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది.తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 27వ తేదీ నాటికి పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాం గద్వాల, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కొనసాగుతాయని వివరించింది. అలాగే, ఆది, సోమవారాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, వరంగల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా మెదక్‌లో 11.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**మండల విద్యాధికారిణి గవ్వ జ్యోతి**



**రామన్నపేట:** విద్యారుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రామన్నపేట మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 20 నుంచి 24 వరకు జరుగుతున్న ఎఫ్.ఎల్.ఎన్ -కెపాసిటీ బిల్డింగ్ పై 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు ఉపాధ్యాయులతో మాట్లాడి తగు సూచనలిచ్చారు. ప్రాథమిక స్థాయిలోని ఉపాధ్యాయులైన మీరే దేశ నిర్మాతలని, అందువల్ల ప్రాథమిక స్థాయి విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదిగా ఉండాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధనే లక్ష్యంగా జరుగుతుందని బోధనా నైపుణ్యాలను మెరుగుపర్చడానికి, విద్యార్థుల అభ్యాసాన్ని పెంపొందించడానికి శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ ఉద్దేశాన్ని నెరవేర్చే విధంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో మంచి వాతావరణాన్ని పెంపొందించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఉయ్యాల బిక్షమయ్య, ఎస్.ఏ రహీం, పాల్వంచ హరికిషన్, సిలివేరు అనిల్ కుమార్, బి.రాములు, కోటేశ్వర్, వి.కృష్ణ, పి.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీర్నెముల గ్రామాన్ని సందర్శించిన డీఎల్‌పీఓ ప్రతాప్ నాయక్



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామంలో తాగు నీటి ట్యాంకులకు మెట్లు లేక ఇబ్బంది పడుతున్నారని తేదీ:24-4-2025 రోజున కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆ విషయమై గ్రామంలో పర్యటించి విచారణ కొరకు డి.ఎల్.పీ.వో ప్రతాప్ నాయక్ గురువారం నీర్నెముల గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న మరి కొన్ని సమస్యలకు ప్రభుత్వం నుంచి నిధులు వస్తే తప్ప పరిష్కారం చేయలేమని తెలిపారు. తక్షణమే మంచినీటి ట్యాంకులకు మెట్లు నిర్మించే విధంగా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తానని ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించని యెడల గ్రామంలో నిరాహార దీక్షలు చేసైనా సమస్యలను పరిష్కారం కోసం పోరాడుతామని, జిల్లా కలెక్టర్ నిధులనుండైనా తక్షణమే మెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాపుట్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, మిషన్ భగీరథ ఏ.ఈ, తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్, గ్రామ ప్రజలు బండ జగన్ మోహన్ రెడ్డి, బోయిని మల్లేష్, నాగటి లక్ష్మణ్, నేమనంది లింగయ్య, ఆవుల కిష్టయ్య, బెల్లం నరసింహ, రామచంద్రం, ఆవుల సత్తయ్య, గంగుల విటల్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పండుగ ఉత్సవాలకు మండల అధికారులకు ఆహ్వానం



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఈనెల 23,24 తేదీలలో జరిగే తృతీయ బొడ్రాయి పండుగ ఉత్సవాల సందర్భంగా హాజరు కావాల్సిందిగా మండల తహసిల్దార్, ఎంపీడిఓ, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్-ఇన్స్పెక్టర్ లకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తాజా మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, శంబాల వెంకటేశం, ఏనుగు కృష్ణారెడ్డి, దేవిరెడ్డి సత్తిరెడ్డి, చిల్ల వెంకటయ్య, పొట్ట కృష్ణ, బాతుక సైదులు, భీమగాని సురేష్, జవ్వాజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**ఇండ్ల కేటాయింపులో అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి**

**గౌని ఐలయ్య, మండల వెంకన్న**



**మహబూబాబాద్ :** ప్రభుత్వ పథకాలలో పారదర్శకతను, ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుందని,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అవినీతి అవకతవకలను అరికట్టాలని కోరుతూ గురువారం మహబూ బాబాద్ కలక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రేవంత రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగాన్ని నామినల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా చేసే ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలన్నారు. ప్రజాపాలన పేరుతో అమలు చేస్తున్న పక్షపాత ఏకపక్ష విధానాలకు స్వస్తి పలకాలని, ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని, పదేళ్ళ టీఆరెస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని, తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీయిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని అన్నారు.పేదలం దరికీ ఇందిరమ్మ యిండ్లు యిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని, సమగ్ర ఇటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు.న్యూడెమోక్రసీ మహబూబా బాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈధర్నాలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీ కృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ఊకె పద్మ, సత్యనారాయణ,హలావత్ లింగ్యా, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్, గుగులోత్ సక్రు,బట్టు చైతన్య,గజ్జి లింగన్న తిరుపతమ్మ, యాకన్న, నేతకాని రాకేశ్, మాదంశెట్టి నాగేశ్వరరావు, బోనగిరి మధు,సామ పాపయ్య,పర్వత కోటేష్, తెలబోయిన లక్ష్మయ్య, ఎండి జబ్బార్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం పార్టీ నాయకత్వం కలెక్టర్ కలిసి వినతి పత్రం సమర్పించారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

**వెంకటేశ్వర రావు**



**హైదరాబాద్ :** ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ప్రతియేటా నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనత, నిర్లిప్తత వల్ల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమాయకులైన రైతులకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలను రైతులకు అమ్మక ముందే ఆయా కంపెనీల విత్తనాల నమూనాలను షాపుల నుండి సేకరించి ల్యాబ్ లకు పంపించి పరీక్షలు చేయించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఈనాటి వరకు ఆప్రక్రియను ప్రారంభించిన దాఖాలాలు లేవని ఆరోపించారు. అడపాదడపా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వటం తప్పితే, ఇంతవరకు నకిలీ విత్తనాలను పట్టుకున్నట్లు ఒక్కటంటే ఒక్క సంఘటన లేదని హేళన చేసారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోయిన సందర్భాల్లో షాపు యజమానితో పాటు ఆప్రాంత వ్యవసాయ శాఖ అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరు

**జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్‌ని బలోపేతం చేయండి**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయనపిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్న,పెద్ద పత్రికల జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, వేములవాడ అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శులు రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్ తదితరులు పాల్గొన్నారు. సన్నాహక కమిటీ ఏర్పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహాసభ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో సన్నాహక కమిటీ ఏర్పడింది.ఈ కమిటీలో ద్యావర సంజీవ రాజు(సూర్య), ఎ. కిషన్ రెడ్డి(ప్రజాపక్షం), ఆర్ శ్రీనివాస్(మనం), రాగం రమేష్(నేటి కేసరి), ఎ.లింగారెడ్డి(పృథ్వీ న్యూస్)సభ్యులుగా ఉన్నారు.

# విలువలబడి - సృజనకు గుడి



**హైదరాబాద్ :** బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొనసాగిన సమ్మర్ క్యాంప్ బుడిబుడి అడుగులు వేసే చిట్టి పాపలు నెమళ్లై నాట్యం చేస్తే...గణితాన్ని సులభంగా చెప్పేస్తే... పేపర్‌క్రాఫ్టింగ్ చేసి అందంగా బహుమతులు అందిస్తే.. అనగనగా ఒక కథ చెబుతా వింటారా...? అంటూ కథలు చెబితే... తెలుగు భాష ప్రాధాన్యత పై పాటలు పాడితే.. సైన్సులో సరదాలు విప్పి చెపితే..కవితలు కైకడితే..ఎట్లుటుందో మనం చుస్తే.."పిల్లల ప్రపంచమే న్యాయమైన ప్రపంచం"గా ప్రతి ఒక్కరికి అనిపిస్తుంది. అన్నట్లుగా సాగిన హ్యాపీ హ్యాపీ సమ్మర్ క్యాంప్ సందడిగా సరదాగా హంగామాగా ముగిసింది. పిల్లల నేస్తం తెలుగు మాష్టారు అంకమ్మ మాట్లాడుతూ.. విలువల బడిగా -సృజనకు గుడిగా సమ్మర్ క్యాంపు 18 రోజులు విజ్ఞాన దాయకంగా దేశభక్తియుతంగా సందేశాత్మక మైన పాటలతో తల్లిదండ్రులు మంత్రముగ్ధుల్ని చేసారన్నారు. ఆడపిల్లలు కన్నీళ్లు కాదు కన్నెర్ర చేయాలి ఏడుపు కాదు ఎదురు తిరగడం స్కిట్, డ్యాన్స్ లు అలరించాయి పేద పిల్లల పేగు బంధం బాలోత్సవం సమ్మర్ క్యాంప్ అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, బాలోత్సవం కార్యదర్శి ఎన్ సోమయ్య, తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షురాలు కె. సుజావతి, డ్యాన్స్ మాస్టర్ గోపాల్, పాటల మాస్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కార్మిక నాయకుడు పర్సా సత్యనారాయణకు నివాళి : సీఐటీయూ



**హైదరాబాద్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సింగరేణి కార్మిక సంఘం వ్యవస్థాపక నాయకులు, ఆదర్శ జీవి పర్సా సత్యనారాయణ గారి వర్ధంతి కార్యక్రమం సిఐటియు, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. పర్సా జీవితం నేటి కార్మిక నాయకులకు ఆదర్శం అన్నారు. అనేక నిర్బంధాలను ఎదిరించి కార్మిక ఉద్యమాన్ని పర్సా నిర్మించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక సంవత్సరాల పాటు కార్మిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. సింగరేణిలో కార్మిక ఉద్యమాన్ని నిర్మించే క్రమంలో అనేకసార్లు అరెస్టయి జైల్లో నిర్బంధ జీవితాన్ని గడిపారన్నారు. అరెస్ట్ అయిన ప్రతిసారి అనేక రోజుల పాటు కార్మికులకు దూరమవ్వాల్సి వస్తున్నదని స్మశాన వాటికలో రహస్య జీవితం గడిపిన నాయకుడు పర్సా అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ సాదాసీదా కమ్యూనిస్టు నాయకునిగా సాధారణ జీవితం గడిపిన నాయకుడు పర్సా సత్యనారాయణ జీవితం మనకు ఆదర్శం, ఆయన విలువలు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన కర్తవ్యం నేటి కార్మిక ఉద్యమ నాయకుల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు జె.కుమారస్వామి, నగర నాయకులు ఎం.మహేందర్, ఆర్.వెంకటేష్, కె.రమేష్, నాగరాజు, పుష్పలత, శ్రీరాములు, ఏ.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరం పేటలో తిరంగా ర్యాలీ



**పెద్ద శంకరంపేట :** భారత ప్రభుత్వం ఇటీవల ఉగ్రవాదంపై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసిన భారత త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా గురువారం ఉదయం 10.00 గంలకు పెద్ద శంకరం పేట హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పెద్ద శంకరం పేట పాత బస్టాండ్ నుంచి గాంధీ చౌరస్తా వరకు మువ్వన్నెల ఝుండాలతో తిరంగా ర్యాలీ ద్వారా భారత కీర్తిని అందరితో పంచుకుందాం అనే స్ఫూర్తితో భారత సైనికుల వీరత్వానికి, విజయానికి ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీలో పాల్గొన్న నాయకులు భారతీయులు గా ముక్త కంఠంతో జేజేలు తెలుపడం మన అందరి బాధ్యతగా ఉండాలన్నారు. మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ ర్యాలీలో ఆయా పార్టీల నాయకులు, హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు జంగం శ్రీనివాస్, కోణం విట్టల్, నారా గౌడ్, అలుగుల సత్యనారాయణ, సుభాష్ గౌడ్, రాజన్ గౌడ్, గంగారెడ్డి, శ్రావణ్ కుమార్, పొగుడాల కృష్ణ, ఎర్ర శ్రీహరి, కందుకూరి రవీందర్, సీతా రామారావు, జైహింద్ రెడ్డి, రవి వర్మ, సతీష్ గౌడ్, సర్వేశ్వర్, సంతోష్ కుమార్, కన్నయ్య గారి శివశంకర్, మధు, శ్రావణ్ ముదిరాజ్, బుగుడాల కృష్ణ, సర్వేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**తహసిల్దార్ శ్రీనివాస్**



**పెద్ద శంకరంపేట :** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని పేట మండల తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో సబ్ మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వీలైనంత తొందరగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి రైస్ మిల్లర్లకు పంపించాలన్నారు. వర్షాలు పడుతున్నందున తొందరగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిఓ రవీందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి

**జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**




**మహబూబాబాద్ :** ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో గురువారం డాక్టర్ బి రవి రాథోడ్ , డిప్యూటీ డీఎంహెచ్ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎపిడమిక్ టీంతో రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మండల పరిధిలో ఎపిడమిక్ టీంలను ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, మూడు నెలల ముందు మందులు తెప్పించుకోవాలని, స్టాఫ్ అంతా సన్నద్ధంగా ఉండాలన్నారు. జాతీయ కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్, విస్తృత వ్యాధి నిరోధక టీకాలు, సమీక్షిస్తూ జిల్లాలో డెలివరీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, సీ సెక్షన్ రేట్ తగ్గించాలని, వర్షాకాలంలో వచే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వ్యాధులు రాకుండా ఫ్రైడే, డ్రై డే కార్యక్రమంలలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, స్టాఫ్ తో సమీక్షించి చర్చించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ డిస్పెన్సరీ స్టాఫ్ అందరు కూడా సమయపాలన పాటించాలని ఆయుష్ మందులను కూడా పంపిణీ చేస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి.రాజు, పురుషోత్తం, శారద, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శ్రీరామ్, సిసి అనిల్, హెచ్ఓలు లోకియా, స్వామి, డీపీఓ నీలోహన, డీడీఎం రాజ్ కుమార్, ఏపీడీ మాలోజిస్ట్ రవి, సపోర్టింగ్ స్టాఫ్ అందరు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం హనుమ జయంతి వేడుకలు వేద పండితులు ధరూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 3 గంటల నుండి భానుపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, హనుమత్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. వేద పండితులు స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి నూతన పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఆరగింపు, మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. తెల్లవారుజాము నుండి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మోరిశెట్టి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, బైరూ శైలేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, ముదిరెడ్డి లింగారెడ్డి , అబ్దుల్ రహీం , చల్లా లక్ష్మీకాంత్ ,జయ ప్రసాద్ , ఎస్ ఎల్ ఎస్ సాయి కృష్ణ , త్రివేణి అప్పారావు, హరికృష్ణ , బండారు సత్యనారాయణ,దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి శ్రీనాథ చార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు, దేవేంద్ర చారి, తౌనుకునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# మహిళల చేతిలో మొక్కల సంరక్షణ



**సూర్యాపేట:** అమృత్ 2.0 లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీ లో కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘము సూర్యాపేట పట్టణంలోని పుల్లారెడ్డిచెరువు ప్రక్కనమొక్కలు నాటి వాటిని పర్యవేక్షణ,సంరక్షణ చేయుపనులను మహిళా పొదుపు సంఘాల సభ్యులకు కేటాయించి వారికీ పనులు అప్పచెప్పడము జరుగుతుంది అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు, ఈ సందర్భంగా పుల్లారెడ్డి చెరువు ప్రాంతంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలననుసరించి మహిళా సంఘసభ్యులకు ఇక నుండి మొక్కలు పెంచి సంరక్షణ చేయుటకు గాను ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమమును ఏర్పాటు చేశారు అన్నారు. దీనిద్వారా మహళలకు ఉపాధి కల్పనతో పాటు పట్టణంలోపచ్చదనం పెంపు జరుగునన్నారు.ఈ సందర్భంగా మహిళ సంఘము సభ్యులకు చెట్లు పెంపకం నకు సంబంధించిన స్థల పరిశీలన చేయుట జరిగింది.అనంతరం మొక్కలు ఎలా పెంచాలో వివరించుటకు గాను నర్సరీలనుపరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ ఎం కిరణ్, డీఈ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీఓ రాజారెడ్డి, టీఎంసీ శ్వేత, ఎస్-ఎస్ఆర్ ప్రసాద్, యాదగిరి, రంజిత్, శివ ప్రసాద్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతునికి ప్రత్యేక పూజలు పులకరించిపోయిన భక్తులు



**ఘట్కేసర్ :** 'ఎక్కడ రామ నామం స్మరిస్తారో.. ఎక్కడ హనుమంతు డికి చేతులు జోడించి నమస్కరిస్తారో.. అక్కడంతా రామరాజ్యమే' అని చాటిన ఆంజనేయుడి జీవితం నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ శివారెడ్డి గూడ శ్రీ దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయ మల్లికార్జున స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. హనుమంతుని తమలపాకులతో అరటిపండ్ల గెలలతో స్వామివారిని ప్రత్యేకంగా పూజారులు అలంకరించారు. జైశ్రీరామ్ నినానాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది అంజన్నను చూస్తూ భక్తులు పరవశించి పోయారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శంకరానంద స్వామి, యువజన సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకం నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పూడికను తీసి కుప్పలను తొలగించకపోవడంతో అధికారులపై స్థానికుల ఆగ్రహం



**గౌలిపుర :** ఎండాకాలంలో కురుస్తున్న అకాల వర్షాలతో పాతబస్తీ గౌలిపుర డివిజన్‌లోని అంబికా నగర్ ప్రాంతంలో వర్షం నీరు నాలాల ద్వారా వెళ్లడానికి జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు బుధవారం ఖచ్చమోరి నాలాల పూడికను తీసిన అనంతరం తొలగించకపోవడంతో రాత్రి కురిసిన వర్షపు నీటితో ఆ మట్టి నాలల లోకి వెళ్లడం జరిగిందని స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజు యాదవ్ తో పాటు స్థానికులు మాట్లాడుతూ నాలల పూడికను తీసిన అనంతరం కుప్పల తొలగించకపోవడంతో వచ్చే దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య పనుల్లో సమన్వయం లేక తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుం టున్నారని ఆరోపించారు. ఇప్పటికైన ఈ సమస్యపై జి.హెచ్.ఎం.సి. జోనల్ కమిషనర్ దృష్టి సాధించి ఇలాంటి పనులు చేసే కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆపత్కాలంలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

**- నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత**



**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పేదలకు వైద్యం అందించడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆపత్కాలంలో ఆపన్న హస్తంల ఆదుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులు తెల్లాపూర్ మున్సిపాలిటీ–టి. శంకర్(?1,20,000/–), ఇస్నాపూర్ చిట్కుల్ కి చెందిన యాదయ్య మేనల్లుడు కొండాపురం మండలం టెర్పోల్ – టి. అనంతయ్య (?60,000/–), ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ – కె. పెంటమ్మ(?32,500/–), పటాన్ చెరు మండలం రుద్రారం – పిసమంత(32,500/–), మొత్తం (2,45,000/–) విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ హరిప్రసాద్ రెడ్డి, ముత్తంగి అశోక్, మధుసూదన్, పాండు యాదవ్, యాదయ్య, వెంకటేష్, ప్రభు, కిట్టు, రాఘవేంద్ర, మహేష్, గోపాల్, శ్రీనివాస్, అనిల్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు



**హైదరాబాద్ :** నల్లకుంట డివిజన్‌లోని సంజయ్ గాంధీ నగర్‌లో రూ.19 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా సీసీ రోడ్ పనులు చేపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ వై అమృత, డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, ఇతర స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాయితీ జితేందర్ రెడ్డి**



**చింతపల్లి :** చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన సందే వెంకటేష్ మృతి బాధాకరం, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా వారి వెన్నంటే ఉండి ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, దాసరి మారయ్య, మల్లిగారి యాదయ్య, చంద్రయ్య, కోటయ్య, సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహా, రొడ్డ శ్రీను, సాయి, బిక్షం, వెంకటయ్య, రామలింగం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్లపై చర్యలేవి?

**మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ అధికారులు!**



**కొత్తగూడెం :** మద్యం అమ్మకాల్లో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుంది సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు ప్రతినిత్యం మద్యం కొనుగోలు చేస్తున్నావారే! మద్యానికి భానిసలైనవారు దాదాపుగా సామాన్య, మధ్యతరగతికి చెందిన వారే, ఇదే అదునుగా కొందరు వైన్ షాప్ యజమానులు ఒక సిండికెట్‌గా ఏర్పడి వారి ఇష్టానుసారంగా మద్యం ధరలు పెంచుతున్నారు. ఉదాహరణకు షాప్‌లో 180 ఉన్న మధ్యాన్ని బెల్ట్ షాపులకు రూ : 200 /– కు విక్రాయిస్తున్నారు. దాంతో సదరు బెల్ట్ షాపులవారు అదే మధ్యాన్ని రెండు వందల ఇరవై నుండి రెండు వందల ముప్పై కి అమ్ముతున్నారు. అంటే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే దాదాపుగా యాభై రూపాయలు ఎక్కువగా మందుబాబూలనుండి వసూలు చేస్తున్నారు. ఇక పోతే వైన్ షాపుల్లో దొరకని బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో దొరుకుతున్నాయి. కొందరు మధ్యం ప్రియులు వైన్ షాప్ యజమాన్యలను నీలాదీసి అడిగితే వారికి నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడమే కాకుండా వారిని పోలీస్ స్టేషన్ పాలుజేయడం నిత్యకృత్యంగా మారింది. ఇలా పెంచిన ధరల విషయమై పలుమార్లు ఎక్సైజ్ డిపార్ట్మెంట్వారికి ఫిర్యాదులు చేసిన వారు పట్టించుకున్న దాఖలాలు లేవు. అంతేకాక మద్యం అమ్మకాల్లో కల్తీ జరుగుతున్న సదరు ఎక్సైజ్ అధికారుల దృష్టికి పోయినా వారు సిండికేట్ వ్యాపారులతో కుమ్మకై వారి జేబులు నింపుకుంటున్నారేతప్ప ఈ అక్రమ వ్యాపారంపై చర్యలు శూన్యం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం వారికి వేలల్లో జీతాలు ఇస్తున్నా, అన్ని సదుపాయాలు కల్పిస్తున్నా లంచాలకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్న వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పురజనులు కోరుతున్నారు.

## ఏఐకేఎస్, సిపిఎం రాస్తారోకో



**కేసముద్రం :** కేసముద్రం మండలం, కల్వల, గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్), సిపిఎం కేసముద్రం మండల కమిటీల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బాల. యాకూబ్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి, గోడిశాల వెంకన్న మాట్లాడుతూ గత పది రోజుల నుండి, మండల వ్యాప్తంగా ఉన్న అన్నిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఖాళీ సంచులు ఇచ్చి, దాన్యం కాంటాలు చేయించాలని, మిల్లులు, గోదాములకు ఎగుమతి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలుమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన గాని, అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల, అకాల వర్షం పడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు, అధికారులు కొనుగోలు కేంద్రానికి రావాలి, ధాన్యం నింపడానికి బస్తాలు ఇచ్చి, తరుగు తీయకుండా, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా, కాంటాలు పెట్టించి, తక్షణమే గోదాములు మిల్లులకు ఎగుమతి చేయించాలని,డిమాండ్ చేస్తూ , గంటపాటు కలవల నుండి మహబూబాబాద్ పోయే రహదారిపై కొనుగోలు కేంద్రం వద్ద రైతులు తో బయటాయించి, రాస్తారోకో, ఆందోళన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్, సహాయ కార్యదర్శి చాంద వెంకన్న, సిపిఎం పార్టీ, మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు, తాడబోయిన శ్రీశైలం, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు, సుంకరి వెంకన్న, కొడకండ్ల సత్తిరెడ్డి, ఒంటెల వేంకట్ రెడ్డి, నలమాస శ్రీను, మేక వెంకన్న,మేక శ్రీను,కుదురుపాక నాగేశ్వర్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా పూజల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



**హైదరాబాద్ :** హనుమాన్ జయంతి సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ వివేక్ నగర్ హనుమాన్ దేవాలయంలో పూజల్లో పాల్గొని కవాడిగూడ డివిజన్లో బండ మైసమ్మ నగర్ హనుమాన్ దేవాలయంలో ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , బిఆర్ఎస్ యువ నాయకులు ముఠా జై సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దేవ నాదం ఆలయ చైర్మన్ జానకి సుధాకర్‌లు అతిథులను సత్కరించారు. గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, కవాడిగూడ డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, రాంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ముదిరాజ్, కార్యదర్శి ముచ్చ కుర్తి ప్రభాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం...



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గోపగోని కృష్ణ గత కొద్ది రోజుల క్రితం తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. విషయం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల సహకారంతో వారికి మంజూరైన 70వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వారి కుటుంబ సభ్యులైన వారి భార్య గిరిజకు మాజీ ఎంపిటీసి వనం హర్షిణి చంద్ర శేఖర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్మాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య, మాజీ పాల సంఘం చైర్మన్ గురజాల అంజిరెడ్డి, ఆనంద్ యాదవ్, గోపగోని మల్లయ్య, బాతుక ఎంకన్న, తిరుపాల ఐలయ్య, మోటో సత్తయ్య, గోపగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ ఉత్సవాలకు ఎమ్మెల్యే వీరేశంకు ఆహ్వానం



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఈనెల 23,24 తేదీల్లో జరిగే తృతీయ బొడ్రాయి పండుగ ఉత్సవాల సందర్భంగా హాజరు కావాల్సిందిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తాజా మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, శంబాల వెంకటేశం, ఏనుగు కృష్ణారెడ్డి, దేవిరెడ్డి సత్తిరెడ్డి, చిల్ల వెంకటయ్య, పొట్ట కృష్ణ, బాతుక సైదులు, భీమగాని సురేష్, జవ్వాజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో 18వ హనుమాన్ జయంతి వేడుకలు



**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు పట్టణంలో ముదిరాజ్ బస్తీలో ఉన్న చెన్నకేశవస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా భద్రకాళి సేవ సమితి చైర్మన్ వడ్ల కిట్టు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వడ్లకిట్టు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సదాశివరెడ్డి కుమారుడు పట్లోళ్ల శంకర్ రెడ్డి, ఎండీఆర్ యువసేన చైర్మన్ పృథ్వీ ముదిరాజ్, కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల ఆదిత్య రెడ్డి, బిజెపి మహిళ నాయకురాలు కోళ్ల సుజాత, పలువురు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు విచ్చేసి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 1000 సంవత్సరాల క్రితం వెలసిన చెన్నకేశవస్వామి ఆలయం వారికి అండగా నిలబడి ఉన్న ఆంజనేయ స్వామి భక్తులకు కొంగు బంగారమై వెలిసినారనీ భద్రకాళి సేవ సమితి ఆధ్వర్యంలో 18వ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి సేవా సమితి సభ్యులు ఆనంద్ రెడ్డి, లక్క దొడ్డి రాములు, కమ్మరి పవన్ చారి,బాలరాజు ముదిరాజ్, రాచర్ల చంద్రకుమార్, మార్కెట్ టింకు, మహేష్ చారి, సర్ల రమేష్, లక్ష్మణ్ గుప్తా, బసవేశ్వర్, వరుణ్ రెడ్డి, గింఢ్రి భూమయ్య, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**హనుమకొండ :** కాశిబుగ్గ 19వ డివిజన్ వివేకానంద కాలనీలో కోతి విగ్రహం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు రంగవైభవంగా నిర్వహిం చడంజరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మనోహర్, గణిపాక సుధాకర్. కొరవిపరమేష్, చిలువేరుశ్రీనివాస్, వేముల నాగరాజు, ములుక సురేష్,క్యాతం రంజిత్, చిలువేరుపవన్, బాల మోహన్,కత్తెరశాల భరత్, బొప్పరాతినగేష్, బానోతుకిరణ్, ,దేవరప్రసాద్, చిలగాని రమేష్, మార్త భాస్కర్,గుజ్జులరాకేష్ రెడ్డి,సిలువేరురాజు,క్యాతంరాజు,బాలరామ్మోహన్, కలివేలు శేషు,ఊరుగొండరవీందర్,సిలువేరు రాజేష్, చిలువేరుసన్నీ, కుసుమ సారంగపాణి, వంగరి రాంప్రసాద్, వంగరి రవి, సాంబారి మల్లేశం, గోరంట్ల వరుణ్, కాశిబుగ్గ మిత్ర బృందం లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా ప్రభుత్వ ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ ఔ ఉద్యోగాలలో అవకాశం కల్పించాలి

**ఎంఎస్‌పీ జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ**



**మహబూబాబాద్ :** మహబూబా బాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక 26వ వార్డు మందకొమరమ్మ నగర్ కాలనీలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన ప్రకారం ఎస్సీ వర్గీకరణ ద్వారా జిల్లాల్లో అన్ని విభాగాలలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో మాదిగ మాదిగ ఉపకులాలకు కేటాయించిన రోస్టర్ పాయింట్ వారి వారి శాతం ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులలో ప్రభుత్వం కల్పించిన రోల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయగలరని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలపాక ప్రవీణ్, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగోల వెంకన్న ,ఎమ్మెస్ పి జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి బిక్షపతి, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎమ్మార్పీఎస్ కేసంద్రం మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు, కొరివి మండల అధ్యక్షుడు ప్రశాంత్, ఎం ఎస్ పి మహిళా జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, ఎమ్మెస్ పి మహిళ జిల్లా సీనియర్ నాయకురాలు రామరాజు పద్మ, భూక్యకైక, ఇరుగు వెంకటమ్మ, ఎంఎస్పీ జిల్లా నాయకులు రావుల సమ్మయ్య పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు గొప్పవి

**విద్యతోనే ఉన్నత విలువలు**
**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ :** విద్య మాత్రమే జీవితాల్లో వెలుగులను తెస్తుందని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జీవితమంతా దళితుల అభివృద్ధికి కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా రెవెన్యు అదనపు కలెక్టర్ కె వీరబ్రహ్మచారీ, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక మార్పు కోసం చాలా మంది గొప్ప నాయకులు కృషి చేయడం జరిగిందని అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకు%జూ% సంబంధించిన చాలా మంది నాయకులకు గుర్తింపు రాలేదని వాళ్ళల్లో భాగ్యరెడ్డి వర్మ గారు ఉన్నారని దళితులపట్ల వివక్ష వీడాలని దానికి విద్యమాత్రమే మార్పు తీసుకోస్తుందనే సంకల్పం తో 1910నుండి 1930 సంవత్సరాల మధ్యలో ఎన్నో స్కూళ్ళు ను వారు నెలకొల్పి ప్రారభించడం జరిగిందని, మూఢ నమ్మకాలను తగ్గించాలనే ఉద్దేశ్యం తో సొంతంగా ఒక సామాజిక సంస్థను నెలకొల్పి ప్రజల్లో చైతన్యానికి నాంది పలికారని ఎటువంటి విద్యాప్రమాణాలు లేని ఆ కాలంలోనే వారు వీటన్నిటి మీద పోరాటం చేయడం జరిగిందని కావున ఇటువంటి మహోన్నత వ్యక్తులను స్మరించుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొంది కృషి చేయాలని అన్నారు. గురుకులాలలో పిల్లలను గొప్పగా తీర్చిదిద్దవచ్చు అని వాటి ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని అని చెప్పిన మొదటి వ్యక్తి నూకల రాంచంద్ర రెడ్డి అని అన్నారు. ఇటువంటి మహనీయులను తెలంగాణ ఏర్పడిన తరువాత వారి సేవలను గుర్తుకు చేసుకుని వారి ఆశయాలు నెరవేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని అధికారులు, ఉద్యోగులు వారు చేసిన కృషి, వారి ఆశయాలను ప్రేరణ పొంది వారు చూపిన మార్గం లో నడిచే ప్రయత్నం చేసి అందులో భాగస్వామ్యం అవుతారని ఆశిస్తూ భాగ్యరెడ్డి వర్మ గారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇటువంటి గొప్ప నాయకుల చరిత్ర తెలుసుకుంటూ వారు చూపిన మార్గంలో నడిచినపుడే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిఎం.నరసింహస్వామి,జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించండి

**కల్వల, తాళ్లపూసపల్లి, కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి,**



**మహబూబాబాద్ :** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలిం చాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సంబం ధిత సిబ్బందిని ఆదేశించారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం,కల్వల,తాళ్లపూసపల్లి, గ్రామల లోనీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని కల్వల గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, రైతులు అప్రమత్తంగా ఉన్నారని, ఈ కేంద్రంలో కేవలం 500 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కలదని, ఈరోజు, రేపటిలోగా పూర్తిగా అట్టి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని సూచించారు. ఇప్పటికే కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి రవాణా సంబంధిత విషయాలపై ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సంబంధిత సిబ్బంది హమాలీలు రవాణా తదితర సదుపాయాలపై కలెక్టర్ నిరంతరం టెలికాన్ఫరెన్సులు, సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తూ ఉన్నారని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంజీవరెడ్డి, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,డి ఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, స్థానిక తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## అకడమిక్ సహకారాన్ని పెంపొందించడానికి ఐఐటి హైదరాబాద్, జపనీస్ విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం



**బషీర్ బాగ్ :** ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) హైదరాబాద్ జపాన్ కు చెందిన షిమానే యూనివర్సిటీ సంయుక్తంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ చొరవ భారతదేశం, జపాన్ మధ్య విద్యా మరియు పరిశోధన సహకారాన్ని బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. షిమానే విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ అవగాహన ఒప్పందంపై సంతకాల కార్యక్రమంలో ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్ మూర్తి, షిమానే విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఒటాని హిరోకి, జపాన్ లో భారత రాయబారి సిబి జార్జ్ పాల్గొన్నారు. ఐఐటీ హైదరాబాద్, జపాన్ విశ్వవిద్యాలయం మధ్య ఈ తరహా సహకార కేంద్రం ఇదే కావడం గమనార్హం. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) ఒక ముఖ్యమైన విజయంగా పరిగణించబడుతుంది. రెండు సంస్థల మధ్య శాస్త్ర, సాంకేతిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుంది. ఇది తదుపరి తరం మానవ వనరుల కోసం శిక్షణ, మార్పిడి అవకాశాలను కూడా ప్రోత్సహిస్తుంది. షిమానే విశ్వవిద్యాలయం జపాన్ లోని షిమానే ప్రిఫెక్చర్ లోని మాట్సు నగరంలో ఉంది. గత కొన్నేళ్లుగా షిమానే విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ తత్సుయుకి యమమోటో, ప్రొఫెసర్ నూతలపాటి హేమంత్ లు రామన్ స్పెక్ట్రోస్కోపీ రంగంలో అధునాతన పరిశోధన, అభివృద్ధిలో ఐఐటీ హైదరాబాద్ తో కలిసి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily


## విశాఖ కేంద్రంగా ప్రభుత్వం అనూహ్య నిర్ణయం



**విశాఖ:**ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతోంది. ఈ సమయంలోనే అమరావతి పనులు ప్రారంభం కావ టంతో.. ఇతర ప్రాంతాల పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. అందులో భాగంగా కర్నూలుకు హైకోర్టు తరలింపు పైన కసరత్తు జరుగుతోంది. ఇక, విశాఖకు ప్రముఖ సంస్థలను తీసుకొచ్చేందుకు ప్రక్రియ వేగవంతం అయింది. తాజాగా విశాఖ కేం ద్రంగా మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది.
విశాఖలో మెట్రో ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. ఇందు కోసం ముహూర్తం ఫిక్స్ అయింది. విశాఖ మెట్రోకు సంబంధించి పనులు అక్టోబర్ నెలలో మొదలుపెట్టనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులు 2026 ఏప్రిల్ నాటికి పూర్తవుతాయని స్పష్టం చేశారు. భోగాపురానికి అనుసంధానిస్తూ ప్రతిపాదించిన 22 రోడ్లలో 15 ఇప్పటికే పూర్తవుతున్నా యన్నారు. 115 రోజుల్లో మిగిలిన వాటికి సంబంధించిన ప్రణాళికను అధికారులు సిద్ధం చేస్తున్నా రన్నారు. జాతీయ రహదారి సంస్థతో సమన్వయం చేసుకుని నూతన రోడ్లు నిర్మిస్తామన్నారు. అదే విధంగా టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ. 7 వేల కోట్లు కావాలని వివరించారు.2014- 2019 మధ్య 7 లక్షల టిడ్కో ఇళ్లు ప్రతిపాదించగా గత ప్రభుత్వం వల్ల అవి ఆగిపోయా యని ఆరోపించారు. కేవలం 2 లక్షల ఇళ్లు కూడా పూర్తి చెయ్యలేక పోయారన్నారు. ఎంత ఖర్చు అయినా లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించడానికి సీఎం చంద్రబాబు సంకల్పించార ని చెప్పారు. ఈ ఏట విజయదశమికి అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ ఇంటికి నీరిచ్చేలా 2021 లో అమృత్ పథకం కోసం కేంద్రం నిధులిస్తే వైఎస్సార్సీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడటం వల్ల మళ్లీ అమృత్ నిధులు వచ్చాయన్నారు. దీనికోసం రూ.834 కోట్లు నిర్దేశించారన్నారు. కొద్దినెలల్లో అమృత్ పథకం ద్వారా సర్ఫేస్ వాటర్ వస్తుందని స్పష్టం చేశారు. డబుల్ డెక్కర్ మెట్రో కింద డీపీఆర్ ఇచ్చారని చెప్పారు.

## 10ఏళ్లయినా దొరకని హంతకుడు ఎఫ్‌బీఐ మోస్ట్ వాంటెడ్ లిస్ట్



**అమెరికా:**అమెరికాలో ఒక దారుణమైన హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఒక భారతీయ వ్యక్తి, దాదాపు పదేళ్లయినా ఇప్పటికీ దొరకకుండా తప్పించుకుంటున్నాడు. ఈ కేసు ఇప్పుడు మరోసారి తెరమీదకు వచ్చింది. ఎందుకంటే ఆ వ్యక్తిని ఎఫ్‌బీఐ తమ 'టెన్ మోస్ట్ వాంటెడ్ ఫ్యూజిటివ్స్' జాబితాలో చేర్చింది. అతని పేరు బద్రేష్‌కుమార్ చేతన్‌భాయ్ పటేల్.ఈ దారుణం 2015 ఏప్రిల్ 12న జరిగింది. అప్పుడు 24 ఏళ్ల వయసున్న బద్రేష్‌కుమార్ పటేల్, తన 21 ఏళ్ల భార్య పాలక్ పటేల్‌ను మేరీల్యాండ్‌లోని హానోవర్‌లో ఉన్న ఒక డొనట్ షాపులో నైట్ షిఫ్ట్ చేస్తుండగా, ఒక వస్తువుతో చాలాసార్లు కొట్టి దారుణంగా హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.సీసీటీవీ ఫుటేజీలో ఆ దంపతులు కిచెన్ వైపు వెళ్లడం, ఆ తర్వాత కనిపించకుండా పోవడం రికార్డైంది. ఒక కస్టమర్ ఆర్డర్ ఇచ్చినా స్పందన రాకపోవడంతో అనుమానం వచ్చి, లోపలికి వెళ్లి చూడగా పాలక్ మృతదేహం కనిపించింది. వెంటనే అతను పోలీసులకు సమాచారం అందించాడు.పోలీసుల దర్యాప్తులో కొన్ని షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. హత్యకు కేవలం ఒక నెల ముందు ఆ దంపతుల వీసాల గడువు ముగిసిందని దర్యాప్తు అధికారులు తెలిపారు. పాలక్ తిరిగి భారతదేశానికి వెళ్లాలని కోరుకుందని, అయితే బద్రేష్ కుమార్ పటేల్ అందుకు వ్యతిరేకించాడని సమాచారం. "ఆమె వెళ్లడం అతనికి ఇష్టం లేదు" అని ఎఫ్‌బీఐ స్పెషల్ ఏజెంట్ జొనాథన్ షాఫర్ అన్నారు. "ఆమె భారతదేశానికి తిరిగి వెళ్తే తనకు అవమానం జరుగుతుందని అతను భయపడి ఉండవచ్చు" అని ఆయన అభిప్రాయపడ్డారు.హత్య జరిగిన ఎనిమిది రోజుల తర్వాత, బద్రేష్ కుమార్ పటేల్ పై ఫెడరల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. అతనిపై ఫస్ట్-డిగ్రీ మర్డర్, సెకండ్-డిగ్రీ మర్డర్, ఫస్ట్-డిగ్రీ అసాల్ట్, సెకండ్-డిగ్రీ అసాల్ట్ వంటి అభియోగాలు మోపారు.పోలీస్ చీఫ్ అమల్ ఇ. అవాద్ మాట్లాడుతూ.. పాలక్ అమెరికాలో తనను తాను పోషించుకోవడానికి, భారతదేశంలోని తన కుటుంబానికి సహాయం చేయడానికి వారంలో ఏడు రోజులు పని చేసిందని తెలిపారు. ఈ నేరం జరిగినప్పటి నుంచి బద్రేష్ కుమార్ పటేల్ తప్పించుకుని తిరుగుతున్నాడు. అతని చివరిగా గుర్తించిన ప్రదేశం న్యూజెర్సీలోని నెవార్క్ ప్రాంతం.

## వేసవిలో కరెంట్ కష్టాలు పేదోళ్ల పడకగదిగా మారిన ఏటీఎం



**ఉత్తరప్రదేశ్:**ఉత్తరప్రదేశ్‌లో ప్రజలు తీవ్ర వేసవి తాపంతో అల్లాడిపోతున్నారు. ఎండలు మండిపోతుంటే, దానికి తోడు గంటల తరబడి కరెంట్ కోతలు ప్రజల జీవితాన్ని దుర్భరం చేస్తున్నాయి. చల్లదనం కోసం ప్రజలు ఏ మాత్రం అవకాశమున్నా, ఎక్కడైనా చల్లగా ఉంటుందని ఆశ ఉంటే అక్కడికి పరుగు పెడుతున్నారు. కొందరైతే ఏసీలు ఉన్న ఏటీఎం సెంటర్లలో ఆశ్రయం పొందుతున్నారు.ఈ వింత పరిస్థితికి ఒక నిదర్శనంగా ఝాన్సీలో ఒక ఏటీఎం కేంద్రంలో ఒక మహిళ తన ముగ్గురు కొడుకులతో (10, 14, 16 సంవత్సరాల వయసు) నిద్రిస్తూ కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. జయంతి కుష్వాహా అనే ఆ మహిళ మీడియాతో మాట్లాడుతూ.. "రాత్రిపూట, పొద్దున్నపూట అసలు కరెంటే ఉండడం లేదు. కరెంట్ ఉండేది ఒక్క ఈ ఏటీఎం సెంటర్‌లోనే" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆమె తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, కనీసం సమాచారం కూడా ఇవ్వకపోవడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సంక్షోభం ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తుంది.కరెంట్ కోతలతో విసిగిపోయిన ప్రజలు ఇప్పుడు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. తమ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విద్యుత్ సంక్షోభం ఆన్‌లైన్‌లో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. చాలా మంది ఉత్తరప్రదేశ్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ అవినీతి, నిర్వహణా లోపాల మీద ఆరోపిస్తున్నారు. కొందరైతే విద్యుత్ శాఖను పూర్తిగా ప్రైవేటీకరించాలని పిలుపునిస్తున్నారు.ఈ సుదీర్ఘ విద్యుత్ కోతల వల్ల పేదలు, పశువులు ఎదుర్కొంటున్న ప్రమాదకరమైన పరిస్థితులను కూడా పలువురు ఎత్తిచూపుతున్నారు. తీవ్రమైన వేడిమి కారణంగా అనేక మంది ప్రజలు, ముఖ్యంగా నిస్సహాయులైన పశువులు వడదెబ్బతో చనిపోతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఈ పరిస్థితి మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుందని కొందరు సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల నిరసనలు ఉధృతమవడంతో, మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకుడు ప్రదీప్ జైన్ కూడా ఆందోళనకారులతో కలిసి స్థానిక విద్యుత్ పంపిణీ చీఫ్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సమ స్యపై స్పందించిన అధికారి, అధిక లోడ్ కారణంగానే ఈ సంక్షోభం ఏర్పడిందని అంగీ కరించారు. త్వరలో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని హామీ ఇచ్చారు.

## ఆ విషయంపై దమ్ముంటే లేఖ రాయాలి..



**హైదరాబాద్:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ స్పందించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై న్యాయస్థానం తీర్పు తమకు అనుకూలంగా ఇచ్చినట్లు, తామంతా నీతిమంతులైనట్లు చెప్పేందుకు కేటీఆర్ ప్రయత్ని స్తున్నారని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్ లో మీడియాతో మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాగం జనార్ధన్ రెడ్డి ఈ పథకంపై కోర్టులో కేసు వేశారని గుర్తుచేశారు మహేష్‌కుమార్ గౌడ్.ఆయన పూర్తి ఆధారాలతో ఆ రోజు న్యాయస్థానంలో కేసు వేశారని మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నాగం జనార్ధన్ రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని ఆ కేసును నీరుగార్చేలా, వీగిపోయేలా వ్యవహరించారని ధ్వజమెత్తారు. నాగం జనార్ధన్ రెడ్డి ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్నారని.. అలాంటిది కేసీఆర్‌పై ఎలా కొట్లాడతారని ప్రశ్నించారు. తామంతా నీతిమంతులమని, బీఆర్ఎస్ హయాంలో చేసిన అవినీతి మాయమైనట్లు కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

## పాక్ చీప్ ట్రిక్స్ పై ఇండియన్ ఆర్మీ కీలక విషయాలు

**ఢిల్లీ:**పాకిస్థాన్ ఏ విషయంలోనూ భారత్ తో సరితూగదని.. అసలు కాస్తైనా సారూప్యత లేదని అంటారు.. ఈ విషయాన్ని పాక్ ఎలాంటి పరిస్థితుల్లో అయినా నిరూపిస్తూనే ఉంటుంది! ఈ క్రమంలో తాజాగా ఆపరేషన్ సిందూర్ వేళ భారత్ పై ప్రయోగించిన డ్రోన్లకు సంబంధించిన ఓ "చీప్" ట్రిక్స్ వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇండియన్ ఆర్మీ ఈ విషయాలు వెల్లడించింది.అవును... ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలను ఉక్కిరిబిక్కిరి చేసేలా వందల కొద్దీ డ్రోన్లను పాకిస్థాన్ ప్రయోగించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ వద్ద అన్ని వేళ డ్రోన్లు ఉన్నాయా అనే చర్చ తెరపైకి వచ్చింది. అయితే.. అందులో కొన్ని చాలా చీప్ వి అని, కొన్నింటికి కనీసం కెమెరా కూడా లేదని భారత ఆర్మీ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించింది.ఈ సందర్భంగా.. భారత్ పైకి ప్రయోగించిన డ్రోన్లలో పలు నిఘా, సాయుధ డ్రోన్లు ఉన్నాయని.. భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల గురించి తెలుసుకోవడానికి, వ్యవస్థలో లోపాలు అంచనావేయడానికి, సైనిక సామాగ్రిని మ్యాపింగ్ చేయడమే ప్రధాన ఉద్దేశ్యంగా ఈ పనికి పూనుకుందని.. అత్యంత చౌకబారు డ్రోన్లను భారత




గగనతల రక్షణ వ్యవస్థలపైకి పంపిందని చెబుతున్నారు. ఇలా చౌకబారు డ్రోన్లను వందల సంఖ్యలో భారత్ పైకి ప్రయోగించిన నేపథ్యంలో... అసలు వీటిని ఎక్కడినుంచి కొనుగోలు చేశారో తెలుసుకొనే అంశంపై అధికారులు దృష్టి పెట్టారని తెలుస్తోంది. వీటి శకలాలను భారత రక్షణ దళాలు సేకరిస్తుండగా.. వాటిలో కొన్ని అస్సలు చెక్కు చెదరలేదని.. అందులో చాలా వరకూ అత్యంత చీప్ వని అంటున్నారు.ఈ సందర్భంగా స్పందించిన ఇండియన్ ఆర్మీకి చెందిన ఎయిర్ డిఫెన్స్ విభాగం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సుమెర్ డికున్హా.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ సుమారు 800 నుంచి 1000 వరకూ డ్రోన్లు వాడిందని.. వీటిలో చాలావాటిని ఇండియన్ ఎయిర్ గన్స్, సిస్టమ్స్ ధ్వంసం చేశాయని.. వందల సంఖ్యలో వీటి శకలాలు ఆర్మీకి లభ్యమయ్యాయని అన్నారు.కాగా... ఇప్పటికే పాకిస్థాన్ వాడిన చీప్ డ్రోన్స్ పై కాంగ్రెస్ పలు ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తాజాగా ఈ విషయాలపై మాట్లాడిన మహారాష్ట్ర కాంగ్రెస్ నేత విజయ్ వాడిట్టివా.. ఘర్షణ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు.. చైనా తయారు చేసినవని.. వాటి ధర ఒక్కొక్కటీ రూ.15వేలు మాత్రమే అని తెలిపారు. అయితే.. అలాంటి చీప్ డ్రోన్లను నేలకూల్చేందుకు కేంద్రం మాత్రం రూ.15లక్షల విలువైన క్షిపణులను ఎందుకు వినియోగించిందని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మనకు జరిగిన నష్టం గురించి ప్రభుత్వం వివరణ ఇవ్వాలని అన్నారు. ఆ బాధ్యత కేంద్రంపై ఉందని స్పష్టం చేశారు.

## మావోయిస్టు కొత్త దళపతి తెలంగాణ దళిత వ్యక్తి



**ఢిల్లీ:**దళపతి లేని దళంగా మిగిలిన మావోయిస్టులను ఇకమీదట నడిపించేది ఎవరు? వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బల నుంచి మళ్లీ కోలుకునేలా చేసేది ఎవరు? మునుపటి వైభవం సాధించగలిగేలా చేసేది ఎవరు? అసలు కొత్త సారథి ఎవరు? అంటే ఈ ప్రశ్నలకు సూటిగా సమాధానాలు చెప్పలేని పరిస్థితి. కొన్ని నెలలుగా ఆపరేషన్ కగార్ లో చిక్కుకున్న మావోయిస్టులు.. వందల సంఖ్యలో నేతలు, క్యాడర్ ను కోల్పోయారు. ఇదే పెద్ద దెబ్బ అనుకుంటే.. బుధవారం ఏకంగా కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావునే కోల్పోయారు. ఇది పూడ్చలేని నష్టం అనడంలో సందేహం లేదు. మరి కేశవరావు వారసుడు ఎవరు?70 ఏళ్ల కేశవరావు తెలుగు వ్యక్తి. 2004లో మావోయిస్టు పార్టీ? ఏర్పాటైంది. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి చాలాకాలం పాటు అధిపతిగా ఉన్నారు. 2018లో వైదొలగారు. తాజాగా మరణించిన కేశవరావు కూడా పార్టీ చీఫ్‌గానే ఉన్నారు. మరి ఈయన స్థానంలో వచ్చేవారూ తెలుగువారే అని చెబుతున్నారు. వారు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ సోనుగా పేర్కొంటున్నారు. తిరుపతి సెంట్రల్ మిలిటరీ కమిషన్ చీఫ్. మావోయిస్టు పార్టీ సాయుధ విభాగం ఇది. వేణుగోపాలరావు పార్టీ సైద్ధాంతిక విభాగం బాధ్యతలు చూస్తున్నారు.తిరుపతి దళిత వర్గం వారు. వేణుగోపాలరావు అగ్ర వర్ణం వారు. 2011లో చనిపోయిన మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావుకు సోదరుడు కూడా. అయితే, 622 ఏళ్ల తిరుపతి, 70 ఏళ్ల వేణుగోపాల్ ఇద్దరిదీ తెలంగాణనే. తిరుపతి పార్టీ చీఫ్ అయితే దళితులతో పాటు.. ఆదివాసీల్లోకి చొచ్చుకెళ్లి ఆకర్షించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. పార్టీలో మల్లోజుల, నంబాల తర్వాతి తరం నాయకులు తిరుపతి, వేణుగోపాల్‌లు. ఇప్పుడు పెద్ద నాయకులను కోల్పోయిన పరిస్థితుల్లో వీరిలో ఒకరికి చాన్స్ ఉంటుంది.ఉమ్మడి కరీంనగర్‌లోని జగిత్యాలలో పుట్టిన తిరుపతి, పెద్దపల్లిలో జన్మించిన వేణుగోపాల్‌లు అంచలంచెలుగా మావోయిస్టు పార్టీలో ఎదిగారు. వేణుగోపాల్ అభ్యర్థిత్వం పట్ల పార్టీలో సీని యర్లు మొగ్గుచూపుతున్నారని అంటున్నారు. కోటేశ్వరరావు సోదరుడు కావడంతో ఈయనకు కాస్త మొగ్గు ఉంది. ఈ నేపథ్యంలో సాయుధ విభాగ నాయకుడైన తిరుపతికి పగ్గాలు ఇస్తారా? లేక సైద్ధాంతిక విభాగం చూస్తున్న వేణుగోపాల్‌కు అవ కాశం ఇస్తారా? అన్నది చూడాలి. హోదా కాకున్నా.. కొన్ని అంశాల్లో వేణుగోపాల్‌ను మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం పెద్ద లీడర్‌గా పరిగణిస్తున్నారు. పార్టీ చీఫ్ స్థానాన్ని భర్తీ చేస్తా రని ఆశిస్తున్నారు.పెద్ద నాయకత్వాన్ని కోల్పోయిన నేపథ్యంలో మావోయిస్టు పార్టీ తదుపరి అడుగులపై కన్నేశాయి.


## టెక్నాలజీతో దర్శనం యాంటీ డ్రోన్ సిస్టంతో ఆలయ రక్షణ

**తిరుమల:**తిరుమల ఆలయంలో భద్రత, భక్తులకు మెరుగైన సేవలు అందజేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్లు ఎగరకుండా నిరోధించడానికి యాంటీ డ్రోన్ సిస్టం వాడాలని తాజాగా నిర్వహించిన పాలక మండలి సమావేశంలో తీర్మానించారు. అదేవిధంగా భక్తులకు మెరుగైన దర్శనం కల్పించడంలో భాగంగా %ూ×% టెక్నాలజీ వాడాలని నిర్ణయించారు. ఇందుకోసం గూగుల్ తో ఒప్పందం కుర్చుకున్నట్లు ఈవో శ్యామలరావు వెల్లడించారు.
కలియుగ వైకుంఠంగా ప్రఖ్యాతి గాంచిన తిరుమల శ్రీవారి క్షేత్రంలో భక్తుల రద్దీ నిర్వహణకు టెక్నాలజీ వాడాలని టీటీడీ పాలక మండలి చైర్మన్ బీఆర్ నాయుడు భావిస్తున్నారు. ఆయన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే %ూ×% టెక్నాలజీ వాడుకుని దర్శనాల సమయం తగ్గించే అవకాశాలను పరిశీలించారు. గత ఏడాది డిసెంబరులో ప్రయోగాత్మకంగా దీన్ని అమలు చేశారు. ఏఐ ద్వారా రెండు గంటల్లోనే దర్శనం చేసుకునే అవకాశం ఉందని గుర్తించారు. అయితే మెరుగైన



సేవలతో పాటు సాంకేతికంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడటంలో భాగంగా %ూ×% సాంకేతికతను మరింత మెరుగైన విధంగా తయారు చేయించాలని భావించారు. గూగుల్ తోపాటు భారతీయ టెక్ దిగ్గజం టీసీఎస్ ఈ అంశమై ప్రాజెక్టును సిద్ధం చేస్తోంది.శ్రీవారి దర్శనంతోపాటు గదుల కేటాయింపు, టికెట్ల విక్రయం టోకెన్ల జారీలో మోసాలను నియంత్రించడానికి టెక్నాలజీ సహకారం తీసుకోవాలని నిర్ణయించినట్లు ఈవో తెలిపారు. భక్తులకు ముఖ గుర్తింపు ద్వారా దర్శనాలకు అనుమతించడం ఇందులో ప్రధానమైనదిగా చెబుతున్నారు. ముందుగా ఫేస్ రికగ్నిషన్ తీసుకుని దర్శనం స్లాట్ కేటాయించడం ద్వారా భక్తులు వేగంగా దర్శనాలు చేసుకునే అవకాశం ఉంటుందని అంటున్నారు. అదేవిధంగా క్యూలైన్లు, కంపార్ట్మెంట్లు, ఇతర కీలక ప్రాంతాల్లో భక్తుల ఫేస్ రికగ్నిషన్ ద్వారా మెరుగైన సేవలు అందజేయొచ్చని చెబుతున్నారు.అంతేకాకుండా ద్వారా శక్తిమంతమైన కెమెరాలు రియల్ టైమ్ ఫేసియల్ డిటెక్షన్ తోపాటు యాత్రికుల కదలికలను ట్రాక్ చేస్తాయి. ఎక్కడైనా జన సమూహం ఎక్కువగా ఉంటే అందుకు గల కారణాలను చిటికెలోనే యంత్రాంగానికి తెలిసిపోతుంది. దీనివల్ల రద్దీ నియంత్రణను సమర్థంగా నిర్వహించవచ్చని చెబుతున్నారు. క్యూలైన్ కదిలే సమయంతో తదుపరి దర్శనాలకు ఎంత సమయం పడుతుంది. కచ్చితంగా ఏ సమయంలో క్యూలైన్ లోకి రావాలనేది రియల్ టైమ్ లో తెలియజేస్తుందని అంటున్నారు. దీనివల్ల భక్తులు తమ యాత్ర ప్రణాళికలను ఎప్పటి కప్పుడు మెరుగుపరుచుకోవచ్చని చెబుతున్నారు.

## వాషింగ్టన్ డీసీకి రెట్టింపు సైజు అంటార్కిటికా మంచుకొండ కరిగిపోతోంది



**అంటార్కిటికా:**అంటార్కిటికా నుంచి విడిపోయి కొన్ని నెలలుగా సముద్రంలో తేలుతూ ఒకే చోట చిక్కుకుపోయిన ఒక భారీ మంచుకొండ (ఐస్‌బర్గ్) ఇప్పుడు నెమ్మదిగా కరిగిపోవడం మొదలుపెట్టింది. ప్రస్తుతం సముద్రంలో ఉన్న మంచుకొండలన్నింటిలో ఇదే అతిపెద్దది. అయితే, సముద్రపు అలలు, వాతావరణంలో మార్పులు, వేడిమి ప్రభావంతో దీని అంచులు కరిగిపో తున్నాయి. ఈ మంచుకొండ పేరు ఏ-23ఏ నాసాకు చెందిన 'ఆక్వా' ఉపగ్రహంలోని (మోడరేట్ రెజల్యూషన్ ఇమేజింగ్ స్పెక్ట్రోరేడియోమీటర్) మే 3, 2025న ఈ మంచుకొండ చిత్రాన్ని తీసింది. ఈ భారీ మంచుకొండ దక్షిణ అట్లాంటిక్ మహాసముద్రంలో ఉన్న సౌత్ జార్జియా దీవికి 100 కిలోమీటర్ల (60 మైళ్లు) దూరంలో చిక్కుకుపోయింది. ఇది అంటార్కిటిక్ ద్వీపకల్పానికి ఈశాన్యంగా, దక్షిణ అమెరికా చివరకు తూర్పున ఉన్న ఒక మారుమూల దీవుల సమూహం.ఈ మంచుకొండ అడుగుభాగం సౌత్ జార్జియా చుట్టూ ఉన్న సముద్రం కింద ఉండే ఒక చిన్న షెల్ఫ్ (పొర)పై ఇరుక్కుపోయిందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గతంలో కూడా అంటార్కిటికా నుంచి ఉత్తరం వైపు వెళ్లే చాలా మంచుకొండలు ఈ ప్రాంతంలోనే చిక్కుకుపోయాయి. ఉపగ్రహ చిత్రాల ప్రకారం, ఈ మంచుకొండ 2025 మార్చి ప్రారంభం నుంచి ఒకే చోట కదలకుండా ఉంది.దాని స్థానం మారకపోయినా ఈ మంచుకొండ ఉపరితల విస్తీర్ణం కేవలం రెండు నెలల్లో గణనీయంగా తగ్గిపోయింది. అమెరికా నేషనల్ ఐస్ సెంటర్ డేటా ప్రకారం.. మార్చి 6 నుంచి మే 3 మధ్య మంచుకొండ 360 చదరపు కిలోమీటర్ల (140 చదరపు మైళ్లు) విస్తీర్ణం కోల్పోయింది. ఇది అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీకి దాదాపు రెట్టింపు పరిమాణం.. అంటే ఎంత వేగంగా కరిగిపోతోందో అర్థం చేసుకోవచ్చు.ప్రధాన మంచుకొండ చుట్టూ వేల సంఖ్యలో చిన్న చిన్న మంచు ముక్కలు సముద్ర ఉపరితలంపై తేలుతున్నాయి. ఇవి చిత్రంలో చిన్నవిగా కనిపించినా, వాటిలో చాలా వరకు కనీసం ఒక కిలోమీటరు వెడల్పు ఉంటాయని అంచనా. ఇవి ఓడలకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఏప్రిల్ మధ్యలో దక్షిణ భాగం నుండి విడిపోయిన ఒక పెద్ద ముక్కకు పేరు కూడా పెట్టింది.ఈ మంచుకొండ 1986లో అంటార్కిటికాలోని ఫిల్చ్‌నర్ ఐస్ షెల్ఫ్ నుంచి విడిపోయింది. అప్పటి నుంచి ఇది సముద్రంలో తేలుతూ వస్తోంది. 2024లో ఇది డ్రేక్ ప్యాసేజ్ ఒక వలయంలా తిరిగినప్పుడు కూడా కొంత మంచును కోల్పోయింది. అయితే, ఇప్పుడు ఇది మరింత పెళుసుగా మారుతోందని సంకేతాలు కనిపిస్తున్నాయి. దాని ఉత్తర భాగంలో కనిపించే మంచు శిథిలాల పొర, కొన్ని రోజులుగా ఉన్న వెచ్చని, ఎండ వాతావరణం వల్ల అకస్మాత్తుగా జరిగిన "ఎడ్జ్ వేస్టింగ్" (అంచులు కరిగిపోవడం) ప్రక్రియకు నిదర్శనం. దాదాపు అక్షాంశం వద్ద ఉన్న ఈ మంచుకొండ, అంటార్కిటికా చుట్టూ ఉండే అత్యంత చల్లని నీటి ప్రాంతం నుంచి బయటపడి, ఇప్పుడు వెచ్చని నీటిలోకి ప్రవేశించింది. దీనివల్లే వేగంగా కరిగిపోతోంది.

## గంటకు 24,150 కి.మీ వేగం అమెరికా అణు క్షిపణి

**అమెరికా:**ఫ్యూచర్ లో అమెరికా గగనతలంలోకి ఏ క్షిపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా గోల్డెన్ డోమ్ అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థను నిర్మించేందుకు అమెరికా శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో తాజాగా అత్యంత పవర్ ఫుల్ ఖండాంతర అణు క్షిపణి మినిట్ మ్యాన్-3 ని పరీక్షించింది. దీని ప్రత్యేకతలు సంచనలంగా మారాయి .అవును... దేశవ్యాప్తంగా క్షిపణి రక్షణ వ్యవస్థ గోల్డెన్ డోమ్ కోసం ట్రంప్ ప్రణాళిక చేస్తున్న సమయంలో.. అమెరికా వైమానిక దళం అణ్వాయుధ సామర్థ్యం గల ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి (ఐసీబీఎం) మినిట్ మ్యాన్-3ని ప్రయోగించింది. కాలిఫోర్నియాలోని వాండెన్ బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి దీన్ని ప్రయోగించింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది.ఈ పరీక్షపై స్పందించిన అమెరికా గ్లోబల్ స్ట్రైక్



కమాండ్ జనరల్ థామస్ బుస్సెరీ... ఈ ఐసీబీఎం పరీక్ష అమెరికా సన్నద్ధతకు, శక్తికి చిహ్నమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలకు, ఈ పరీక్షకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఇది రెగ్యులర్ ప్రక్రియలో భాగమని స్పష్టం చేశారు.ఈ మినిట్ మ్యాన్-3లో అత్యంత శక్తివంతమైన మార్క్-21 రీఎంట్రీ వెహికల్ ఉంటుంది. దీనిలో న్యూక్లియర్ పేలోడ్ ను అమర్చవచ్చు. గత ఏడాది నవంబర్ లో ట్రంప్ విజయానికి ముందు కూడా దీన్ని ఒకసారి పరీక్షించారు. ఎన్నో ప్రత్యేకతలు ఉన్న ఈ మినిట్ మ్యాన్-3 ని అమెరికా వాయుసేన అత్యంత నమ్మక మైన క్షిపణిగా భావిస్తోంది.ఇక ఈ క్షిపణి ప్రత్యేకతల విషయానికొస్తే ఇది గంటకు 15,000 మైళ్లు (24,140 కి.మీ) వేగంతో.. 4,200 మైళ్లు (6,760 కి.మీ) ప్రయాణించింది. చివరికి మార్షల్ ఐల్యాండ్స్ లోని అమెరికా స్పేస్ అండ్ మిసైల్ డిఫెన్స్ కమాండ్ కు చెందిన బాలిస్టిక్ డిఫెన్స్ టెస్ట్ ప్రదేశానికి చేరింది. ఇలాంటి అమెరికా వద్ద సుమారు 400 వరకూ ఉన్నట్లు చెబుతారు!అంత కచ్చితమైన చెబుతారు.

## అరుదైన రికార్డు, అంతకంటే పెద్ద వివాదం జెనాన్ గ్యాస్



**అమెరికా:బ్రిటన్:**ఎవరెస్ట్ ఎక్కడం అంటే ఆషామాషీ కాదు. వారాల పాటు సాగే క్లిష్టమైన ప్రక్రియ అది. ప్రాణం పణంగా పెట్టి, శరీరాన్ని ఆ వాతావరణానికి అల వాటు చేసుకుంటూ నెమ్మదిగా ముందుకు సాగాలి. కానీ, ఇప్పుడు ఓ నలుగురు బ్రిటిష్ మాజీ స్పెషల్ ఫోర్సెస్ సైనికులు సరికొత్త చరిత్ర సృష్టించారు. కేవలం ఐదు రోజుల్లోనే ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకొని రికార్డు బద్దలు కొట్టారు. అయితే ఈ అసాధారణ విజయం వెనుక జెనాన్ గ్యాస్ అనే ఒక వివాదాస్పద పద్ధతి ఉందని తెలిసి, పర్వతారోహణ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.వీరి బృందంలో ఒక బ్రిటన్ ప్రభుత్వ మంత్రి కూడా ఉన్నారు. ఈ బృందం బుధవారం ఉదయం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించింది. సాధారణంగా పర్వతారోహకులు ఎవరెస్ట్ ఎక్కడానికి ఆరు నుంచి ఎనిమిది వారాల సమయం తీసుకుంటారు. ఈ సమయంలో వారు తమ శరీరాన్ని తక్కువ ఆక్సిజన్ స్థాయిలకు అలవాటు పరుచుకుంటారు. దీన్నే 'అక్లైమటైజేషన్' అంటారు. కానీ ఈ బ్రిటిష్ బృందం, శిఖరాన్ని ఐదు రోజుల్లోనే చేరుకోగలిగింది. దీనికి ప్రధాన కారణం, ఎత్తులో తక్కువ ఆక్సిజన్‌కు ముందుగానే అలవాటు పడేందుకు వారికి జెనాన్ గ్యాస్ ఉపయోగించడం అని నిర్వాహకులు చెబుతున్నారు. జెనాన్ గ్యాస్ వాడకంపై శాస్త్రీయంగా ఇంకా స్పష్టత లేదు. కొందరు పరిశోధకులు జెనాన్ గ్యాస్ 'ఎరిత్రోపోయిటిన్' అనే ప్రొటీన్ ఉత్పత్తిని పెంచుతుందని అంటున్నారు. ఈ ప్రొటీన్ హైపోక్సియా (శరీరానికి తగినంత ఆక్సిజన్ అందకపోవడం)తో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచుతుందని, తద్వారా శరీరంలో ఆక్సిజన్ రవాణా మెరుగుపడుతుందని వారి వాదన. అయితే, దీనిపై మరింత లోతైన అధ్యయనాలు అవసరమని చాలా మంది శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఇదే ఇప్పుడు వివాదానికి దారితీస్తోంది. చాలా మంది పర్వతారోహణ నిపుణులు, జెనాన్ గ్యాస్ వాడకాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. "ప్రస్తుత శాస్త్రీయ ఆధారాల ప్రకారం, జెనాన్ పీల్చడం వల్ల పర్వతాలపై పనితీరు మెరుగుపడుతుందని ఎటువంటి ఆధారాలు లేవు, తప్పుగా వాడితే అది ప్రమాదకరం" అని ఇంటర్నేషనల్ క్లైంబింగ్ అండ్ మౌంటెనీరింగ్ ఫెడరేషన్ జనవరిలో ఒక ప్రకటనలో హెచ్చరించింది.

## జ్యోతి మల్హోత్రాకు ఉగ్రవాదులతో సంబంధంపై పోలీసులు క్లారిటీ



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం జరిగిన పలు పరిణామాల్లో ఇటీవల యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ కు గూఢచర్యం చేస్తూ అరెస్టైన ఆమెపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆమెను విచారిస్తోన్న హర్యానా పోలీసులు పలు సంచలన విషయాలు వెల్లడించారు. ఆమెకు ఉగ్రవాదులతో సంబంధాలపైనా స్పష్టత ఇచ్చారు.అవును... పాక్ కు గూఢచర్యం చేస్తూ అరెస్టైన యూట్యూబర్ జ్యోతిపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు ఆమెకు ఉగ్రవాదుల్తో సంబంధం ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని.. ఇదే సమయంలో సాయుధ దళాల గురించి కూడా ఆమెకు అవగాహన లేదని.. అయితే, ఆమె మాట్లాడుతున్నవారిలో పాక్ గూఢచర్య సంస్థకు చెందినవారు ఉన్నారని హిస్సార్ ఎస్పీ వెల్లడించారు!ఇలా ఆమె మాట్లాడుతున్న వారిలో పాకిస్థాన్ గూఢచర్య సంస్థకు చెందినవారు ఉన్నారని తెలిసినప్పటికీ.. ఆమె వారితో సంప్రదింపులు కొనసాగించారని.. అయితే ఉగ్రవాదులతో ఆమెకు సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకూ ఎలాంటి ఆధారాలను తాము గుర్తించలేదని.. ఉగ్ర కార్యకలాపాల్లో ఆమె పాలుపంచుకున్నట్లు సాక్ష్యాలు లేవని.. మన సాయుధ దళాల ప్లాన్స్ గురించి ఆమెకు అవగాహన ఉన్నట్లు అన్పిపించడం లేదని ఎస్పీ తెలిపారు.ఇదే సమయంలో... పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులను పెళ్లి చేసుకోవాలనుకున్నట్లు గానీ, మతం మార్చుకోవాలని అనుకున్నట్లు గానీ కన్ ఫాం చేసే ఆధారాలు తమకు ఏమీ దొరకలేదని ఎస్పీ పేర్కొన్నారు. ఇదే సమయంలో.. ఆమె డైరీ గురించి మీడియాలో వస్తున్న కథనాలపైనా ఎస్పీ స్పందించారు. ఇందులో భాగంగా.. ఆమె డైరీలోని కొన్ని పేజీలు అంటూ మీడియాలో వార్తలు వస్తున్నాయని.. అయితే, అలాంటి డైరీని తామేమీ స్వాధీనం చేసుకోలేదని తెలిపారు.తమ దగ్గర ఆమెకు సంబంధించిన ఎలాంటి డైరీ లేదు కానీ... ఆమెకు చెందిన ఒక ల్యాప్ టాప్, మూడు ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను మాత్రం స్వాధీనం చేసుకున్నామని.. ప్రస్తుతం వాటిని ల్యాబ్ కు పంపించామని ఎస్పీ వెల్లడించారు.

## 'పహల్గాం'కు సరిగ్గా నెల ప్రస్తుతం ఎన్ఐఏ ఏమి చేస్తుందంటే



**ఢిల్లీ:** ఏప్రిల్ 22.. సరిగ్గా నెల రోజుల క్రితం జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలోని బైసరన్ లోయలో ప్రశాంత వాతావారణంలో ఆహ్లాదంగా గడుతుపుతున్న పర్యాటకులపై.. ఏకే 47 చేతబట్టిన ఉగ్రమూకలు విరుచుకుపడ్డాయి. మతం పేరు అడిగి మరీ మగవారిపైకి తుపాకులు ఎక్కుపెట్టాయి.. విచక్షణారహితంగా కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో 26 మంది మరణించారు. అది జరిగిన నెల రోజులు అయ్యింది!అసలు ఏమాత్రం ఊహించని ఈ ఘటనతో యావత్ భారతదేశంతో పాటు ప్రపంచమూ ఉలిక్కిపడింది. ఈ ఘటనను ప్రపంచదేశాలు ఖండించాయి. మరోపక్క ఈ ఘటన అనంతరం ప్రతీ భారతీయుడు ప్రతీకారంతో రగిలిపోయారు! దీంతో... ఆ ఘటన జరిగిన సుమారు రెండు వారాల తర్వాత భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్రమూకలను, వారికి ఆశ్రయం ఇచ్చి ఆదరిస్తున్న పాక్ ను వణికించేసింది.ఈ ఆపరేషన్ లో 9 ఉగ్రస్థావరాలు నేలమట్టం అవ్వగా.. దాదాపు 100 మంది ఉగ్రవాదులు నాశనమయ్యారు. దీంతో... భారత్ పై పాక్ ప్రతీకారచర్యలకు ఉపక్రమించింది. దీంతో... పాక్ కు భారత్ గట్టిగా బుద్ధిచెప్పింది. పాకిస్థాన్ నడిబొడ్డున డ్రోన్లు, మిస్సైళ్లతో దాడి చేసింది. పాక్ అణ్వాయుధ స్థావరం జస్ట్ మిస్ అనే కామెంట్లు వినిపించాయి. దీంతో.. కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చింది!ఆ సంగతి అలా ఉంటే... ఈ దాడి జరిగిన అనంతరం జమ్మూకశ్మీర్ పోలీసుల నుంచి ఫిర్యాదు అందుకున్న ఎన్ఐఏ... ప్రస్తుతం సాక్ష్యులను విచారిస్తోంది. ఈ పహల్గాం దాడిలో కనీసం ఐదుగురు ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

## బీఆర్ఎస్‌లో ముసలం తారాస్థాయికి చేరింది..



**హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌లో ముసలం తారాస్థాయికి చేరిందని అన్నారు. కవిత రాసిన లేఖతో లుకలుకలు బయటపడ్డాయని చెప్పారు. బీజేపీతో బీఆర్ఎస్ కలిసి పనిచేస్తోందని తాము చాలాకాలంగా చెబుతున్న మాటలను కవిత సమర్థించారని అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారని కవిత చెప్పకనే చెప్పిందన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. బీజేపీపైన పల్లెతు మాట మాట్లాడకుండా కేసీఆర్ వ్యవహరించిన తీరును కవిత కడిగి పారేసిందని అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకోబోతున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ బలహీనపడటం వల్లనే బీజేపీతో పొత్తుకు ప్రయత్నిస్తున్నట్లు కవిత అంగీకరించారని ఆది శ్రీనివాస్ చెప్పారుకవిత పచ్చి నిజాలు మాట్లాడారు..'కవిత పచ్చి నిజాలు చెప్పారని.. మేం చాలా కాలంగా చెబుతున్నాం. బీఆర్ఎస్‌లో కేసీఆర్ నియంతృ త్వ వైఖరీని కూడా కవిత నిలదీశారు. పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేసీఆర్ ఒక్కరే ప్రసంగించడాన్ని ఆమె ప్రశ్నించారు. కేసీఆర్ వైఖరీని ఆయన కూతురే తప్పుపడుతోంది. ఇక ప్రజలకు వాళ్లేమీ సమాధానం చెబుతారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని కవిత తేల్చి చెప్పింది. పార్టీ నాయకులను కలవకుండా ఏకపక్ష పోకడలకు పోతున్నారని ఆమె చెప్పారు. కవిత లేఖపైన బీఆర్ఎస్ నాయకత్వం స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలి. మా సీఎం రేవంత్ రెడ్డి మీద ఒంటి కాలిపైన లేస్తున్న కేటీఆర్ ముందు తన చెల్లికి సమాధానం చెప్పాలి' అని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# మరో ఐదు రోజులు భారీ వర్షాలు ఈ ప్రాంతాలకు బిగ్ అలర్ట్

**హైదరాబాద్:**తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచి కొడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోకి వచ్చే నెల తొలి వారంలో రుతుపవనాలు ప్రవేశించనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రుతుపవనాలు, అల్ప పీడనం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కుండపోత కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ లో రికార్డు స్థాయిలో వర్షం నమోదైంది.కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతా వరణ శాఖ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ కు రెడ్ అలర్ట్ జారీ అయింది. బుధవారం రాత్రి మూడు గంటల పాటు దంచి కొట్టింది. కుండపోత వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ వర్షపు నీటిలో చిక్కుకున్నాయి. రహదారులపైకి



నీరు చేరి వాహనాల రాకపోకలకు అనేక చోట్ల అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు రాత్రంతా జాగారం చేస్తూ గడిపారు. పలు చోట్ల విద్యుత్తు సౌకర్యం లేక అవస్థలు పడ్డారు.హైదరాబాద్ లో అత్యధిక వర్షపాతం నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పలుచోట్ల చెట్లు, విద్యుత్తు స్థంభాలు కూడా నేలకొరిగాయి. ద్రోణితో పాటు ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. 30 నిమిషాల వ్యవధిలో సర్కిల్?7 లోని బండ్లగూడలో 87.3 మి.మీ., అస్మాన్‌ఘడ్‌లో 82.5, మలక్‌పేటలో 82.3, సరూర్‌నగర్‌లో 77.8, ముసారాంబాగ్‌లో 75.8, ఎల్బీనగర్‌లో 69.0, చంపాపేటలో 66.3, హిమాయత్‌నగర్‌లో 61.0 మి.మీ. వర్షం పడింది. చాదర్‌ఘాట్ ఆర్‌యూబీ కింద వరద ప్రవహించడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. నేడు కూడా భారీ వర్షం పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.రానున్న మూడు రోజుల పాటు కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాలపై ఎప్పటికప్పుడూ సమీక్షలు జరుపుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్లపై నీరు, విద్యుత్ అంతరాయం వంటి సమస్యలను వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# చరిత్ర సృష్టించిన భారత్ బయోటెక్ మహమ్మారి అంతానికి మరో వ్యాక్సిన్

**హైదరాబాద్:**హైదరాబాద్ లోని ప్రముఖ వ్యాక్సిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ మరోసారి చరిత్ర సృష్టించింది. ఇప్పటికే కొవిడ్-19 వైరస్ కొవాగ్జిన్ టీకాను తీసుకొచ్చింది. భారత్ తోపాటు ప్రపంచ దేశాలకు సరఫరా చేసి ఔరా అనిపించింది. కొవాగ్జిన్ తో పాటు.. హెచ్1ఎన్1 వైరస్ కు టీకా, డెంగ్యూ, రోటా వైరస్, జపనీస్ ఎన్ సెఫలైటిస్, రేబీస్, టైఫాయిడ్.. లాంటి వ్యాధులకు టీకాలు అభివృద్ధి చేసింది. ప్రపంచ దేశాల వ్యాక్సిన్ తయారీ సంస్థలకు భారత్ బయోటెక్ దిక్సూచిగా నిలిచింది. అయితే తాజాగా మరో అరుదైన ఘనత సాధించింది భారత్ బయోటెక్.?హైదరాబాద్ కు ప్రఖ్యాత వ్యాక్సిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ మరోసారి చరిత్ర సృష్టించింది. కలరా నియంత్రణ కోసం సంస్థ కొత్తగా హిల్ కాల్ అనే టీకాను అభివృద్ధి చేసింది. తాజాగా ఈ వ్యాక్సిన్ మూడో దశ క్లినికల్ పరీక్షలు విజయవంతం అయ్యాయి. దీంతో త్వరలోనే ఈ హిల్ కాల్ వ్యాక్సిన్ మార్కెట్ లోకి రానుంది.కలరా నియంత్రణ కోసం హిల్ కాల్ అనే కొత్త వ్యాక్సిన్ ను అభివృద్ధి చేసింది భారత్ బయోటెక్. ఈ టీకా మూడో దశ క్లినికల్ పరీక్షల్లో సక్సెస్ అయింది. కలరాను వ్యాప్తి చేసే ఒగావా, ఇనబా సెరో టైప్ బ్యాక్టీరియాలను నియంత్రించడంలో ఈ టీకా సమర్థవంతంగా పనిచేసినట్లు క్లినికల్ ట్రయల్స్ లో తేలిందని భారత్ బయోటెక్ సంస్థ పరిశోధకులు తెలిపారు.కలరాను నియంత్రించే హిల్ కాల్ టీకా ప్రత్యేకత ఏంటంటే.. నోటి ద్వారా తీసుకునే కలరా టీకా(ఓరల్ కలరా వ్యాక్సిన్)ఇది. ఈ వ్యాక్సిన్ ద్వారా కలరా మహమ్మారి నుంచి పెద్దలు, పిల్లలను కాపాడుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కలరా వ్యాధిని హిల్ కాల్ టీకా ద్వారా అదుపు చేయొచ్చని భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్




డాక్టర్ కృష్ణ ఎల్ల తాజాగా వివరించారు.

# ఆ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ ఛైర్మన్



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరిసిపోతోంది. మంగళవారం నాడు 80,964 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 32,125 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.24 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. అళ్వార్ ట్యాంక్ గెస్ట్ హౌస్ వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 15 నుంచి 17 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.తిరుమలలో హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తిరుమలలో వెలిసిన జాపాలి శ్రీ ఆంజనేయ స్వామి వారికి టీటీడీ తరఫున ఛైర్మన్ బీఆర్ నాయుడు పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.తొలుత- ఆలయం వద్దకు చేరుకున్న ఛైర్మన కు అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వాగతం పలికారు. జాపాలి ఆంజనేయస్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారికి ప్రత్యేకం పూజలు నిర్వహించిన అనంతరం సింధూర వస్త్రంతో ఆయనను సత్కరించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ హనుమజ్జయంతి రోజున జాపాలి హనుమాన్ కు టీటీడీ తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. దాన్ని ఈ సంవత్సరం కూడా కొనసాగించామని చెప్పారు. భక్తులందరికీ హనుమంతుని అనుగ్రహం కలగాలని ప్రార్థించినట్లు తెలియజేశారు.టీటీడీ పరిధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎదురు ఆంజనేయ స్వామి ఆలయం, జీటీ ఆలయం, మఠం ఆంజనేయ స్వామి ఆలయం, గాంధీ రోడ్, అభయ ఆంజనేయ స్వామి ఆలయం, ఓల్డ్ హుజూర్ ఆఫీస్,, శ్రీ భక్త ఆంజనేయ స్వామివారి ఆలయం, అలిపిరి శ్రీపాదాల మండపంలల్లో ఈ వేడుకలు జరి గాయి.అలాగే- కపిలతీర్థం శ్రీ కపిలేశ్వర స్వామి వారి ఆల యం పరిధిలో శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి వారి ఆల యం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంకు ఎదు రుగా ఉన్న శ్రీ సంజీవరాయ స్వామి ఆలయాలలో శాస్త్రోక్తంగా హను మాన్ జయంతి ఉత్సవాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# టీడీపీకి ఆ పరిస్థితి రాకూడదు జనసేనతో పొత్తుపై జ్యోతుల నెహ్రూ సంచలనం

**గోదావరి:**ఏపీలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అవుతోంది. ఇటు టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న తొలి మహానాడు ఘనంగా నిర్వహించేందుకు సిద్ధం అవుతోంది. ఇదే సమయంలో తూర్పు గోదావరి జిల్లాలో టీడీపీ మహానాడు లో పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. జనసేనతో వస్తున్న సమస్యల పైన టీడీపీ నేతలు ఏకరువు పెడుతున్నారు. పార్టీ ముఖ్య నేత జ్యోతుల నెహ్రూ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.టిడిపి జిల్లా మహానాడులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కీలక వ్యాఖ్యలు చేసారు. కాకినాడ జిల్లాలో పదవులు ఏ పార్టీకి వెళ్లాయో ఆలోచించాలని సూచించారు. మెజారిటీ ఉన్న తెలుగుదేశం పరిస్థితి ఏంటో ఆలోచించాలని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తికి రెండు పదవులు అవసరమా( కూడా ఛైర్మన్ గా, డిసిసిబి ఛైర్మన్ గా ఉన్న జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు) ప్రశ్నించారు. పార్టీ నిర్ణయాల వల్ల టీడీపీ నిర్వీర్యం



అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. కూటమి ఎన్నాళ్లు ఉంటుంది.. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకోలేదని చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు బయటకు రాలేదు అంటూ వ్యాఖ్యానించారు. టిడిపితో పొత్తు వల్ల కమ్యూనిస్టు పార్టీలు నిర్వీర్యం అయిపోయాయని చెప్పుకొచ్చారు.అదే పరిస్థితి టీడీపీ కి రాకుండా చూడాలని జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. ఆ పార్టీ వాళ్లకు ఇవ్వద్దని తాను అనటం లేదన్నారు. టీడీపీకి రావాల్సిన నిష్పత్తి ప్రకారం ఇవ్వాలని నెహ్రూ సూచించారు. ద్వితీయ శ్రేణి నేతలు కుటుంబ సభ్యులకు సమాధానం చెప్పలేక పోతున్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి రావాల్సిన వాటా పదవులు సక్రమంగా ఇవ్వాలని కోరారు. అదే విధంగా బుధవారం కాకినాడ టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ చేసిన కామెంట్స్ సైతం సంచలనంగా మారాయి. కాకినాడ రూరల్ కి టీడీపీ ఇంఛార్జి ని ప్రకటించకపోవడం పార్టీ తప్పిదంగా పేర్కొన్నారు. కాకినాడ రూరల్ జనసేన భారీ మెజారిటీ కి టీడీపీ కార్యకర్తలు కారణం అని గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు ను కాపాడుకోకపోతే వ్యవహారం గాడి తప్పుతుందని హెచ్చరించారు.

# ఏపీలో ఈ ఏడాది పాఠశాలల పనిదినాలు, పండుగల సెలవులు ఇలా

**అమరావతి:**ఏపీ ప్రభుత్వం విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. బదుల నిర్వహణ... ఉపాధ్యాయుల సర్దు బాటు పైన కార్యాచరణ సిద్దం చేసింది. ఉపాధ్యాయ సంఘాలతో చర్చల తరువాత ఒక నిర్ణయానికి వచ్చారు. దీంతో, ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ మొదలు పెట్టారు. ఇక, జూన్ 12న వేసవి సెలవులు పూర్తయి పాఠశాలలు తిరిగి తెరుచు కోను న్నాయి. దీంతో, ప్రభుత్వం 2025-26 వార్షిక విద్యా క్యాలెండర్ ను ప్రకటించింది. పని దినాలతో పాటుగా సెలవులను వెల్లడించింది. ఇక, ప్రతీ శనివారం నో బ్యాగ్ డే అమలు చేయనున్నారు.ఏపీ ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం 2025-26 అకడమిక్ క్యాలెండర్ ప్రకటించింది. అందు లో భాగంగా మొత్తం వచ్చే విద్యా సంవత్సరంలో 263 రోజులు పని దినాలుగా పేర్కొంది. 1-5 తరగతులకు ప్రతీ శనివారం నో బ్యాగ్ డే అమలు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలో దసరా సెలవులు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు ఉంటాయి. సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 18 వరకు ఖరారు చేసారు. మైనార్టీ విద్యా సంస్థలకు దసరా సెలవులు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు.. క్రిస్మస్ సెలవులు డిసెంబర్ 21 నుంచి 28 వరకు ప్రకటించారు. సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 15 వరకు ఉంటాయి. కాగా, పాఠశాలల్లో మార్పుల పై ఉపాధ్యాయ సంఘాలతో




పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ చర్చించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరఫున చర్చలు ఫలించినట్లు వారు ప్రకటిం చారు. ఎస్‌జీటీలకు మా న్యువల్ పద్దతిలో బదిలీలు నిర్వహి ంచేందుకు ప్రభుత్వం ఒప్పకుందని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 49 దాటిన తరువాత 2వసెక్షన్ ఏర్పాటు చేసేందుకు సర్కార్ అంగీకరి ంచింది. ఫౌండేషన్ పాఠశాలల్లో 20 రోల్ దాటిన తరువాత 2వ పోస్టు ఇస్తామని.. ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు విడిగా నిర్వహిస్తామని కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అలాగే వర్క్ లోడ్ ఎక్కువయ్యే సందర్భంలో వర్క్ లోడ్ ఉన్న సబ్జెక్టులకు అవసరం మేరకు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్, సర్‌ప్లస్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇజ్రాయెల్ ఎంబసీ కాల్పుల్లో ప్రధాన నిందితుడు..

**వాషింగ్టన్ :**వాషింగ్టన్ డీసీలోని కాపిటల్ యూదు మ్యూజియం వెలుపల ఓ వ్యక్తి ఇద్దరు ఇజ్రాయెల్ రాయబార కార్యాలయ సిబ్బందిని కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో "ఫ్రీ పాలస్థీనా" అంటూ అతడు నినాదాలు చేశాడని పోలీసులు తెలిపారు. ఈ సమయంలో ఈ ఘటనలో ప్రధాన నిందితుడు ఎవరీ ఎలియాస్ రోడ్రిగ్జ్ అనే విషయాలు తెరపైకి వచ్చాయి.
అవును... వాషింగ్టన్ డీసీలోని యూదు మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయానికి చెందిన ఇద్దరు సిబ్బంది హత్యకు గురయ్యారు. ఈ సమయంలో చికాగోకు చెందిన 30 ఏళ్ల వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఎలియాస్ రోడ్రిగ్జ్ అని గుర్తించగా.. అతడికి సంబంధించిన పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు.. రోడ్రిగ్జ్ కు గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని.. దాడికి ముందు వేదిక వెలుపల అటు ఇటు తిరుగుతూ కనిపించాడని తెలిపారు. ఆ సమయంలో బాధితులు మ్యూజియంలోకి కార్యక్రమం నుంచి బయటకు వెళ్తుండగా.. నలుగురితో కూడిన గుంపు వద్దకు



వచ్చి అతి సమీపం నుంచి కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఘటన అనంతరం అతడిని నిర్బంధంలోకి తీసుకోగా అప్పుడు అతడు "ఫ్రీ పాలస్తీనా.. ఫ్రీ పాలస్థీనా" అని నినాదాలు చేశాడని వాషింగ్టన్ పోలీస్ చీఫ్ పమేలా స్మిత్ తెలిపారు! ఈ మరణాలను ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ధృవీకరించింది.
ఎవరీ ఎలియాస్ రోడ్రిగ్జ్?నివేదికల ప్రకారం ప్రధాన నిందితుడు 30 ఏళ్ల ఎలియాస్ రోడ్రిగ్జ్.. పార్టీ ఫర్ సోషలిజం అండ్ లిబరేషన్ (పీ.ఎస్.ఎల్) తో పాటు బ్లాక్ లైవ్స్ మేటర్ ఉద్యమంలోనూ కీలకంగా పనిచేశాడు. 2017లో అప్పటి చికాగో మేయర్ రహమ్ ఇమ్మాన్యుయేల్ ఇంటి బయట జరిగిన నిరసనలోనూ పాల్గొన్నట్లు చెబుతున్నారు.ఈ కార్యక్రమాన్ని పీపుల్స్ కాంగ్రెస్ ఆఫ్ రెసిస్టెన్స్, ఆన్సర్ చికాగో, బ్లాక్ లైవ్స్ మేటర్ ఉమన్ ఆఫ్ ఫెయిత్ వంటి గ్రూప్స్ నిర్వహించాయి. చికాగో పోలీసుల చేతిలో లాక్వాన్ మెక్ డొనాల్డ్ అనే యువకుడు హత్యకు గురైన వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్రిగ్జ్ మాట్లాడుతూ.. జాత్యహంకారం, ఆర్థిక అసమానతల గురించి ప్రధానంగా ఎత్తి చూపాడు!కాగా.. లాక్వాన్ మెక్ డొనాల్డ్ అనే 17 ఏళ్ల నల్లజాతి యువకుడిని 2014 అక్టోబర్ 20న చికాగో పోలీస్ అధికారి జాసన్ వాన్ డైక్ 16 సార్లు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే! ఈ సంఘటన అమెరికాలోని పోలీసుల క్రూరత్వానికి సంబంధించిన అత్యంత ప్రముఖ కేసుల్లో ఒకటిగా నిలిచింది. దీనికి సంబంధించిన నిరసనల్లో రోడ్రిగ్జ్ ప్రధానంగా పాల్గొన్నాడు!

## 'స్టార్ లింక్' సబ్‌స్క్రిప్షన్ ఇంత ఖరీదా ఎలాన్ మస్క్ శాటిలైట్ ఇంటర్నెట్‌పై భారత్‌లో చర్చ




**బంగ్లాదేశ్:**ప్రపంచవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు కూడా హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలనే లక్ష్యంతో ఎలాన్ మస్క్ 'స్పేస్ఎక్స్' సంస్థ ప్రారంభించిన శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ 'స్టార్ లింక్'. ఇప్పటికే అనేక దేశాల్లో సేవలు అందిస్తున్న స్టార్ లింక్, తాజాగా బంగ్లాదేశ్‌లో కూడా తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఇప్పుడు భారత్‌లోనూ అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, బంగ్లాదేశ్‌లో స్టార్ లింక్ ప్రకటించిన భారీ ధరలు, భారత్‌లోనూ అదే తరహా ఛార్జీలు ఉంటాయనే ఊహాగానాలతో నెటిజన్లలో తీవ్ర చర్చ మొదలైంది.బంగ్లాదేశ్‌లో స్టార్ లింక్ కనెక్షన్ ఛార్జీ 47,000 టాకా (భారతీయ కరెన్సీలో సుమారు రూ. 39,000) గా ఉంది. ఇక నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీ 4,200 టాకా (సుమారు రూ. 2,990). ఈ ధరలు భారతీయ మార్కెట్‌కు వర్తిస్తే, సాధారణ వినియోగదారులకు ఇది చాలా ఖరీదైన వ్యవహారంగా మారే అవకాశం ఉంది.ప్రస్తుతం భారత్‌లో నెలకు కేవలం రూ. 500 చెల్లిస్తేనే హై-స్పీడ్ వైఫై లేదా బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులో ఉన్నాయి. జియోఫైబర్, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్, బీఎస్ఎన్ఎల్ వంటి సంస్థలు తక్కువ ధరలకే ఆకర్షణీయమైన ప్లాన్‌లను అందిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో, స్టార్ లింక్ కనెక్షన్ కోసం దాదాపు రూ. 39,000, ఆపై నెలకు దాదాపు రూ. 3,000 చెల్లించడం అనేది చాలా మందికి వారి బడ్జెట్లో లేని ధర.ఈ ధరలపై నెటిజన్లు సోషల్ మీడియాలో తీవ్రంగా స్పందిస్తున్నారు. "నెలకు రూ. 500కే వైఫై లభిస్తుంటే, స్టార్ లింక్ కోసం రూ. 39,000 కనెక్షన్ ఛార్జీ, నెలకు రూ. 3,000 ఎందుకు చెల్లించాలి?" అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. భారత్ వంటి మార్కెట్‌లో స్టార్ లింక్ ఈ ధరలతో ఎలా పోటీ పడుతుందనేది పెద్ద ప్రశ్న.
స్టార్ లింక్ ప్రధానంగా మారుమూల ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు, ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ లేదా మొబైల్ నెట్‌వర్క్‌లు అందుబాటులో లేని ప్రదేశాల కోసం రూపొందించబడింది. ఈ ప్రాంతాల్లో హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించడం ద్వారా డిజిటల్ విభజనను తగ్గించడమే దీని లక్ష్యం. అయితే, ఈ ప్రాంతాల్లోని ప్రజల కొనుగోలు శక్తిని బట్టి, స్టార్ లింక్ ధరలు వారికి అందుబాటులో ఉంటాయా అనేది చూడాలి.
భారత్‌లో స్టార్ లింక్ ప్రవేశానికి గతంలో కొన్ని నియంత్రణాపరమైన అడ్డంకులు ఎదురయ్యాయి. ఇప్పుడు ధరల అంశం కూడా ఒక పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది. స్టార్ లింక్ తన టార్గెట్ ఆడియన్స్‌ను దృష్టిలో ఉంచుకొని, భారతీయ మార్కెట్‌కు అనుగుణంగా ధరలను సవరిస్తుందా లేదా అనేది వేచి చూడాలి. లేదంటే, ఇది కేవలం అత్యవసర పరిస్థితుల్లో లేదా అత్యంత మారుమూల ప్రాంతాల్లో మాత్రమే వినియోగించే ఒక ప్రీమియం సర్వీసుగా మిగిలిపోయే అవకాశం ఉంది. మొత్తం మీద, స్టార్ లింక్ రాక భారతీయ ఇంటర్నెట్ మార్కెట్‌లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుంది. అయితే, దాని ధరల కారణంగా అది వినియోగదారులకు ఎంతవరకు అందుబాటులో ఉంటుందనే దానిపైనే దాని విజయం ఆధారపడి ఉంటుంది.

# 'రూ.15 వేల డ్రోన్లు కూల్చడానికి రూ.15 లక్షల క్షిపణులా

**జమ్మూకశ్మీర్ :**ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో గల బైసరన్ లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవికంగా దాడి జరిపిన సంగతి తెలిసిందే. ఇందులో 25 మంది పర్యాటకులు, ఒక స్థానికుడు మరణించారు. ఈ ఘటనపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్.. అపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఆపరేషన్ అనంతరం పాక్.. భారత్ పై దాడికి పాల్పడింది. ఈ సమయంలో జరిగిన ఓ విషయంపై కాంగ్రెస్ తాజాగా స్పందించింది.అవును... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్ పలు డ్రోన్లను ప్రయోగించిన సంగతి తెలిసిందే. అవి వేల సంఖ్యలో ఉంటాయని అంటున్నారు. అయితే.. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ నిర్వీర్యం చేసింది. ఈ సమయంలో పాక్ చీప్ డ్రోన్లను కూల్చడానికి భారత్ ఖరీదైన క్షిపణులను ప్రయోగించిందంటూ కాంగ్రెస్ నేత కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా స్పందించిన మహారాష్ట్ర



కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివా.. ఘర్షణ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు.. చైనా తయారు చేసినవి. వాటి ధర ఒక్కొక్కటీ రూ.15వేలు మాత్రమే. అయితే.. వాటిని నేలకూల్చేందుకు కేంద్రం మాత్రం రూ.15లక్షల విలువైన క్షిపణులను ఎందుకు వినియోగించిందని ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో... ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మనకు జరిగిన నష్టం గురించి ప్రభుత్వం వివరణ ఇవ్వాలని అన్నారు. నాగపూర్ లో తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన... ఘర్షణలో జరిగిన నష్టాలను గురించి ప్రభుత్వాన్ని అడగటం తప్పా అని ప్రశ్నించారు. దీంతో... ఈ విషయాలపై సమాధనం చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందనే చర్చ తెరపైకి వచ్చిందని అంటు న్నారు!మరోపక్క ఇదే విషయంలో రాహుల్ గాంధీ పలు మార్లు మాట్లాడారు. ఇందులో భాగంగా... ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో తెలపాలని కోరుతూ.. దీనిపై మౌనం వహించడం తగదని అన్నారు. ఇదే సమయంలో.. ఈ ఆపరేషన్ గురించి పాకిస్థాన్ కు తాము ముందే సమాచారం ఇచ్చామని విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ పేర్కొన్నారని రాహుల్ వ్యాఖ్యానించారు.


# అమెరికాలోనే ఉంది జైశంకర్ ఎటకారం మామూలుగా లేదుగా



**అమెరికా:**ప్రపంచ రాజకీయాల్లో భారత్ తన స్థానాన్ని బలంగా చాటుకుంటోంది. ఒకప్పుడు అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి ఇతర దేశాల జోక్యం అవసరమని భావించిన స్థితి నుంచి, ఇప్పుడు తన సమస్యలను తానే పరిష్కరించుకోగలనని, బాహ్య జోక్యం అవసరం లేదని ధీమాగా చెబుతోంది. ఈ దౌత్యపరమైన పరిణామాలకు తాజా ఉదాహరణ, భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనలకు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇచ్చిన సమాధానం. డొనాల్డ్ ట్రంప్ తరచుగా, భారత్-పాక్ మధ్య అణుయుద్ధాన్ని ఆపానని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదర్చడంలో తనదే కీలక పాత్ర అని చెప్పుకుంటూ ఉంటారు. అయితే, ఈ వాదనలు వాస్తవాలకు ఎంత దూరమో జైశంకర్ స్పష్టం చేశారు. పాకిస్తాన్‌కు ఆయుధాలు ఎగుమతి చేసే నెదర్లాండ్స్ టీవీ ఇంటర్వ్యూలో జైశంకర్ మాట్లాడుతూ.. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణపై నేరుగా చర్చలు జరిగాయని తేల్చి చెప్పారు.ఈ ప్రక్రియలో అమెరికా పాత్ర ఏమిటని ప్రశ్నించినప్పుడు, జైశంకర్ "అమెరికా.. అమెరికాలోనే ఉంది" అని బదులిచ్చారు. ఈ వ్యాఖ్య కేవలం ఒక సమాధానం కాదు, భారత్ తన సమస్యలను స్వయంగా పరిష్కరించుకోగలదనే దౌత్య ధీమాకు నిదర్శనం. ఉద్రిక్తతల సమయంలో అమెరికా ఉపాధ్యక్షుడు, విదేశాంగ మంత్రి ఫోన్‌లు చేశారని అంగీకరించిన జైశంకర్, "ఒక్క అమెరికానే కాదు, మిగతా దేశాలు కూడా మాతో సంప్రదింపులు జరిపాయి. ఉద్రిక్తతలు ఉన్నప్పుడు ఇతర దేశాల నుంచి కాల్స్ రావడం సహజమే" అని అన్నారు. అయితే, కాల్పులు ఆగాలంటే పాకిస్తాన్ నేరుగా మాతో మాట్లాడాలని అమెరికాతో సహా అన్ని దేశాలకు స్పష్టం చేశామని ఆయన గట్టిగా చెప్పారు. ఇది భారత్ తన సార్వభౌమత్వాన్ని, నిర్ణయాధికారాన్ని ఎంతగా గౌరవిస్తుందో తెలియజేస్తుంది.కాల్పుల విరమణ అంశంతో పాటు, జైశంకర్ పాకిస్తాన్ అంతర్గత పరిస్థితులపై ముఖ్యంగా ఆ దేశ నాయకత్వం, ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ అవలంబిస్తున్న మత ఛాందసవాదంపై తీవ్ర విమర్శలు చేశారు. "మతం గురించి అడిగి తెలుసుకున్న తర్వాత కుటుంబసభ్యుల ముందే 26 మందిని దారుణంగా హత్య చేశారు. మతపరమైన విభేదాలు సృష్టించడానికి మతం అనే అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ముందుకుతెచ్చారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పాకిస్తాన్‌లోని మతపరమైన హింస, అంతర్గత అస్థిరతపై భారత్ వైఖరిని స్పష్టం చేస్తుంది. 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతుందని కూడా ఆయన వెల్లడించారు.ట్రంప్ చేసిన ప్రకటనలపై దేశీయ రాజకీయాల్లోనూ పెద్ద చర్చ నడిచింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్రంప్ వ్యాఖ్యలను ఒక్కసారి కూడా తిరస్కరించకపోవడంపై కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ ఈ విషయంలో ప్రధాని మోదీకి లేఖ కూడా రాశారు. మొత్తంమీద, జైశంకర్ వ్యాఖ్యలు భారత్ తన విదేశాంగ విధానంలో ఎంతగా స్వయంప్రతిపత్తిని సాధించిందో, అంతర్జాతీయ వేదికపై తన వాదనను ఎంత ధీమాగా వినిపిస్తుందో స్పష్టం చేస్తున్నాయి.

# ఈ పొత్తు ఎన్నాళ్లో.. జ్యోతుల నెహ్రూ సంచలన వ్యాఖ్యలు

**కాకినాడ:**టీడీపీ సీనియర్ నాయకుడు, కాకినాడ జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న పొత్తు ఎన్నాళ్లు ఉంటుందో..? అని అత్యంత కీలక వ్యాఖ్యలు సంధించారు. అంతేకాదు.. టీడీపీ ఆవిర్భావం తర్వాత.. అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుందని.. అనేక సార్లు బయటకు కూడా వచ్చిందని తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. తాజాగా గురువారం కాకినాడలో నిర్వహించిన మినీ మహానాడులో జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన తన మనసులోని ఆవేదనను వెళ్లగక్కారు. గత కొన్నాళ్లుగా తనకు ఏ పదవీ ఇవ్వడం లేదన్న అక్కసుతో ఉన్న జ్యోతుల.. గతంలో నిండు సభలోనే తనను ఉండే మంటే అసెంబ్లీలో ఉంటానని.. లేకపోతే వెళ్లిపోతానని వ్యాఖ్యానించారు. తనకంటే సీనియర్లు సభలో లేనేలేరని కూడా వ్యాఖ్యానించారు. ఇలా.. తనకు అవకాశం చిక్కినపు ్పడల్లా పార్టీపై విమర్శలు చేస్తున్న ఆయన.. తాజాగా మినీ మహానాడు



వేదికగా కూడా నోరు చేసుకున్నారు. ప్రభుత్వంలో పదవులు ఎవరికి దక్కుతున్నాయో.. అందరకి తెలుసునని వ్యాఖ్యానించారు. పార్టీ తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా.. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్వీర్యం అవుతోందని అన్నారు. " జిల్లాలో ఎవరికి పదవులు ఇచ్చారు? ఈవిషయం నేను చెప్పాల్సిన పనిలేదు. అందరికీ తెలుసు. కానీ.. ఇక్కడ కష్టపడింది మా త్రం టీడీపీ నాయకులు, కార్యకర్తలు. అయితే.. పదవులు మాత్రం వేరేవారికి ఇస్తున్నారు" అంటూ.. జనసేన నేత తుమ్మల బాబూజీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.టీడీపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలన్నీ.. ఇబ్బందుల్లో పడ్డాయని మరో సంచలన వ్యాఖ్య చేశారు. అయితే.. ఇప్పుడు ఆ పరిస్థితి మన పార్టీ(టీడీపీ)కే వచ్చే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. పొత్తులో భాగంగా టీడీపీకి ఎక్కువ పదవులు రావాల్సి ఉందని.. కానీ, ఇవ్వడం లేదని.. దీనివల్ల ఇంట్లో ఆడవాళ్లకు కూడా సమా ధానం చెప్పుకోవాల్సి వస్తోందని మరో తూటా పేల్చారు. ఇదిలావుంటే.. జ్యోతుల వైఖరిపై సొంత పార్టీలోనే విమర్శలు వస్తున్నాయి.

## ఇండిగో విమానానికి వడగళ్ల దెబ్బ ఆకాశంలో ఆకస్మిక తుఫాను



**ఢిల్లీ:**నిత్యం వేల విమానాలు ఆకాశంలో దూసుకుపోతూ ఉంటాయి. కొన్నిసార్లు ఊహించని వాతావరణ పరిస్థితులు విమాన ప్రయాణాలను ప్రభావితం చేస్తాయి. అలాంటి ఘటనే ఒకటి నేడు చోటుచేసుకుంది. ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఇండిగో విమానానికి సంబంధించిన ఓ ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానం 2142 ఆకాశంలో అనుకోకుండా వడగళ్ల తుఫానులో చిక్కుకుంది. ఈ ఆకస్మిక వడగళ్ల దాడితో విమానానికి స్వల్పంగా నష్టం జరిగింది. అయితే, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని, విమానం సురక్షితంగా శ్రీనగర్‌లో ల్యాండ్ అయిందని ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పష్టం చేసింది.
ఈ ఘటనపై ఇండిగో అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న మా విమానం 2142 ప్రయాణంలో అకస్మాత్తుగా వడగళ్ల తుఫానును ఎదుర్కొంది. విమానం, క్యాబిన్ సిబ్బంది నిర్దేశించిన ప్రోటోకాల్‌లను పాటించారు. విమానం శ్రీనగర్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది" అని ఇండిగో తమ ప్రకటనలో పేర్కొంది.సాధారణంగా, వడగళ్ల తుఫానులు విమానాలకు ముఖ్యంగా ముక్కు భాగం రెక్కలు వంటి భాగాలకు స్వల్ప నష్టాన్ని కలిగించాయి. ఎందుకంటే ఈ భాగాలు వేగంగా కదులుతున్నప్పుడు వడగళ్లను నేరుగా ఎదుర్కొంటాయి. ఇలాంటి సందర్భాల్లో పైలట్లు వాతావరణ రాడార్‌లను ఉపయోగించి తుఫాను ప్రాంతాలను తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఒకవేళ తప్పనిసరిగా తుఫానులోకి వెళ్లాల్సి వస్తే, సురక్షితమైన ప్రొసీజర్‌లను పాటిస్తూ విమానాన్ని నియంత్రిస్తారు.ఈ ఘటనలో పైలట్లు, క్యాబిన్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడం, ప్రామాణిక కార్యాచరణ విధానాలను పాటించడం వల్ల ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోగలిగారు. ఇలాంటి వాతావరణ పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రయాణికుల భద్రతకు ఎయిర్‌లైన్స్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. విమానం ల్యాండ్ అయిన తర్వాత, నష్టాన్ని అంచనా వేసి అవసరమైన మరమ్మతులు చేసిన తర్వాతనే తిరిగి సర్వీసుల్లోకి తీసుకువస్తారు.

## ఇజ్రాయెల్ ఎంబసీ సిబ్బంది హత్య..అసలేం జరిగింది



**వాషింగ్టన్:**వాషింగ్టన్ డీసీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయంలోని ఇద్దరు సిబ్బంది కాల్చిచంపబడ్డారు. యూదు మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో దుండగులు అత్యంత సమీపంలోకి వచ్చి వీరిపై కాల్పులకు పాల్పడ్డారు. గాజాలో ఇజ్రాయెల్ దాడుల తీవ్రత పెంచిన నేపథ్యంలో ఈ ఘటన జరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీని యూదు వ్యతిరేక ఉగ్రవాద చర్యగా ఇజ్రాయెల్ అధికారులు అభివర్ణించారు.అవును... వాషింగ్టన్ డీసీలోని యూదు మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయానికి చెందిన ఇద్దరు సిబ్బంది హత్యకు గురయ్యారు. ఈ విషయాన్ని హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ ఘటనపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను చట్టం ముందు నిలబెడతామని వెల్లడించారు. అయితే.. మృతుల వివరాలను వెల్లడించలేదు.ఈ సమయంలో చికాగోకు చెందిన 30 ఏళ్ల వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని అదుపులోకి తీసుకున్న సమయంలో.. "ఫ్రీ పాలస్తీనా.." అని అతడు అరిచినట్లు చెబుతున్నారు. అతడిని ఎలియాస్ రోడ్రిగ్జ్ అని గుర్తించినట్లు తెలుస్తోంది. నార్త్ వెస్ట్ డీసీలో ఉన్న ఎఫ్.బీ.ఐ. వాషింగ్టన్ ఫీల్డ్ ఆఫీసుకు కొన్ని అడుగుల దూరంలోనే ఈ కాల్పులు జరిగాయి!ఈ ఘటనపై స్పందించిన ట్రంప్... ఈ భయంకరమైన హత్యలు, ప్రధానంగా యూదులకు వ్యతిరేకంగా జరిగే ఈ తరహా హత్యలు వెంటనే ఆగిపోవాలని.. ద్వేషం, అతివాదానికి అమెరికాలో స్థానం లేదని.. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత విచారకరమని అన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా స్పందించిన ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్... ఈ దాడిని ద్వేషపూరితమైన చర్యగా అభివర్ణించారు.
ఈ సందర్భంగా అమెరి కాలోని యూదు సమాజాలకు సంఘీభావం తెలిపారు. హత్యకు గురైన ప్రియమైనవారితో తమ హృదయాలు ఉన్నాయని.. భీభత్సం, ద్వేషం తమను విచ్ఛిన్నం చేయలేవని స్పష్టం చేశారు.కాల్పులు జరిగిన సమయంలో అమెరికన్ యూదు కమిటీ (ఏజేసీ) కాపిటల్ యూదు మ్యూ జియంలో వద్ద ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనిపై స్పందించిన ఏజేసీ సీఈఓ టెడ్ డ్యూచ్... వేదిక వెలుపల చ్చెప్పలేని హింసాత్మక చర్య జరగడం తమకు చాలా బాధ కలిగించిందని అన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు పెద్ద కొడుకును లోకేష్ భరోసా



**అమరావతి:**టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్.. కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు తాను పెద్ద కొడుకుగా ఉంటానని.. వారి బాగోగులు అన్నీ తానే చూసుకుంటానని వ్యాఖ్యానించారు. ఏ కష్టం వచ్చినా తనకు చెప్పాలని.. తన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. నేరుగా తనను కలుసుకుని కష్టం వెల్లడించొచ్చని తెలిపారు. తాజాగా వైసీపీనేతల దాడిలో ప్రాణాలు కోల్పోయిన.. వెన్నా బాలకోటి రెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్‌ను కలుసుకున్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి వచ్చిన బాల కోటి రెడ్డి మాతృమూర్తి నాగేంద్రమ్మ, సోదరులు లోకేష్‌కు తమ గోడును వెళ్లబోసుకున్నారు.నిరంతరం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించేవాడని.. పార్టీ అంటే ప్రాణం పెట్టేవాడని నాగేంద్రమ్మ చెప్పారు. అలాంటి తన కుమారుడిని అకారణంగా వైసీపీనాయకులు పొట్టన పెట్టుకున్నట్టుచెప్పారు. ఇంట్లో తాను ఒక్కడే సంపాయించే వ్యక్తి అని.. ఇప్పుడు తమ కు ఆధారం లేకుండా పోయిందని విలపించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ వారిద్దరినీ ఓదార్చారు. బాలకోటి రెడ్డి తనకు తమ్ముడు వంటి వాడని.. ఈ కుటుంబాన్ని ఆదుకుని, ఆదరించే బాధ్యత తాను తీసుకుంటానని నారా లోకేష్ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు పెద్ద కొడుకుగా తాను ఉంటానని చెప్పుకొచ్చారు.
తక్షణ సాయంగా కొంత నగదును వెన్నానాగేంద్రమ్మకు అందించిన నారా లోకేష్ త్వరలోనే తాను ఇంటికి వస్తానని.. చెప్పారు. అదేవిధంగా బాల కోటిరెడ్డిని హత్య చేసిన ఏ ఒక్కరినీ వదిలేది లేదని చెప్పారు. రాష్ట్రంలో అరాచకాలకు చెక్ పెడుతున్నామ న్నారు. అయినా.. కొందరు రెచ్చిపోతున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ తెలిపారు. తమ కుమారుడిని హత్య చేసిన నిందితులు.. స్వేచ్ఛగా తిరుగుతున్నారని, వారితో తమకు ప్రాణాలకు కూడా ముప్పు ఉందని నాగేంద్రమ్మ చెప్పారు.అయితే.. ఎలాంటి భయం అవసరం లేదని.. పార్టీ నాయకులు అండగా ఉంటారని నారా లోకేష్ చెప్పారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా.. తనను కలుసుకోవాలని ఆయన సూచించారు. కాగా, గుంటూరు జిల్లా రొంపిచెర్ల మండలం టీడీపీ అధ్యక్షుడిగా పనిచేసిన వెన్నా బాలకోటిరెడ్డిని వైసీపీ ప్రత్యర్థులు పట్టపగలే హత్య చేశారు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది.

## ఎమ్మెల్సీ కవిత అలా చెప్పింది ఎంపీ చామల షాకింగ్ కామెంట్స్



**ఢిల్లీ:** మాజీమంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు సరిగా పాలన చేయలేదని కేటీఆర్ చెల్లెలు కవిత చెప్పిందని అన్నారు. ఇంటి గుట్టు బయటకు రాకుండా కేటీఆర్ తన బావ హరీష్‌రావు ఇంటికె ళ్లారని తెలిపారు. కాళేశ్వరం బ్రహ్మాండమైన ప్రాజెక్ట్ అని, మాజీ సీఎం కేసీఆర్ అంత పెద్ద ఇంజనీర్ దేశంలో లేరని కేటీఆర్ అనడం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు. భూగోళంలో ఇలాంటి ప్రాజెక్ట్ లేదని కేటీఆర్ గొప్పలు చెబుతున్నారని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై నాగం జనార్ధన్ రెడ్డి వేసిన కేసులో ఇచ్చిన తీర్పును కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేటీఆర్ ముడిపెడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని సీబీఐ విచారణ చేయాలని నాగం జనార్ధన్ రెడ్డి గతంలో అడిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు నాగం జనార్ధన్‌రెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉన్నారని చెప్పుకొచ్చారు. నిజాం నవాబు చార్మినార్ కడితే, కేసీఆర్ కాళేశ్వరం కట్టారని కేటీఆర్ చెబుతున్నారని అన్నారు. నాగం జనార్ధన్ రెడ్డి కేసు ఎందుకు వేశారో ఆయన్ని అడిగితే తెలుస్తోందని చెప్పారు. కేసీఆర్‌కి మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చామని గుర్తుచేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కట్టేందుకు తమ ప్రభుత్వం కొత్త అప్పులు చేయాల్సి వస్తోందన్నారు.

# బళ్లారి లో న్యూస్ సమైక్య అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికల



**బళ్లారి : మే 22,** కర్ణాటక రాష్ట్రంలో బళ్లారి జిల్లాలో ని న్యూ సమాఖ్య వారి ఆత్మీయ సమ్మేళనం లో బళ్లారి జిల్లా న్యూ సమైక్య అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ పూరిశెట్టి శ్రీనివాసులు ని జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గౌరవ అధ్యక్షులుగా వెంకట రెడ్డిని, జిల్లా కార్యదర్శిగా హీరో మట్టు, వైస్ ప్రెసిడెంట్ గా లక్ష్మీ లోకేష్, మహిళా అధ్యక్షులుగా శ్రీమతి వహీదా వేగం,,ఈసీ మెంబర్స్ గా శ్రీమతి వసంత, లింగం రాజు, శ్రీమతి సాయి సౌమ్య, శ్రీమతి రోజా, రాఘవేంద్ర, ఫారుక్, పురుషోత్తం, లోకేష్, రికవరీ కమిటీ సెక్రటరీగా ఓబులేసు రిటైర్డ్ ఎస్సై, అదేవిధంగా గోపాల్ నీ కూడా ఎన్నుకోబడ్డారు, మీరు అందరూ కర్ణాటక బళ్లారి జిల్లాలోని వెల్ఫేర్ అసోసియేషన్ లో మీడియేటర్లుగా ఎంతో కష్టపడి సంబంధాలు చేస్తున్నారు, ప్రతి సంవత్సరమునకు ఒకసారి నూతన కమిటీ ఏర్పాటు చేసి ఎన్నుకోబడుతారు, అదేవిధంగా కొంతమందిని ఏకగ్రీవంగా కూడా ఎన్నుకోవడం జరుగుతుంది, వీరందరికీ ఆత్మీయంగా న్యూ సమాఖ్య తరఫున ఆర్థిక అభినందనలు తెలుపుతూ, ఈ కార్యక్రమానికి ముఖ్య ఎన్నికల అధికారిగా ఆంధ్ర రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ గా అక్బర్ పాల్గొనగా రాష్ట్ర కమిటీ నాయకులు కామిశెట్టి రామచంద్రయ్య,, సాయి ప్రసాదు,భవాని,
సూరిబాబు, అదేవిధంగా సమైక్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి పట్టాభి రామయ్య ముఖ్య అతిథిగా వ్యవహరించడంతో, బళ్లారి న్యూ సమాఖ్య మాజీ నాయకులైన శ్రీనివాస్ వాసు, తో పాటు మరి కొంతమంది మీడియేటర్స్ కొత్త వారికి అభినందనలు తెలుపుతూ సమైక్య కోసం అందరూ ఐక్యతతో క్రమశిక్షణ పాలనతో పని చేయాలని కోరారు.

# ఫీజుల పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**సూర్యాపేట జిల్లా మే 22 :** సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని - విద్యార్థుల అడ్మిషన్ల కోసం ప్రైవేట్ పాఠశాలలు తిరుగుతున్న సంద ర్భంగా తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం ఏమిటంటే గవర్నమెంట్ నుండి గుర్తింపు పొందిన పాఠశాలలను గుర్తించి వాటిలో వాటర్, మరుగుదొడ్లు, ప్లే గ్రౌండ్, ఫైర్ అడ్మిషన్ పొందే సమయంలో తప్పనిసరిగా ఇవన్నీ వసతులు ఉన్నాయా లేవా అని గమనించాలని, మీ పిల్లల భవిష్యత్ ఆగం చేయొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ విద్యార్థిని - విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుతో రక్తం తాగుతూ విద్యను వ్యాపారంగా చేస్తూ ప్రతి ఒక్క ప్రైవేటు పాఠశాలలు దోపిడీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అలాగే స్కూల్ ఫీజు ఏ తరగతికి ఎంత ఉందో పట్టిక ఏర్పాటు చేయాలని అలా ఏర్పాటు చేయని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు రాయితీ ఇవ్వాలని, ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు ఎంఈఓ, డీఈవో పై స్థాయి అధికారులు నిఘా ఉంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ తల్లిదండ్రులకు, విద్యార్థిని - విద్యార్థులకు న్యాయం చేయాలని పత్రిక ప్రకటనలో తెలపడం జరిగింది.

# లచ్చిరాజు పేట కాశి అన్నపూర్ణ ఆలయం లో ఘనంగా హనుమాన్ జయంతి

**దర్శనం చేసుకున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పార్వతీపురం మన్యం జిల్లా : మే 22,** :పార్వతీపురం మండలం లచ్చిరాజు పేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణ అయ్యప్ప స్వామి సమేత అభయాంజనేయ స్వామి ఆలయం లో గురువారం హనుమాన్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టీ రొంపెల్లి శివశ్రీ అధ్వర్యంలో అర్చకులు అజయ్ అభయ ఆంజనేయ స్వామికి విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు. మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు కలెక్టర్ కు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం లోని శివ లింగానికి గ్రామానికీ చెందిన కర్రి వెంకట రమణ, వంశీ కృష్ణలు రూ 1లక్ష విలువ చేసే వెండి నాగ పడగ అందచేశారు.దాతలు పువ్వాడ శ్రీనివాసరావు- రాధ, వెంకట్ -అంబిక, ఫణి కుమార్- సింధు , రఘు- బ్యాల దంపతులు 2వేల మంది భక్తులకు కి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు రొంపెల్లి వెంకట రమణ,బంకపల్లి వెంకటరమణ, కర్రి వెంకట రమణ, తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు





**మేల్లచెరువు : మే 22**
: సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసినటువంటి 55 అడుగుల పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయము నందు హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము నుంచే స్వామివారికి అభిషేకములు, అర్చనలు నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించడం జరిగింది. అనంతరం స్వామి వారికి కళ్యాణం నిర్వహించడం జరిగింది.కళ్యాణం జరిగిన తర్వాత మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. హనుమత్ జయంతికి సహకరించిన దాతలకు, భక్తులకు దేవాలయ చైర్మన్ శెట్టి రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి సుదర్శన్ మోహన కృష్ణమాచార్యులు, బింగి కృష్ణ ప్రసాద్, భక్తులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి రథశాల నిర్మాణానికి శంకుస్థాపన

**చేసిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే సత్యానందరావు**



**కొత్తపేట : మే 23,** :ఏడు శనివారాల దేవుడిగా భక్తుల కోర్కెలు తీరుస్తున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి రథానికి 38 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న రథశాలకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,ఆర్డీఓ శ్రీకర్ లు శంకుస్థాపన చేశారు.ముందుగా స్వామి వారిని దర్శించుకున్న అచ్చెన్నాయుడు,సత్యానందరావు లు తీర్థ ప్రసాదాలు స్వీకరించి, వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న మండల బీఆర్ఎస్ నాయకులు



**గుర్రంపోడు:మే 22,:**గుర్రంపోడు మండలం జిన్నాయి చింత మాజీ సర్పంచ్ మర్రి అనిత సైదులు కుమార్తెలు శ్రీప్రియ,శ్రీదివ్య, కుమారుడు దేవాన్ష్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం గురువారం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని కేఎన్ఆర్ గార్డెన్స్ నందు జరిగినది.ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ,బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర రావు లు హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కామల్ల రాములు, అఖిల భారత యాదవ మహాసభ గుర్రంపోడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్,దోటి గణేష్,కృష్ణ,కుందారపు గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్,సబ్ స్టేషన్ కొరకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి:మే22,** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వేనెం.256 లో 25ఎకరాల భూమి లో ఇంటిగ్రేటెడ్ స్కూల్,సబ్ స్టేషన్ ల కొరకు స్థలాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ నెల 26 వ తేదీన ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టీ విక్రమార్క తో శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. వారితో పాటు అధికారులు,ఎస్సై మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**-పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**
**-నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసింది**
**-తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి కొనుగోలు చేయాలి**



**నర్సంపేట: 23 మే**
వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల వర్షంతో సుమారు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసింది. తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని గురువారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వినతి పత్రం అందజేశారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి అన్నదాతలు ఆదుకోవాలని మంత్రిని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ: తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్న విషయంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన

**- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**



**మద్నూర్: మే 22,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద శకర్గా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు భూమి పూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.పేదల సొంతింటి కల నేరవెర్చేందుకు ప్రజా ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని,జుక్కల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జుక్కల్ నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కూడా ఇవ్వకుండా పేద ప్రజలకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు....

# ఫార్మసీ చట్టాలను వెంటనే అమలు చేసి అధికారుల సమస్యలను పరిష్కరించాలి

**ఖాళీగా ఉన్న నియామకాలు చేపట్టాలి**
**14 సమస్య లతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు అందజేత**



**సుల్తాన్ బజార్:22 మే, :** హైదరాబాద్:సుల్తాన్ బజార్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఛాంబర్లో మంత్రి రాజనర్సింహను ఘనంగా సన్మానించిన ఫార్మసిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు, అసోసియేట్ అధ్యక్ష కార్యనిర్వాహకులు జాలిగామ అశోక్ అహ్మద్ ఉల్లా ఖాన్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడుతూ..తమ సమస్యలను ఎన్నోసార్లు విన్నవించిన గత ప్రభు త్వాలు పట్టించుకోలేదని ఇప్పటికైనా పరిష్కరించి న్యాయం చేయాలని 14 ప్రధాన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు అందజేశారు.రాష్ట్రంలో పారదర్శకతతో, జవాబు దారితనంతో విధులు నిర్వహిస్తూ తమ ప్రాణాల ను పణంగా పెట్టి ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతూన్న ఫార్మసీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలను రక్షించడమే ధ్యేయంగా విధులు నిర్వ హిస్తున్న మాకు ఫార్మసీ యాక్ట్1948 సెక్షన్ 42 అమలు చేయాలని, బస్తీ దవఖానాలో,పల్లె దవాఖా నాలో ఫార్మసీ అధికారుల ను నియమించాలని రాష్ట్ర వ్యాప్తంగా సపరేట్ ఫార్మసీ డైరెక్టర్ ఏర్పాటు చేసి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫార్మసీ అధికారుల అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫార్మసీ అధికారుల పోస్టులను క్రియేట్ చేసి అట్టి నియమకాలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని కోరారు.అదేవిధంగా కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ వివిధ ఏజెన్సీల ద్వారా విధులు నిర్వహిస్తున్న ఫార్మసీ అధికారులు అందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్ని జిల్లాల్లో డి ఎం హెచ్ ఓ, మలేరియా, లెప్రసీటీవీ, స్టోర్లలో అదేవిధంగా టీచింగ్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న నియామకాలను చేపట్టాలని,ఇన్ సర్వీస్ లో మూడు ప్రమోషన్లు కల్పించాలని,విద్య అర్హతల ఆధారంగా డైటీషియన్, డ్రగ్ ఇన్స్పెక్టర్,డ్రగ్ అనాలసిస్,నియామకాలో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ ఫార్మసీ అధికారు ల డిమాండ్లను వెంటనే నెరవేర్చి ఈ 14 ప్రధాన సమస్యలను పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు అందజేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించా రని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఫార్మసీ అసోసియే షన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు, అసోసియేషన్ అధ్యక్ష, కార్యనిర్వహక అధ్యక్షులు జాలిగామ అశోక్,అహ్మద్ ఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**-సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ ఎద్దు రాహుల్**



**వరంగల్ జిల్లా: 23 మే** ప్రైవేట్ విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరంకు ముందస్తుగానే అడ్మిషన్లు తీసుకుంటూ విద్యను వ్యాపారంగా మారుస్తూ లక్షల రూపాయలను పేద మధ్య తరగతి విద్యార్థుల నుండి కాజేస్తున్నారని వెంటనే జిల్లా విద్యాధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ ఎద్దు రాహుల్ డిమాండ్ చేశారు.ఈ అంశంపై వారు మాట్లాడుతూ: ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ వంటి కోర్సులకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో వేలు దాటి లక్షలకు చేరిందని, మేనేజ్మెంట్ కోట సీట్లకు యజమాన్యం చెప్పినంత ఫీజు విద్యార్థులు కట్టాల్సిందే లేదంటే నో అడ్మిషన్ అంటూ విద్యార్థుల జీవితాలపై ప్రైవేట్ విద్యాసంస్థలు చెలగాటం ఆడుతుందని తెలిపారు.జిల్లా రాష్ట్ర విద్యాధికారులు వెంటనే ముందస్తు అడ్మిషన్ల పేరుతో లక్షలు కాజేస్తున్న పలు ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం, ఫీజు నియంత్రణ చట్టం రూపొందించకపోవడం, ముఖ్యమంత్రి విద్యార్థులపై శ్రద్ధ చూపకపోవడం వల్లే ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులకు కొన్ని సంవత్సరాల నుండి స్కాలర్షిప్లు రాకపోవడం, ఫీజ్ రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను యజమాన్యాలు దౌర్జన్యంగా వారి వద్ద నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు.

# ఇది వాడండి... షుగరు టాబ్లెట్లు విసిరికొట్టండి

షుగరు అనేది ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా నిశ్శబ్ద మహమ్మారిలా వ్యాపిస్తోంది. పుట్టుకతోనే కొందరికి షుగర ఉంటోందంటే అర్థం చేసుకోండి దాని ప్రభావం ఎంతగా విస్తరిస్తుందో అని. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది కొన్నిసార్లు ప్రీ-డయాబెటిస్ దశలో లేదా డయాబెటిస్ ప్రారంభ దశలో ఉన్నవారికి బాగా సహాయపడుతుంది. అయితే ఇప్పటికే మందులు వాడుతున్నవారు డాక్టర్ సలహా లేకుండా ఆపడం చాలా ప్రమాదకరం.షుగర్ నియంత్రణకు సహజ పద్ధతులు
శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, చక్కెరలకు దూరంగా ఉండాలి. తెల్ల పిండి (మైదా) ఉత్పత్తులు, కేకులు, పేస్ట్రీలు, చక్కెర అధికంగా ఉండే పానీయాలు, ప్రాసెస్ చేసిన ఆహారాలు తగ్గించుకోవాలి. బ్రౌన్ రైస్, బార్లీ, ఓట్స్ వంటి తృణధాన్యాలు, ఆకుకూరలు (పాలకూర, బచ్చలికూర), కూరగాయలు, పండ్లు (తక్కువ చక్కెర ఉన్నవి) ఎక్కువగా తీసుకోవాలి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెరిగేలా చేస్తాయి. చర్మం లేని పౌల్ట్రీ, చేపలు, టోఫు, చిక్కుళ్ళు, బీన్స్, కాయధాన్యాలు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులు తీసుకోవాలి. కెనోలా ఆయిల్, ఆలివ్ నూనె, అవకాడోలం వంటి మొక్కల ఆధారిత నూనెలు ఉపయోగించాలి. పండ్ల రసాలకు బదులుగా



పండ్లను నేరుగా తినడం వల్ల ఫైబర్ లభిస్తుంది. వెల్లుల్లి బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది.రాత్రిపూట నానబెట్టిన మెంతులను ఉదయాన్నే తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్‌ను అల్లం తగ్గిస్తుంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దాల్చిన చెక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి బ్లడ్ షుగర్‌ను నియంత్రిస్తుంది. శారీరక వ్యాయామం కూడా చాలా ముఖ్యం.
పరగడుపునే ఇది చేయండి..వీటన్నింటికన్నా ప్రధానమైంది.. ఉదయం నిద్ర లేవగానే పరగడుపున కొన్ని మెంతి గింజలు తీసుకొని నోట్లో వేసుకోవాలి. వెంటనే పులుపు లేని మజ్జిగను తాగాలి. అవసరమైతే రాత్రి కొంచెం పెరుగు తోడుబెట్టుకొని దాన్ని పొద్దున్నే మజ్జిగలా చేసుకొని మెంతి గింజలు మింగగానే దాన్ని తాగాలి. ఇది చాలా మంచిదని, మెంతి గింజలు నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తీసుకోవడంకన్నా ఇది మంచి పద్ధతని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. దీంతో షుగరు టాబ్లెట్లు అవసరమే రాదు.

# ప్రకృతి విధ్వంసంతో అత్యంత ప్రమాదం !

ధర్మో రక్షతి రక్షితః..ఇది భారతీయ సనాతన ధర్మం చెబుతోంది. ధర్మాన్ని మనం కాపాడితే అది మనలను రక్షిస్తుంది. అలాగే ప్రకృతిని మనం కాపాడుకుంటేనే మనకు మనుగడ ఉంటుంది. భారతీయ సనాతన ధర్మం అంతా ప్రకృతిని పూజించడం, జీవ వైవిధ్యం గురించి వివరించడం జరిగింది. గాలి,నీరు, భూమి, ఆకాశం, అగ్ని అని పంచభూతాలను పూజించాలన్నది అందుకే. అంటే ఇవి మనిషి మనుగడకు తోడ్పడుతాయి కనుక వాటిపట్ల మనం కృతజ్ఞతగా ఉండాలని భారతీయ సంస్కృతి చెబుతోంది. అంటే పూజించడమనే కాదు..రక్షించడం..కాపాడుకోవడం అన్న పరమార్థం ఉంది. చెట్టును, పుట్టను పూజించడం వెనక ఉన్న మర్మం కూడా ఇదే. జీవవైవిధ్యం అనగా భూమిపైగల వివిధ రకాల జీవజాతులను రక్షించుకోవడం. జీవవైవిధ్యం కానాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అపారమైన విలువ కలిగిన ఆస్తిని కాపాడిన వారం అవుతాం. అందుకు ప్రధానంగా పంచభూతాలను రక్షించడం అలవాటు చేసుకోవాలి. ప్రకృతి విధ్వంసం మొదలైన తరవాతనే మానవాళికి ముప్పు ఏర్పడిందని గుర్తించాలి. కరోనాలాంటి వైరస్‌లు వచ్చినా తట్టుకునే స్థితిలో మనం లేమంటే..అందుకు మనం ప్రకృతిని నాశనం చేయడమేనని తెలుసుకోవాలి. మానవ తప్పిదాల కారణంగా లేదా విధ్వంసం కారణంగా జీవజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి జీవవైవిధ్యం నశించిపోతోంది. జీవవైవిధ్యం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, జీవవైవిధ్యంపై ప్రజలలో అవగాహనను పెంచటానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మే22 న 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని' జరుపు కోవాలని నిర్ణయించింది. మనం పూజా పునస్కారాలతో మన ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేశాం. దీనిని తరవాతి తరం వారు ఈ పూజలేంటని విస్మరిస్తూ వచ్చారు. అంటే మనకు జీవనాధారంగా ఉన్న ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతూ వస్తున్నాం. భారతీయ సంస్కృతిలో జీవవైవిధ్యాన్ని పూజించటం, దైవస్వరూపంగా భావించటం గొప్పవిషయం. అందులో భాగంగానే చెట్లు,చేమ, పశుపక్ష్యాదులను పూజించటం జరుగుతోంది. జీవవైవిధ్యంలోని జీవజాతులు వివిధ రకాల సేవలను, ప్రయోజనాలను మానవ జాతికి, పర్యావరణానికి అందిస్తాయి. ఉదాహరణకు మానవులు,



ఇతర జీవజాతుల జీవనక్రియలో భూమిపై విడుదల అయ్యే వ్యర్థ పదార్థాలను భూమిలోని సూక్ష్మజీవులు కృశింపచేసి భూమిని సారవంతం చేయుటలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ పర్యావరణ సేవలను కేవలం సూక్ష్మజీవులు మాత్రమే నిర్వహించ గలవు. జామకాయ, ఆపిల్, ఉసిరి, కూరగాయలు వంటివి ఆహారంగా పనికి వస్తాయి. అదేవిధంగా వేప, తులసి మొదలగువాటిని ఔషధాలుగా ఉపయోగపడుతున్నాయి. వివిధ జీవజాతులు ఒక నిర్దిష్టమైన పనికి లేదా పర్యావరణ సేవలకు ఉపయోగపడతాయి. అదేవిధంగా కొన్ని నిర్దిష్టమైన జంతువులు మాత్రమే మానవులు ఆహారంగా తినటానికి అనువైనవి. ఉదాహరణకు కోడిమాంసం, గొర్రె, పొట్టేలు మాంసం, జలచరాలు అయిన చేపలు మొదలగునవి తినటానికి అనువైనవి. ఇవి ఆరోగ్యానికి మంచిది. మానవ ఆహారం 80 శాతానికి పైగా మొక్కల ద్వారా అందుతోంది. ఆవు పాల ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఆవుపాల ఉత్పత్తులకు విశిష్ట స్థానం కలదు. ముఖ్యంగా చిన్న పిల్లలకి ఆవుపాలు ఎంతో మేలుచేస్తాయి. ఆవు నెయ్యి మెరుగైన జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచటమే కాక ముఖ్యమైన విటమిన్లను కలిగి ఉంటుంది. ఆవు పాల ఉత్పత్తుల ను హిందూమత పూజా కార్యక్రమాలలో, శుభ కార్యక్రమాలలో విరివిగా వాడడానికి కారణం ఇదే. భారతీయ సంస్కృతిలో ఆవు ఒక భాగం. ఆవు జీవవైవిధ్యంలో అత్యంత ప్రయోజనకరమైన జంతువు. ఆవు పాలే కాదు దాని పేడ, మూత్రం కూడా ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవవైవిధ్యంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆవును చంపి మాంసాహారంగా తీసుకోవడం వల్ల మన ప్రకృతిని మనమే ధ్వంసం చేస్తున్నాం. ఆవును పూజించాలన్న ఓ బృహత్తర కార్యక్రమం వెనక కేవలం జీవవైవిధ్య పాత్ర ఉందని చెప్పాలి. ఈ క్రమంలో పశుమాంసానికి అలావాటు పడడం వల్ల వాటి ఉత్పత్తి తగ్గిపోతోంది. పాలు ఇచ్చే సాధు జంతువులు అయిన గేదె,ఆవులు సంఖ్య తగ్గిపోవటం వలన డిమాండ్‌కు తగినవిధంగా పాల ఉత్పత్తి ఉండటం లేదు. జీవవైవిధ్యం నశిస్తే మానవ జాతి కూడా నశిస్తుంది. పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న పశువులను మాంసంగా వినియోగించరాదన్న డిమాండ్ వెనక ఉన్న పరామర్థాన్ని గుర్తించాలి. గోవును పూజించాలన్న పూర్వీకుల ఆచారం వెనక ఎంతటి పరిశోధన ఉందో గమరనించాలి. మాంసాహారం తప్పు కాదు. కానీ సమాజానికి అత్యంత అవసరమైన జంతువులను తినడం సరైనది కాదు. ప్రజలు జీవవైవిధ్యానికి ఏది ముఖ్యమో, ఆహారానికి ఏది అవసరమో శాస్త్రీయంగా ఆలోచించాలి. జీవవైవిధ్యం మనుగడ సాగించగలదు. తద్వారా మానవాళి భూమిపై ఆనందంగా జీవనం కొనసాగించగలదు. జీవవైవిధ్య విధ్వంసం వల్లనే కరోనా వైరస్, సార్స్, ఎబోలా వంటి వ్యాధులు జంతువుల నుంచి మానవులకు సంక్రమిస్తున్నాయి. జీవవైవిధ్యం కోల్పోతే లేదా విధ్వంసానికి గురయితే మానవులు ఆరోగ్యంతో సహా అన్నింటినీ కోల్పోతారు. కాబట్టి, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ప్రకృతి వనరులను కేవలం పారిశ్రామిక అవసరాలు తీర్చే వ్యాపార వస్తువులుగా చూడరాదు. మానవుని అనాలోచిత చర్యల వల్ల వాతావరణంలో కలుగుతున్న మార్పులు తోడయి, భూమ్మీద నివశిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రకృతి వనరులను విచ్చలవిడిగా వినియోగించుకుంటూ, కలుషితాలను తిరిగి ప్రకృతిలోకి విడుదలచేయటం జరుగుతున్నది. నిత్యం పెద్దయెత్తున్న వెదజల్లబడుతున్న కలుషితాలు, విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూవాతావరణం గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కుతుంది. పెరుగుతున్న భూతాపం, భూమ్మీద నివశిస్తున్న సకల జీవరాశుల మనుగడను తీవ్ర సంక్షోభానికి గురి చేస్తుంది. అందుకే మానవ మనుగడలో అత్యంత కీలకమైన పాత్రను పోషించిన జీవరాశలను రక్షించు కోవాల్సిన భాద్యత సమస్త మానవాళిపైన ఉంది. అభివృద్ధి పేరుతో మానవుడు సాగిస్తున్న పర్యావరణ వినాశకర కార్యక్రమాల వల్ల జీవవైవిధ్యం అత్యంత వేగంగా విధ్వంసానికి గురవుతున్నది. దీనికి మనమే రక్షకులుగా నిలవాలి. పర్యావరణాన్ని కాపాడాలి.

# ధాన్యం రైతుల దైన్యం



- రోజులతరబడి పడిగాపులతో నష్టం
- అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న ధాన్యం రాసులు
- సకాలంలో కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

**నిజామాబాద్,మే22:** జిల్లాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి రోజులు, వారాల తరబడిగా పడిగాపులుగాస్తున్నా హమాలీలు లేక తూకం వేయడం లేదు. కొన్నిచోట్ల తూకం వేసినా లారీలు రాక వడ్లు రైస్ మిల్లులకు తరలించలేకపోతున్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదాలాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లతో పాటు మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ తరుణంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో వడ్లు తడిసి మొలకలు వస్తున్నాయి. పలుచోట్ల రోడ్లమీద ఆరబోసిన వడ్లు వరదకు కొట్టుకుపోయి రైతులకు నష్టం వాటిళ్లుతోంది. యాసంగిలో రైతుల నుంచి మొత్తం ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు పీఏసీఎస్, ఐకేపీ, మార్కెటింగ్, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలోకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.కాగా అనేక చోట్ల ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతోంది. వరిసాగు చేసిన రైతులందరూ హార్వెస్టర్లతో పంట కోసి వడ్లను కేంద్రాల వద్దకు తీసుకువస్తున్నారు. కానీ హమాలీల కొరత వల్ల వడ్లు తూకం వేయలేక పోతున్నారు. స్థానిక కూలీలు ముందుకు రాకపోతుండగా బీహార్ కూలీలు వస్తేగాని వడ్లు కాంటా పెట్టలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు సరిపడినన్ని లారీలు రాకపోవడంతో కాంటా పెట్టిన వడ్ల సంచులను రైస్ మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతోంది. ఈ క్రమంలో తరచు వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాలు జలమయమవుతున్నాయి. వడ్లు తడిసి ముద్దవుతున్నాయి. కాంటాపెట్టి బస్తాల్లో నింపి రైస్? మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు నానిపోతున్నాయి. కొన్నిచోట్ల మూడు, నాలుగు రోజులుగా వర్షం కురుస్తుండడంతో వడ్లు ఎండక మొలకలు వచ్చాయి. బుధవారం కురిసిన వర్షానికి పలు ప్రాంతఆల్లో రోడ్లమీద ఆరబోసిన వడ్లు వరదలో కొట్టుకుపోయాయి. ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ ఉమ్మడి మెదక్ జిల్లాలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. కేంద్రాల నిర్వాహకులు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి చాలా రోజులవుతున్నా కాంటా పెట్టడం లేదని, అకాల వర్షాలకు వడ్లు తడిసి మొలకలు వస్తున్నా పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అకాల వర్షం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతన్నను అతలాకుతలం చేసింది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం దంచికొట్టింది. ఫలితంగా ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ఆరబెట్టిన, బస్తాల్లో నింపిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. నిర్మల్ జిల్లా కేంద్రంతోపాటు కుంటాల, ఖానాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. తడిసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు బేల, జైనథ్, తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. బేల మండల కేంద్రంలోని మార్కెట్? యార్డులో ఉన్న జొన్నలు తడిసిపోయాయి. దండేపల్లి మండలంలో భారీ వర్షం కురిసింది. బుధవారం సాయంత్రం ఐదు గంటల తర్వాత భారీ వర్షం కురిసింది. దీంతో కళ్లాల్లో ఉన్న వరి కుప్పల్లోకి నీరు చేరింది. కుప్పలపై ప్లాస్టిక్ కవర్స్ కప్పినా వరద కుప్పల్లోకి చేరింది. ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవడంతోనే సెంటర్ల వద్ద ఉన్న వడ్లు తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సరైన ఏర్పాట్లు చేయయకపోవడంతో అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయిందని ఆరోపిస్తున్నారు. లారీల కొరత కారణంగా తూకం వేసిన బస్తాలను రైస్ మిల్లులకు చేర్చకుండా కేంద్రాల్లోనే ఉంచడంతో అవి తడిసిపోయాయి. ఈదురు గాలులకు జన్నారం మండలంలో మండలంలోని తపాలపూర్ లో పలువురి ఇండ్ల రేకులు లేచిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయి కరెంట్ సరఫరలో అంతరాయం ఏర్పాడింది. సిర్పూర్ టీ లోని సీడం రుకుంబాయి అనే మహిళ ఇంట్లోకి వరద చేసి వస్తువులు తడిసిపోయాయి. దహెగాం మండలంలో గాలివానకు కల్లాల్లోని వడ్లకుప్పలపై కప్పిన కవర్లు కొట్టుకుపోయి వడ్లు తడిసిపోయాయి. వనపర్తి జిల్లాలో రైతులు అరిగోస పడుతున్నారు. దాదాపు 15 రోజులుగా సెంటర్లకు తీసుకొచ్చిన వడ్లను కాంటా చేయకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. ప్రధానంగా లారీల ఏజెన్సీలు సరిపడా వాహనాలను సమకూర్చకపోవడం, హమాలీల సమస్య తీవ్రంగా ఉండటంతో కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయి. దాదాపు 15 రోజులుగా జిల్లాలోని గోపాల్‌పేట, రేవల్లి, పాన్‌గల్, వీపనగండ్ల, మదనాపురం మండలాల్లోని కొన్ని సెంటర్ల వద్ద కొనుగోళ్లు లేట్?అవుతున్నాయి. వడ్ల లోడ్?తో వెళ్తున్న లారీలు రోజులు తరబడి తిరిగి రాకపోవడంతో సెంటర్ల నిర్వాహకులు కాంటాలు వేయడం లేదు. నాలుగు రోజులుగా ఆయా సెంటర్ల పరిధిలో రైతులు వడ్లను కొనుగోలు చేయాలని ధర్నాలకు దిగారు. విషయం తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ ఆయా



# పాక్ నిఘా కార్యకర్తలతో సంభాషణ

- ఉగ్రవాదులతో లింక్ మాత్రం లేదు
- యూట్యూబర్ జ్యోతి కేసులో పోలీసుల విశ్లేషణ

**న్యూఢిల్లీ,మే22:** యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు ఉపశమనం లభిస్తోంది. పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో జ్యోతి సంప్రదింపులు జరిపిందని, అయితే, ఉగ్రవాదంతో ఆమెకు ఎటువంటి సంబంధాలు లేవని పోలీసులు తేల్చారు. జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ నిఘా కార్యకర్తలతో తెలిసి సంభాషించినప్పటికీ, ఆమెకు ఉగ్రవాద కార్యకలాపాలు లేదా గ్రూపులతో సంబంధం ఉందని ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, సాయుధ దళాల గురించి లేదా వారి ప్రణాళికల గురించి మల్హోత్రాకు ఎటువంటి అవగాహన లేదని హిసార్ పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు. ఆమె కాంటాక్ట్‌లలో కొందరు పాకిస్తానీ నిఘా కార్యకర్తలని తెలిసినప్పటికీ, ఆమె వారితో టచ్‌లో ఉందని ఆయన అన్నారు.'ఇప్పటివరకు, ఆమె ఏదైనా ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొన్నట్లు లేదా ఏదైనా ఉగ్రవాద సంస్థతో ఆమె అనుబంధానికి సంబంధించిన ఆధారాలు మాకు దొరకలేదు. ఆమె ఏదైనా ఖఎక్షలను వివాహం చేసుకోవా లనుకుంటున్నట్లు లేదా మతం మార్చుకోవాలనుకుంటున్నట్లు చిత్రీకరించే ఏ పత్రాన్ని మేము కనుగొనలేదు' అని ఎస్పీ చెప్పారు. మల్హోత్రాకి చెందిన మూడు మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, వీటితోపాటు, మే 18న అరెస్టయిన వీసా ఏజెంట్ హర్కిరత్ సింగ్‌కు చెందిన రెండు మొబైల్ ఫోన్‌లను విశ్లేషణ కోసం ల్యాబ్స్‌కు పంపినట్లు ఎస్పీ వెల్లడించారు. 'జ్యోతి మల్హోత్రా ఐదురోజుల రిమాండ్‌లో ఆమెను కొన్ని కేంద్ర సంస్థలు విచారించాయి, కానీ ఆమె కస్టడీని మరే ఇతర ఏజెన్సీకి ఇవ్వలేదు. పబ్లిక్ డొమైన్‌లో వస్తున్నట్టు ఆమె 'డైరీ'లోని పేజీలు మా దగ్గర లేవు. తమ దగ్గర ఎటువంటి డైరీ లేదు,' అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలా ఉండగా, 33 ఏళ్ల ట్రావెల్ బ్లాగర్ అయిన జ్యోతి మల్హోత్రాను మే 16న పాకిస్తాన్ కార్యకర్తలతో సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నారనే ఆరోపణలతో అరెస్టు చేశారు. ఆమెపై అధికారిక రహస్యాల చట్టం, 1923లోని సెక్షన్లు 3,5 ఇంకా

# ఆర్సీబీలోకి ఇంగ్లాండ్ ప్లేయర్ జకాబ్ బెతెల్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు అదిరే న్యూస్. 17పాయింట్లతో ఇప్పటికే ప్లేఆఫ్స్?కు అర్హత సాధించిన ఆర్సీబీ, ఈసారి ఛాంపియన్?గా నిలవడమే టార్గెట్?గా పెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే జట్టులో కీలక మార్పు చేసింది. టీ 20 స్పెషలిస్ట్?ను రంగంలోకి దింపింది. దీంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరంటే?ఐపీఎల్ పునః ప్రారంభమైన తర్వాత ఇంగ్లాండ్ ప్లేయర్ జకాబ్ బెతెల్ భారత్?కు వచ్చాడు. కానీ, అతడు ప్లేఆఫ్స్?కు అందుబాటులో ఉండడం లేదు. మే 29న ఇంగ్లాండ్- వెస్టిండీస్ వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్? నేపథ్యంలో బెతెల్ మళ్లీ తన స్వదేశం వెళ్లనున్నాడు. ఈ కారణంగా ఐపీఎల్ ప్లేఆఫ్స్?కు దూరం కానున్నాడు. దీంతో ఆర్సీబీ అతడి రిప్లేస్?మెంట్ ప్రకటించింది. బెతెల్ స్థానంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ టిమ్ సీఫెర్ట్?ను తీసుకున్నట్లు గురువారం వెల్లడించింది.ఆర్సీబీకి టిమ్ సీఫెర్ట్?తో? రూ.2 కోట్లకు అగ్రిమెంట్ కుదిరింది. అతడు మే 24 తర్వాత జట్టుతో చేరనున్నాడు. ఈ సీజన్?లో ఆర్సీబీ మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచే బెతెల్?కు ఆఖరిది. ఆ తర్వాత బెతెల్ స్థానంలో సీఫెర్ట్ రానున్నాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మే 27న ఆర్సీబీ లీగ్?లో తమ? చివరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్?లో సీఫెర్ట్ బరిలో దిగే ఛాన్స్ ఉంది.కాగా, ఇప్పటి దాకా 66 టీ20లు ఆడిన సీఫెర్ట్ 142.86 స్ట్రైక్ రేట్?తో 1540 పరుగులు చేశాడు. ఇందులో 80 సిక్స్?లు ఉండడం విశేషం. ఈ ఏడాది ఫుల్ స్వింగ్?లో ఉన్నాడు. 2025లో సీఫెర్ట్ 5 మ్యాచ్?లు ఆడగా 207.50 స్ట్రైక్? రేట్?తో 249 పరుగులు చేశాడు. ఇక సీఫెర్ట్ 2021లోనే ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. 2021- 22 రెండు సీజన్లలో కలిపి కోల్?కతా నైట్?రైడర్స్?, దిల్లీ క్యాపిటల్స్? తరపున మూడు మ్యాచ్?లు ఆడాడు.మే 23న బెంగళూరు చిన్నస్వామి వేదికగా ఆర్సీబీ- సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. దీంతో ఈ మ్యాచ్‌ను లఖ్‌నవూ ఎకాన స్టేడియానికి తరలించారు.

# 11వ సారి ప్లే ఆఫ్స్‌కు ముంబై..

మరో మ్యాచ్ మిగిలి ఉండగనే ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. మంగళవారం ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో 59 పరుగులతో నెగ్గిన ముంబై.. తమ కెరీర్లో 11వ సారి నాకౌట్ కు అర్హత సాధించింది. తాజా ఫలితంతో ఢిల్లీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇక ముంబైలోని వాంఖెడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగుల భారీ స్కోరు సాధించింది. సూర్య కుమార్ యాదవ్ అజేయ ఫిఫ్టీ (43 బంతుల్లో 73 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ముఖేశ్ కుమార్ రెండు వికెట్లు తీసి టాప్ గా నిలిచినా, భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఇక ఛేజింగ్ లో ఢిల్లీ 18.2 ఓవర్లలో 121 పరుగులకు కుప్పకూలింది. మిడిలార్డర్ బ్యాటర్ సమీర్ రిజ్వీ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మిషెల్ శాంట్నర్ (3/11) పొదుపుగా బౌలింగ్ చేయడంతోపాటు మూడు కీలక వికెట్లు తీశాడు. బ్యాటింగ్ కు కష్టసాధ్యమైన ఈ పిచ్ పై ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై కాస్త కష్టపడింది. స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (5) వికెట్ కు త్వరగానే కోల్పోయిన ముంబైని.. ర్యాన్ రికెల్టన్ (25), విల్



జాక్స్ (21) ఆదుకున్నారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 25 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ నిర్మించారు. ఆ తర్వాత కొద్ది తేడాతో వీరిద్దరూ వెనుదిరిగినా, సూర్య మాత్రం తన మాస్ బ్యాటింగ్ చూపించాడు. ఆరంభంలో ఆచి తూచి ఆడిన సూర్య.. ఇన్నింగ్స్ స్లాగ్ ఓవర్లలో రెచ్చిపోయాడు. అగ్నికి వాయువు తోడైనట్లు చివర్లో నమన్ ధీర్ (24 నాటౌట్) వేగంగా ఆడాడు. అంతకుముందు తెలుగు కుర్రాడు తిలక్ వర్మ (27) ఫర్వాలేదనిపించాడు. చివరి 21 బంతుల్లో 57 పరుగులను సూర్య, నమన్ సాధించడం విశేషం. అనారోగ్యం కారణంగా ఈ మ్యాచ్ కు రెగ్యులర్ కెప్టెన్ అక్షర్ పటేల్ దూరం కావడంతో ఢిల్లీ బలహీన పడింది. ఈక్రమంలో డుప్లెసిస్ నాయకత్వ బాధ్యతలు వహించాడు. అయితే కీలకమైన మ్యాచ్ లో భారీ టార్గెట్ ఛేదించడంలో ఢిల్లీ బ్యాటర్లు తేలిపోయారు. పవర్ ప్లేలోనే మూడు కీలక వికెట్లు కేఎల్ రాహుల్ (11), డుప్లెసిస్ (6), అభిషేక్ పొరెల్ (6) లను కోల్పోయి, ఛేజింగ్ లో వెనకబడింది. ఈ క్రమంలో రిజ్వీతోపాటు విప్రజ్ నిగమ్ (20) కాస్త వేగంగా ఆడే ప్రయత్నం చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత రిజ్వీతోపాటు ట్రిస్టన్ స్టబ్స్ (2), అశుతోష్ శర్మ (18) త్వరగా ఔట్ కావడంతో ఢిల్లీ మ్యాచ్ నుంచి ఔటయిపోయింది. ఈ విజయంతో గుజారాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ లతోపాటు ముంబై

# ఆటగాళ్ల పట్ల నీతా అంబానీ ప్రత్యేక శ్రద్ధ

## •ఫిదా అవుతున్న నెటిజన్లు



దేశంలో కొవిడ్-19 కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. దీని ప్రభావం ఐపీఎల్? మీద కూడా పడింది! రీసెంట్?గా సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ ట్రావిస్ హెడ్? కొవిడ్ బారిన పడ్డాడు. దీంతో ఓ మ్యాచ్?కు దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్ యజమాని నీతా అంబానీ తమ ఆటగాళ్ల పట్ల తీసుకున్న ప్రత్యేక శ్రద్ధకు నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. వాంఖడే వేదికగా బుధవారం ముంబయి ఇండియన్స్-? దిల్లీ క్యాపిటల్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో ముంబయి 59 పరుగులు భారీ తేడాతో నెగ్గి ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. అయితే మ్యాచ్ అనంతరం ఇరుజట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో ముంబయి ఓనర్ నీతా అంబాని కొవిడ్ ప్రొటోకాల్ పాటించారు. తమ ఆటగాళ్లందరికీ శానిటైజర్ అందించి జాగ్రత్త వహించారు. ముంబయి ప్లేయర్లకే కాకుండా ఆల్?రౌండర్ దీపక్ చాహర్ దిల్లీ ఆటగాళ్లకు సైతం శానిటైజర్? అందించాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఆమెను నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.ఒకవేళ కొవిడ్ మళ్లీ విజృంభించి, ఐపీఎల్?లో ఆడుతున్న ప్లేయర్లకు సోకితే టోర్నమెంట్?కు మళ్లీ బ్రేక్ పడే ప్రమాదం ఉంది. అందుకే ప్లేయర్లందరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొవిడ్ ప్రభావం ఐపీఎల్ మీద పడే ఛాన్స్ ఉండదు. దీంతో టోర్నీ సాఫీగా సాగిపోతుంది! ఈ టోర్నీలో ఇంకా 11 మ్యాచ్? (7 లీగ్, 4 ప్లేఆఫ్స్)లు జరగాల్సి ఉంది.మ్యాచ్? ముగిసిన అనంతరం డగౌట్?లో కూర్చున్న నీతా అంబానీ చేతితో ఆరు వేళ్లను చూపిస్తున్న ఫొటో కూడా వైరల్?గా మారింది. అంటే ముంబయి ఇండియన్స్?కు ఆరో ఐపీఎల్? టైటిల్ 'ఆన్? ది వే' అన్నట్లు ఆమె సింబాలిక్?గా చెప్పారు. కాగా, ముంబయి ఇప్పటివరకు ఐదు (2013, 2015, 2017, 2019, 2020)సార్లు ఛాంపియన్?గా నిలిచింది.

## ఆర్‌సీబీకి వ్యతిరేకంగా ఆడాలని

# మెసేజ్‌లు వస్తున్నాయి

## - ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ బెన్ కట్టింగ్

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ బెన్ కట్టింగ్ పేరును రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులు అస్సలు మరిచిపోరు. ఐపీఎల్ 2016 ఫైనల్‌ను ఆర్‌సీబీ అభిమానులకు ఈ ఆసీస్ ఆటగాడు పీడకలగా మిగిల్చాడు. ఆ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించిన బెన్ కట్టింగ్.. బెంగళూరు వేదికగా ఆర్‌సీబీ జరిగిన ఫైనల్లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆరెంజ్ ఆర్మీకి టైటిల్ అందించాడు.చివర్లో బ్యాటింగ్ వచ్చి కేవలం 15 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 39 పరుగులు చేసిన బెన్ కట్టింగ్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు 208 పరుగుల భారీ లక్ష్యాన్ని అందించాడు. ఆ తర్వాత డేంజరస్ క్రిస్ గేల్‌తో పాటు కేఎల్ రాహుల్‌లను ఔట్ చేసి ఆర్‌సీబీ పతనాన్ని శాసించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.తాజాగా ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫోకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో ఈ మ్యాచ్ గురించి మాట్లాడిన బెన్ కట్టింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. బెంగళూరులోని ఆ రాత్రిని అస్సలు మరిచిపోలేనని తెలిపాడు. తాను మర్చిపోదామనుకున్న అభిమాను లు రోజు వందల మెసేజ్‌లతో గుర్తు చేస్తారని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీకి వ్యతిరేకంగా ఇతర జట్లలోకి రిప్లేస్‌మెంట్‌గా రావాలని రోజుకు 150 మెసేజ్‌లు వస్తున్నాయని చెప్పాడు.'నేను నా ప్రైవేట్ ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్‌లను చూస్తే, ప్రతిరోజూ 150 మెసేజ్‌లు ఉంటాయి, అందులో RCBకి వ్యతిరేకంగా వచ్చే ఏ జట్టుకైనా ఐపీఎల్‌లో రీప్లేస్‌మెంట్‌గా అందుబాటులో ఉండగలవా?' అని అభిమానులు ప్రశ్నిస్తుంటారు' అని బెన్ కట్టింగ్ చెప్పుకొచ్చాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తన




# ఇంగ్లాండ్ టూర్‌కు భారత్ అండర్ 19 జట్టు ఎంపిక

## •టూర్‌కు వైభవ్ సూర్యవంశీ సెలెక్ట్

భారత అండర్- 19 పురుషుల క్రికెట్ జట్టు వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 24న ప్రారంభం కానున్న ఈ పర్యటనలో ఆతిథ్య ఇంగ్లాండ్?తో మన కుర్రాళ్ల జట్టు ఐదు మ్యాచ్?ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్?కు బీసీసీఐ గురువారం జట్టును ప్రకటించింది. ఈ జట్టులో ఐపీఎల్ యువ సంచలనం ఆయూశ్ మాత్రే సారథ్యం వహించనున్నాడు. అలాగే రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ కూడా ఈ టూర్?కు సెలెక్ట్ అయ్యాడు. 16మందితో కూడిన జట్టును బీసీసీఐ ప్రకటించింది.భారత 19 జట్టు: ఆయుశ్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్‌సిన్హ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు (వైస్- కెప్టెన్ వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్ (వికెట్ కీపర్), అంబరీశ్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ రావ్ పటేల్, ఖిలాన్ రావ్ పటేల్, హెన్త్ మహమ్మద్ ఈనాన్, ఆదిత్య రానా, అన్‌మోల్‌జీత్ సింగ్‌స్టాండ్? బై : నమన్ పుష్పక్, డి దీపేశ్?, వేదాంత్ త్రివేది, వికల్ప్ తివారీ, అలంకృత్ రాపోల ఇంగ్లాండ్ టూర్ పూర్తి షెడ్యూల్‌జూన్ 24 - వార్మప్ మ్యాచ్ (50 ఓవర్లు)- లౌబరో యూనివర్సిటీజూన్ 27- తొలి వన్డే- హోవ్‌జూన్ 30- రెండో వన్డే- నార్తంప్టన్‌జులై- 02- మూడో వన్డే- నార్తంప్టన్‌జులై 05- నాలుగో వన్డే- వోర్సెస్టర్‌జులై -7- ఐదో వన్డే- వోర్సెస్టర్‌టెస్టు ప్రాక్టీస్‌జులై 12- 15 : తొలి మల్టీ డే - బెక్?హామ్ జులై 20- 23 : రెండో మల్టీ డే - చెల్మ్స్‌ఫోర్డ్‌కాగా, ఐపీఎల్ 2025లో ఆయూశ్ చెన్నై సూపర్ కింగ్స్?కు, వైభవ్ రాజస్థాన్ రాయల్స్?కు ప్రాతినిధ్యం వహించారు. ఈ ఇద్దరూ తమదైన స్టైల్?లో ఆడి సత్తా చాటుకున్నారు. ఆయూశ్ మాత్రే 6 ఇన్నింగ్స్?ల్లో 187.27 స్ట్రైక్ రేట్?తో 206 పరుగులు


# రోహిత్ ప్రపోజల్‌కు బీసీసీఐ నో!

టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడం వెనుక సంచలన కారణాలున్నాయని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎంఎస్ ధోనీ తరహాలో తన వీడ్కోలును ప్లాన్ చేసుకునేందుకు రోహిత్ చేసిన ప్రతిపాదనను బీసీసీఐ తిరస్కరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రోహిత్ టెస్ట్ క్రికెట్?కు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది.2014లో ఆసీస్ పర్యటనలో ఉన్నప్పుడు ఎంఎస్ ధోనీ సిరీస్ మధ్యలోనే టెస్ట్ క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే తరహాలో, త్వరలో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటనలో కొన్ని టెస్టు మ్యాచ్?లకు నాయకత్వం వహించి, ఆ తర్వాత సిరీస్ మధ్యలో టెస్టుల నుంచి వైదొలగాలని రోహిత్ భావించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రోహిత్ బీసీసీఐ సెలక్టర్ల ముందు ఒక ప్రతిపాదన ఉంచినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే, హిట్?మ్యాన్ చేసిన ఈ ప్రతిపాదనకు బీసీసీఐ సుముఖత వ్యక్తం చేయలేదని తెలిపాయి.కీలకమైన ఇంగ్లాండ్ సిరీస్?లో జట్టు నాయకత్వంలో స్థిరత్వం ఉండాలని, సిరీస్ మధ్యలో కెప్టెన్ మారడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని సెలక్టర్లు భావించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రోహిత్ ప్రపోజల్?ను సున్నితంగా తిరస్కరించారని, ఒకవేళ సిరీస్?కు అందుబాటులో ఉండాలనుకుంటే ఆటగాడిగా కొనసాగవచ్చునని చెప్పారట. అలాగే కెప్టెన్‌గా మాత్రం పూర్తి సిరీస్?కు ఒక్కరే ఉండాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు సమాచారం. దీంతో ఇంగ్లాండ్?తో సిరీస్?కు ముందే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించినట్లు కథనాలు వెలువడుతున్నాయి.మరోవైపు, రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కొద్ది రోజులకే విరాట్ కోహ్లీ కూడా ఆ ఫార్మాట్?కు గుడ్ బై చెప్పాడు. దీంతో భారత జట్టులో తీవ్ర నాయకత్వ లేమి ఏర్పడింది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ తదుపరి టెస్టు కెప్టెన్ ఎంపిక కోసం కసరత్తు చేస్తోంది. హిట్ మ్యాన్ స్థానంలో తదుపరి టెస్ట్ కెప్టెన్‌ను ఎంపిక చేసే క్రమంలో ఇప్పటికే గిల్, రిషబ్ పంత్ ఇద్దరితోనూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ అనధికా రిక చర్చలు నిర్వహించినట్లు సమాచారం. బుమ్రా, గిల్ కెప్టెన్సీ రేసులో ముందంజలో ఉన్నారని కథనాలు వస్తున్నాయి. గిల్?కు కెప్టెన్సీ ఇవ్వడం గురించి బీసీసీఐలోని ఒక సెలక్టర్ అభ్యంతరాలు వ్యక్తం చేసిన ట్లు తెలుస్తోంది. వైస్ కెప్టెన్?గా అయితే బాగా సరిపో తాడని ఆ సెలెక్టర్ అన్నట్లు టాక్.అయితే భారత్ తదుపరి టెస్టు కెప్టెన్ ఎవరనేదానిపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ పర్యటనలో భారత జట్టుకు గిల్ నాయకత్వం వహించగలడని అభిప్రాయపడ్డాడు. రిషబ్ పంత్ వైస్ కెప్టెన్?గా ఉండే అవకాశం ఉంద న్నాడు. 'భవిష్యత్ కెప్టెన్లు మన సూపర్ కెప్టెన్ల (ధోని, రోహిత్, కోహ్లీ) స్థాయికి చేరుకోవడానికి రెండేళ్లు పట్టొచ్చు. వారందరూ కెప్టెన్సీకి భిన్నమైన విధానాన్ని తీసుకున్నారు''భారత కెప్టెన్సీకి ప్రధాన పోటీదారులుగా గిల్, పంత్, శ్రేయస్ అయ్యర్?ను చూసినప్పుడు ధోనీ, రోహిత్, విరాట్ వంటి ఆటగాళ్లను కలిసి చూసినట్లు అనిపిస్తుంది. గిల్ బహుశా ఎక్కువ పోటీతత్వం ఎదుర్కొంటాడు. ఏదైనా



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# రూరల్ బ్యాక్ గ్రౌండ్ నేపథ్యంలో శరవేగంగా రామ్‌చరణ్ పెద్ది షూటింగ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో రూపొందుతున్న భారీ చిత్రం 'పెద్ది' సినిమా షూటింగ్ జోరందుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'పెద్ది' సినిమా కోసం హైదరాబాద్ శివారులోని శంకర్ పల్లిలో ఒక భారీ గ్రామీణ సెట్‌ను నిర్మించారు. ఈ సెట్‌లో ప్రస్తుతం కీలక షెడ్యూల్ షూటింగ్ జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ఒక హై-ఆక్టేన్ యాక్షన్ సీన్‌తో పాటు కొంత టాకీ భాగం చిత్రీకరణ జరగనుందని సమాచారం. ఈ సెట్‌లో గ్రామీణ వాతావరణాన్ని అత్యంత సహజంగా రీక్రియేట్ చేసినట్లు తెలుస్తోంది, ఇది సినిమాకు ఒక ప్రత్యేకమైన ఆకర్షణను జోడిస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. తాజాగా, సినిమా టీం సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ చిత్రాల్లో రామ్ చరణ్‌తో పాటు దర్శకుడు బుచ్చిబాబు సానా, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ (మున్నాభాయ్ ఫేమ్) కలిసి కనిపించారు. దివ్యేందు శర్మ ఈ సినిమాతో తెలుగు సినిమాలోకి అడుగుపెడుతున్నారు, ఇది ఆయనకు తొలి తెలుగు చిత్రం కావడం గమనార్హం. 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌తో పాటు కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు, ఇది సినిమాకు మరో పెద్ద ఆకర్షణగా నిలుస్తోంది. సినిమాటోగ్రఫీని ఆర్. రత్నవేలు, ఎడిటింగ్‌ను నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్‌ను అవినాశ్ కొల్లా నిర్వహిస్తున్నారు. 'పెద్ది' ఒక రస్టిక్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమా 1980ల నాటి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నేపథ్యంలో సాగుతూ, క్రీడల ద్వారా సమాజాన్ని ఏకం చేసే ఒక యువకుడి కథను చెబుతుందని తెలుస్తోంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో క్రికెటర్‌గా కనిపించనున్నారు, ఆయన రగ్గడ్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం రామ్ చరణ్ ఆస్ట్రేలియాలో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నట్లు సమాచారం.

# పవన్ అభిమానులకు డబుల్ స్వీట్

● జూన్‌లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త! ఆయన నటిస్తున్న భారీ చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జూన్ నెల నుంచి జోరందుకోనుంది. గతంలో సూపర్ హిట్ చిత్రం 'గబ్బర్ సింగ్' కాంబోలో దర్శకుడు హరీష్ శంకర్‌తో పవన్ కళ్యాణ్ మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం పూర్తి స్థాయి మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని సమాచారం, ఇది అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచుతోంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయ రంగంలో ఒక బలమైన ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. ఆయన జనసేన పార్టీ అధ్యక్షుడిగా, డిప్యూటీ సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో, 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం ఆయన రాజకీయ ఇమేజ్‌కు ఎలాంటి భంగం కలిగించకుండా, అభిమానుల అంచనాలను అందుకునేలా రూపొందించే బాధ్యత దర్శకుడు హరీష్ శంకర్‌పై ఉంది. హరీష్ శంకర్, పవన్ కళ్యాణ్‌లతో గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన నేపథ్యంలో, ఈ కాంబో మరోసారి మ్యాజిక్ సృష్టిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా సినిమా టీం ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తితో చేయి కలుపుతూ కనిపిస్తుండగా, ఆయన మెడలో ఆంజనేయ స్వామి లాకెట్ హైలైట్‌గా నిలిచింది. ఈ పోస్టర్ అభిమానుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఆంజనేయ స్వామి లాకెట్‌తో పవన్ కళ్యాణ్ లుక్, సినిమాలో ఆయన పాత్ర శక్తివంతంగా ఉంటుందని సూచనగా అనిపిస్తోంది.పవన్ కళ్యాణ్ సినిమా అంటేనే అభిమానుల్లో ఒక పండుగ వాతావరణం నెలకొంటుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' పోస్టర్‌తో ఆ ఉత్సాహం ఇప్పటికే మొదలైంది. సోషల్ మీడియాలో ఈ పోస్టర్ వైరల్‌గా మారింది, అభిమానులు తమ ఆనందాన్ని హ్యాష్‌ట్యాగ్‌లతో పంచుకుంటున్నారు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం కానుండటంతో, సినిమా గురించి మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నేడు విడుదలవుతున్న విజయ్ సేతుపతి ఏస్



తమిళ స్టార్ విజయ్ సేతుపతి నటించిన తాజా చిత్రం 'ఏస్'. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7అ÷ూ ఎంట్రట్‌టైన్మెంట్స్ బ్యానర్ పై తెరకెక్కించారు. విజయ్‌కి జోడిగా రుక్మిణి వసంత్ నటించనుంది. మే 23న రిలీజ్ చేయబోతున్న ఈ సినిమాను, శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద, బి. శివ ప్రసాద్ తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ ఈవెంట్‌లో.. భాగంగా విజయ్ సేతుపతి మాట్లాడుతూ .. 'అరుముగ కుమార్ నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. నాకు సినిమాలో మొదటి ఛాన్స్ ఇచ్చింది కూడా ఆయనే. మళ్లీ ఇప్పుడు ఆయనతో పని చేస్తుండడం ఆనందంగా ఉంది. ఇందులో యాక్షన్, రొమాన్స్ అన్ని అంశాలు ఉంటాయి. ఈ చిత్రంలో పని చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. తెలుగు డబ్బింగ్ చాలా బాగుంది. బి. శివ ప్రసాద్ మల్టీ టాలెంటెడ్. ఆయనకు ఆల్ ది బెస్ట్. మే 23న మా సినిమా అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు. అలాగే శ్రీ పద్మిణి సినిమాస్ అధినేత దర్శక, నిర్మాత బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ .. ' 'ఏస్' సినిమా ఆల్రెడీ బ్లాక్ బస్టర్ హిట్ అయినట్లు కనిపిస్తోంది. అందరి మొహాల్లో సంతోషం ఉంది. ఈ కథ, క్యారెక్టర్స్ అన్నీ అద్భుతంగా ఉండబోతున్నాయి. విజయ్ సేతుపతి గారు మళ్లీ అందరినీ ఆకట్టుకోబోతున్నారు. ఆయన చాలా మంచి వ్యక్తి. అన్నీ సెట్ అయితే 'రొమాంటిక్ డాన్' అనే సినిమాను ఆయనతో త్వరలోనే ప్రకటిస్తాను. 'ఏస్' సినిమాగానూ అందరికీ ముందుగా కంగ్రాట్స్' అని తెలిపారు. దివ్యా పి÷-లళై మాట్లాడుతూ ..' 'ఏస్' చిత్రంలో నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. విజయ్ సేతుపతి గారితో నటించడం సంతోషంగా ఉంది. మా సినిమా అందరూ చూడాలి' అని అన్నారు.



# పూరి -విజయ్ సేతుపతి కాంబినేషన్

- వచ్చే నెలలో షూటింగ్ ప్రారంభం

డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో మల్టిపుల్ లాంగ్వేజెస్‌లో రూపొందనున్న ఈ సినిమా పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్ , చార్మీ కౌర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషల్లో విడుదల కానుంది. కాగా ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో యాక్ట్ చేసే ప్రధాన నటీనటుల వివరాలను ప్రకటిస్తూ వస్తున్నాడు పూరి. ఇప్పటికే ఈ మూవీలో టబు కీలక పాత్ర పోషించనుండగా, విజయ్ కుమార్ కూడా నటిస్తున్నాడు. అయితే ఈ మూవీకి 'బెగ్గర్ ' అనే టైటిల్ వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. అయితే ..తాజాగా ఓ మూవీ ఈవెంట్‌లో పాల్గోన్న విజయ్ సుతుపతి దీనిపై కొంత క్లారిటీ ఇచ్చారు.. ' పూరి జగన్నాథ్ పనిని నేను గౌరవిస్తాను. ఆయన తెరకెక్కించిన ప్రతి ఒక్క సినిమా చూశా. స్క్రిప్ట వినడానికి రెండు, మూడు రోజులు పడుతుందేమో అనుకున్నా. గంటల వ్యవధిలోనే పూర్తి చేశారు. జూన్ లో షూటింగ్ ప్రారంభం అవుతుంది.

# శివాజీ మహారాజ్ బయోపిక్



బాలీవుడ్ నుంచి ఈ ఏడాది వచ్చిన 'ఛావా' చిత్రం ఎంత ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. మొదటి షోతోనే బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుని కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధిస్తూ ట్రేడ్ నిపుణులను సైతం ఆశ్చర్యపరిచింది. బాలీవుడ్ బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టిన 'ఛావా' సినిమా భారతదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇందులో విక్కీ కౌశల్ మరాఠా యోధుడి పాత్రలో నటించి అభిమానుల మెప్పు పొందగా. శంభాజీ భార్యగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పాత్రకు ప్రశంసలు దక్కాయి. అయితే ఈ చిత్రం ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్రపై తెరకెక్కిస్తే రికార్డు వసూళ్లు వచ్చాయి. మరి అలాంటిది శివాజీ మహారాజ్ పైనే తెరకెక్కిస్తే? దాని హైప్ ఇంకెలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. అవును బాలీవుడ్ నుంచి మరో బయోపిక్ అనౌన్స్ అయ్యింది. 'రాజ శివాజి' అనే ఈ చిత్రాన్ని ప్రముఖ హీరో రితేష్ దేశ్ ముఖ్ దర్శకత్వం వహిస్తుండడం తో పాటుగా శివాజీ మహారాజ్ పాత్ర కూడా తానే పోషించనున్నాడు. ఇక తనతో పాటుగా సంజయ్ దత్ ఇంకా అభిషేక్ బచ్చన్ తదితరులు కూడా నటిస్తున్నారు. అలాగే అజయ్ ? అతుల్ లు సంగీతం అందిస్తుండగా, వచ్చే ఏడాది మే 1 మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా ఈ మూవీ విడుదలకు ఎ÷-లాన్ చేయనున్నారట.దీనికి

# కేన్స్‌లో అమ్మ జ్ఞాపకాలు పలకరించాయ్: జాన్వీ



ఫ్రాన్స్ వేదికగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మే 13న ప్రారంభమైన ఈ ఈవెంట్ లో ఐశ్వర్య రాయ్, ఊర్వశి రౌతెలా, దిశా మదన్ తదితర భారతీయ ముద్దుగుమ్మలు తళుక్కుమన్నారు. రెడ్ కార్పెట్ పై నడిచి కెమెరాలకు పోజులిచ్చారు. ఈసారి తాజాగా బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ కూడా మొదటి సారిగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైంది. ఈ సందదర్భంగా లేత గులాబీ పొడవాటి గౌన్‌ను ధరించిన ఆమె, రెడ్ కార్పెట్‌పై హొళయలొలికించింది. తన స్టైలిష్ అండ్ ట్రెడిషనల్ లుక్ తో తన తల్లి శ్రీదేవిని గుర్తుచేసింది. అయితే కేన్స్ లో అడుగు పెట్టడం గురించి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు తల్లిని గుర్తు చేసుకుని ఎమోషనల్ అయింది.జాన్వీ మాట్లాడుతూ.. 'హాలీడే ఎంజాయ్ చేయడానికి అమ్మ తరచూ మిమ్మల్ని ఇక్కడికి తీసుకువస్తుండేది. అమ్మకు కేన్స్ అంటే ఎంతో ఇష్టం. నాకు గుర్తున్నంతవరకు వరుసగా నాలుగు సంవత్సరాలపాటు వేసవి సెలవులకు ఇక్కడికే వచ్చాం. ఈరోజు నేను కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో తొలిసారి పాల్గొనడం నా కుటుంయానికి ఎంతో ప్రత్యేకమైన విషయం. నటిగా అమ్మ ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుంది. ఆమెకు సంబంధించిన ప్రతి కార్యక్రమానికి నన్ను తీసుకువెళ్ళింది. ఆమె విజయాలను కుటుంబమంతా సెలబ్రేట్ చేసుకునే వాళ్లం. ఆ రోజులు మాకెప్పటికీ గుర్తుంటాయి. అలాంటిది ఈరోజు మేమంతా మళ్ళీ కేన్స్ లోకి అడుగు పెట్టాం.. నాతోపాటు నాన్న, చెల్లి కూడా వచ్చారు. అమ్మ లేకుండా

# సల్మాన్ నివాసంలో కలకలం.. రెండ్రోజుల్లో ఇద్దరు చొరబాటుదారుల అరెస్ట్

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నివాసం గెలాక్సీ అపార్ట్‌మెంట్లలోకి అక్రమంగా ప్రవేశించేందుకు వరుసగా జరుగుతున్న ప్రయత్నాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. మే 20న జితేంద్ర కుమార్ సింగ్ అనే యువకుడు చొరబడేందుకు ప్రయత్నించి అరెస్ట్ కాగా, ఆ మరుసటి రోజే (మే 21న) తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో ఇషా ఛబ్రా (36) అనే మహిళ కూడా అదే భవనంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించి లిఫ్ట్ వరకు చేరుకుంది. పోలీసులు ఆమెను కూడా అరెస్టు చేసి, ఇద్దరిపై అక్రమ ప్రవేశం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, మే 20న ఉదయం 9:45 గంటల సమయంలో జితేంద్ర కుమార్ సింగ్ సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. అక్కడి భద్రతా సిబ్బంది అతడిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని హెచ్చరించగా, జితేంద్ర కోపంతో తన ఫోన్‌ను నేలకేసి విసిరేశాడు.అదే రోజు సాయంత్రం 7:15 గంటల ప్రాంతంలో జితేంద్ర మళ్ళీ సల్మాన్ ఖాన్ ఇంటి వద్దకు వచ్చాడు. ఈసారి, గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న మరో వ్యక్తి కారు వెనుక దాక్కుని లోపలికి ప్రవేశించే ప్రయత్నం చేశాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని అడ్డుకుని వెంటనే బాంద్రా పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు జితేంద్రను అదుపులోకి తీసుకుని విచారించగా, తాను సల్మాన్ ఖాన్ అభిమానినని, ఆయనను వ్యక్తిగతంగా కలవాలనుకుంటున్నానని చెప్పాడు. భద్రతా సిబ్బంది అనుమతించకపోవడంతో కారు వెనుక దాగి లోపలికి వెళ్లాలని ప్రయత్నించినట్లు తెలిపాడు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లేవని పోలీసులు నిర్ధారించారు. మరోవైపు మే 21న ఇషా ఛబ్రా (36) అనే మహిళ గెలాక్సీ

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861